టి.యస్.వి.ప్రసాద్ సమర్పించు అజిత్ ప్రొడక్షన్స్


అనుబంధం

ఈస్ట్‌మన్ కలర్

స్క్రీన్‌ప్లే-దర్శకత్వం
తాతినేని ప్రకాశరావు

సం: రమేష్‌నాయుడు





నవయుగ
శ్రీతారకరామ





VANI PUBS

కేశ సంపదకు

రీటా



స్త్రీలూ పురుషులూ వాడవచ్చును

సూపర్ ఎకానమి (100 ml) సైజులో కూడా వస్తున్నది

సంస్థాపకులు
కీ॥ శే॥ వి. వి. రాఘవయ్య



మేనేజింగ్ ఎడిటర్
శ్రీమతి లీలావతి
రాఘవయ్య

ఫిబ్రవరి 1981

సంపుటి 19 | సంచిక 1

విషయ సూచిక

ఈ నెల నవలానుబంధం

కర్మభూమి

రచన : బలివాడ కాంతారావు

ముఖ చిత్రం : రేఖ, చివరి అట్టమీద : రతి

జ్యోతి, 1-8-4/1/1 చిక్కడపల్లి, హైదరాబాదు 500 020
సంవత్సర చందా (ప్రత్యేక సంచికతో సహా) రు. 50

సిరిసంపదలలోనే సమస్త సౌఖ్యాలూ వున్నాయని నమ్మేవారొకరు:

భోగభాగ్యాలు లేకపోయినా, మమతానురాగాలు మూర్తీభవించిన భర్త సాన్నిధ్యంలోనే సకల సిరిసంపదలూ లభిస్తాయని విశ్వసించేవారొకరు:

విభిన్న మనస్తత్వాలు గల ఈ యిరువురు యువతుల జీవిత గమనం ఎటువంటి మలుపులు తిరిగింది? ఏవిధమైన ఆవేశాలకు, ఆవేదనలకు లోనైంది ?

జ్యోతి పాఠకులకోసం ప్రత్యేకంగా

ఆంధ్రుల అభిమాన, అపురూప రచయిత్రి


ఆరెకపూడి(కోడూరి)కౌసల్యాదేవిరామశాస్త్రి

రచించిన రసవత్తరమైన సీరియల్ నవల

సౌభాగ్యలత

వచ్చే సంచికలోనే ప్రారంభం !

ఆయన అపురూప కధకుడు !



1980 పోతూ పోతూ ఒక తెలుగు రచయితని తీసుకుపోయింది. సరళ సుకుమార వచన రచయిత, అతి తక్కువగా రాసి అమితంగా అభిమానించబడిన అపురూప కదకుడు రుద్రాభట్ల నరసింగరావు మరి లేరు. దాదాపు ఒకటిన్నర దశాబ్దంగా మృత్యువుతో ముఖాముఖి, బాహాబాహి పోరాడి అలసిపోయి ఆయన మన నుంచి సెలవు తీసుకుని వెళ్ళిపోయారు. రుద్రాభట్ల సన్నిహిత మిత్రులలో ఒకరైన శీలావీర్రాజుగారు ఈ దుర్వార్త విన్నవెంటనే రాసి యిచ్చిన శ్రద్ధాంజలిని ఈ సంచికలో ప్రచురించాము. ఇటీవలనే రుద్రాభట్ల పంపించిన ఒక చిన్న కధని కూడా ఈ సంచికలోనే ప్రచురిస్తున్నాము. ఆయన మృతిపట్ల మా ప్రగాఢమైన సంతాపాన్ని ప్రకటిస్తున్నాము.



1980 జ్యోతి కధల పోటీలో ప్రధమ [రు. 750], ద్వితీయ [రు.400], తృతీయ [రు. 300] బహుమతులు పొందిన కదల్ని, బాపూగారి బొమ్మలతో ఈ సంచికలో ప్రచురించాము. ప్రత్యేక బహుమతి పొందిన కధల ప్రచురణ వచ్చే సంచిక నుంచి ప్రారంభమవుతుంది.



జ్యోతి పాఠకుల రస హృదయాలను రంజింపజేసిన, యద్దనపూడి సులోచనారాణిగారి సీరియల్ నవల 'ప్రేమ సింహాసనం' ఈ సంచికతో ముగుస్తోంది. ఆంధ్ర పాఠకుల అభిమాన రచయిత్రి ఆరెకపూడి [కోడూరి] కౌసల్యాదేవి రామశాస్త్రి గారి ధారావాహిక నవల 'సౌభాగ్య లత' వచ్చే సంచిక నుంచే ప్రారంభిస్తున్నాము. జ్యోతి పాఠకులకు కౌసల్యాదేవిగారు చిరపరిచితురాలు. 'సౌభాగ్య లత' జ్యోతి పాఠకుల హృదయాలను పెనవేసుకు పోతుందని ఆశిస్తున్నాము.



బాగుంది

'జయప్రద' ముఖచిత్రంతో వెలువడిన జనవరి '8 జ్యోతిలో దేవిప్రియగారి 'సీతా ఓ సీతా' నాటిక వెరైటీగా ఉంది. అనువాద కథ 'ఖుషియా' బాగుంది. రామాచార్యగారి అనువాదం సరళంగా చాలా బాగుంది. ఈ నెల 'మల్లిక్'గారి కార్టూన్స్ బాగా నవ్వించాయి 'కుక్క' లగురించి కార్టూన్స్ వేసి నవ్వించడంలో మల్లిక్ గారిదే అగ్రస్థానం 'కవితకు కార్టూన్' ఇలాగే కంటిన్యూ చేస్తే బాగుంటుంది.

వల్లభనేని హనుమయ్య చౌదరి
వడలి.

రచయితలకు మనవి

* కొందరు రచయితలు తమ రచనల వెంట పోస్టు కార్డులూ, ఇన్‌లాండ్ లెటర్లూ పంపుతున్నారు, సమాధానం కోసం. అంగీకరించబడిన రచనల విషయం మేమే తెలియజేస్తాము. కార్డులు, కవర్లూ పంపించనక్కరలేదు.
* పోస్టేజి డ్యూతో మా కార్యాలయం చేరుతున్న రచనల సంఖ్య యిటీవల ఎక్కువైంది. రచనలు పంపించేటప్పుడు, తగినంత పోస్టేజి వుందో లేదో సరిచూసుకొని పోస్టు చేయవలసిందిగా రచయితలకు మనవి చేస్తున్నాము. పోస్టేజి డ్యూతో చేరిన కవర్లు మేము తిప్పిపంపించవలసిన పరిస్థితి కలగకుండా రచయితలు జాగ్రత్త పడవలసిందిగా కోరుతున్నాము. ఎడిటర్

జయప్రద ముఖచిత్రంతో వెలువడిన జనవరి 1991 జ్యోతి బాగుంది. "చేతవెన్నముద్ద" బాగుంది. "సీతా, ఓ సీతా" నాటిక చాలా బాగుంది. "ప్రేమ సింహాసనం" సీరియల్ అందరికీ నచ్చుతోందని ఆశిస్తున్నాను. యద్దనపూడి సులోచనారాణిగారికి అభినందనలు.

పి. ఆర్. రవీంద్ర-ఆనంద్
మైలవరం

నూతన దశాబ్దపు తొలిసంచికగా వెలువడిన జనవరి సంచిక ముఖచిత్రంగా సినీమా తారని వేయడం విచారకరం. "ఒక మనిషీ-రెండు పాత్రలు"లో వెంకటరామయ్య కూతురు-అల్లుడిని వేరు కాపురం పెట్టించటం అదే విషయం తన యింట్లో జరిగితే కుప్పకూలిపోవటం నాకు నచ్చింది. పోటీ కథల కోసం ఎదురు చూస్తున్నాను.

యేలె బాలరాజ్,
జనగాం.

జనవరి నెల "జ్యోతి" ఆసక్తికరమైన కథలతో చాల బాగుంది. "మైత్రేయి"-శివల జగన్నాథరావుగారు రచించిన నవల చాల బాగా వున్నది. "ప్రేమసింహాసనం" సీరియల్ చాలా బాగుంటోంది.

మామిడి వెంకటేశ్వర్లు
సూర్యా...

జనవరి నెల జ్యోతి చూడ ముచ్చటగా, ఆకర్షణీయంగా ఉంది. ఈ నెల అందించిన కథలలో "ఒక మనిషి-రెండు పాత్రలు", "మూడు దృశ్యాలు" ఎంతో తృప్తినిచ్చాయి. "సీతా ఓ సీతా" నాటిక బాగుంది. చదివిన కొలదీ ఇంకా చదవాలనే కుతూహలాన్ని పెంచి చాలా చక్కని రీతిలో సాగి ఎంతో ఆనందాన్ని కలిగించింది. "మీరా" సీరియల్ ప్రతి నెల ఊహించని మలుపులతో ఎంతో గంభీరంగా సాగిపోతూవుంది. మైత్రేయి నవల నచ్చింది

కంది గట్ల ప్రభాకర్
జగ్గాం

జనవరి నెలలో ప్రచురించిన శివల జగన్నాథరావుగారి "మైత్రేయి" నవల చాల బాగుంది. రచయితకు మా ధన్యవాదాలు. "మూడు దృశ్యాలు" కథ, "సీతా, ఓ సీతా" నాటిక బాగున్నాయి. సీరియల్స్ "ప్రేమ సింహాసనం", "మీరా" రెండు ఎంతో ఇంట రెస్టింగ్‌గా సాగుతున్నాయి. కొన్ని కార్టూన్స్ బాగా లేవు

చంద్రశేఖర్ దేశాయ్,
మహబూబ్ బాషా
ఆదోని.

బాగులేవు

"జ్యోతి" జనవరి సంచికపై ముఖచిత్రం బాగుంది. "మీరా" సీరియల్ మొదటినుండి చాలా నచ్చింది. రచయిత్రి లక్ష్మిగారికి ధన్యవాదాలు. "ప్రేమసింహాసనం" సీరియల్ ముగింపుకి వచ్చింది. ఇంత త్వరలో ముగుస్తుందనిఅనుకోలేదు. ఈసంచికలోకథలుబాగులేవు.

ఎ. రజనీ శకుంతల
విశాఖపట్నం.

సాంస్కృతిక విశేషాలు

రంగస్థల కళాకారుల మహాసభలు

రంగస్థల వృత్తి కళాకారుల 5వ రాష్ట్ర స్థాయి మహాసభలు, ఆంధ్రప్రదేశ్ రంగస్థల వృత్తి కళాకారుల సమాఖ్య ఆధ్వర్యంలో 1980 డిసెంబర్ 28, 29 తేదీలలో హైదరాబాదులో జరిగాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య అధ్యక్షతన, రాష్ట్ర గవర్నర్ శ్రీ కె. సి. అబ్రహాం ఈ సభలను ప్రారంభించారు. సమాఖ్య అధ్యక్షురాలు, ప్రముఖ నటి శ్రీమతి జమున స్వాగతం చెప్పారు. రాష్ట్రం నలుమూలల నుంచీ వచ్చిన రంగస్థల వృత్తి కళాకారుల నుద్దేశించి ప్రసంగిస్తూ, కళాకారుల సమస్యలను ప్రభుత్వం సానుభూతితో పరిశీలించి, తగిన సహాయక చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి హామీ యిచ్చారు.



రచయిత్రి వివరాలు

(జ్యోతి కథల పోటీలో మూడవ బహుమతి పొందిన కథ 'గోడమీది రాతలు' రచయిత్రి శశికళగారి వివరాలు ఆలస్యంగా అందడం వలన విడిగా యిక్కడ ప్రచురిస్తున్నాము—ఎడిటర్)

పేరు : టి. శశికళ
చదువు : కళాశాలలో చేరే అర్హత
ఉండేది : ఊరి పేరేందుకులెండి,
ప్రవాసాంధ్ర జీవితం !
రచనా వ్యాసంగం : ఇది మూడో కథ! ముచ్చటగా మూడో కథకి మూడవ బహుమతి యిచ్చినందుకు 'జ్యోతి'కి కృతజ్ఞతలు! -శశికళ

వెంకట్ అవార్డు కార్టూన్ల పోటీ

యువ వ్యంగ్య చిత్రకారుడు శ్రీ శే. 'వెంకట్' (ఎ పి ఎల్ ఎన్ ప్రసాద్) పేరిట అవార్డుల బహూకరణకై గత రెండు సంవత్సరాలలో వలెనే ఈ ఏడాది కూడా కార్టూన్ల పోటీ నిర్వహించి న్యాయనిర్ణేతల సిఫార్సుల ప్రకారం అత్యుత్తమ కార్టూనుకు రు 200/-, ఆ తరువాతి మూడు ఉత్తమ కార్టూన్లకు ఒక్కొక్కదానికి రు 100/- చొప్పున మొత్తం మీద రు 500 నాలుగు నగదు అవార్డులుగా ఇవ్వటానికి సాధనసమితి, హైదరాబాదు నిశ్చయించింది కొన్ని ప్రోత్సాహక బహుమతులు కూడా ఇస్తారు.


మూడు రు 100 ల అవార్డులలో ఒకదానిని 1980 క్యాలెండరు సంవత్సరంలో వివిధ తెలుగు పత్రికలలో ప్రచురితమైన కార్టూన్లలో అత్యుత్తమమైనదిగా ఎన్నికయ్యే ఎంట్రీకై ప్రత్యేకించారు కాబట్టి అవార్డుల కొరకు కొత్త కార్టూన్లతో పాటుగా ఒక అవార్డు నిమిత్తం ఈ సంవత్సర కాలంలో ప్రచురితమైన కార్టూన్లను కూడా పంపవచ్చు

ఎంట్రీలను 1991 జనవరి 26వ తేదీవరకు, "కార్యదర్శి, సాధన సమితి, 1-1-386/20, వివేక్ నగర్ చిక్కడ్‌పల్లి, హైదరాబాదు-500 020" చిరునామాకు పంపాలి పోటీలో పాల్గొనదలచిన వారు నిర్వాహకులకు స్వంత చిరునామా వ్రాసిన పోస్టు కవరు పంపి నియమ నిబంధనల పత్రాన్ని ముందుగా తెప్పించుకొనవచ్చు

అ. జనార్దనరావు
కార్యదర్శి



వంశీ ఆర్ట్ థియేటర్స్ నిర్వహించిన జె బాపురెడ్డి సాహితీ రజతోత్సవం సందర్భంగా శ్రీ బాపురెడ్డిని సత్కరిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ టి అంజయ్య




శ్రీ అయ్యపురెడ్డి విజయభాస్కర్‌రెడ్డి [కుడిచివర] తాము రచించిన 'నది కదిలొస్తే' కావ్యాన్ని రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డిగారికి అంకితమిచ్చారు 1980 డిసెంబరు 24న హైదరాబాదులో డా॥ సి నారాయణరెడ్డి చేతిమీదుగా రాష్ట్రపతి, కదిలివచ్చిన ఆ కావ్యనదిని అందుకుంటున్న దృశ్యమిది

కవిగాయక సంస్మరణ

కవి శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి, అమర గాయకుడు ఘంటసాల వేరు వేరు సంవత్సరాలలో ఒకే నెలలో మరణించారు. వచ్చే ఫిబ్రవరి నెలలో వంశీ ఆర్ట్ థియేటర్స్‌వారు కృష్ణశాస్త్రి-ఘంటసాల సంస్మరణ సభ భారీ ఎత్తున నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కృష్ణశాస్త్రి, ఘంటసాల పాటల పోటీలు నిర్వహించాలని నిర్ణయించారు. గాయకులు ఘంటసాల పాడిన పాటలు, గాయనులు కృష్ణశాస్త్రి వ్రాసిన పాటలను పాడవచ్చు. ఉత్తమ గాయనీగాయకులకు షీల్డుతోపాటు రు 116/- నగదు బహుమతి కూడా ఇస్తారు. ఈ సందర్భంలో "అమరకవి కృష్ణశాస్త్రి - అమర గాయకుడు ఘంటసాల" అనే పుస్తకాన్ని వంశీ సంస్థ ప్రచురిస్తుంది. ఈ పుస్తకంలో ప్రచురించడానికి "నాకు నచ్చిన ఘంటసాల పాట", "నాకు నచ్చిన కృష్ణశాస్త్రి పాట" అనే శీర్షికల క్రింద వ్యాసరచన పోటీ నిర్వహిస్తున్నారు. ఈ పోటీలో ఎవరైనా పాల్గొనవచ్చు. ఉత్తమ వ్యాసానికి రూ 116/- నగదు బహుమతి ఇవ్వడం జరుగుతుందని వంశీ ప్రధాన కార్యదర్శి రామరాజు తెలియచేస్తున్నారు. పూర్తి వివరాలకు వంశీ ఆర్ట్ థియేటర్స్, న్యూ నల్లకుంట, హైదరాబాదు-500 044 ను సంప్రదించవచ్చు.

ఉత్తమ సామాజిక నవలకు ప్రతియేటా 'ఉన్నవ బహుమతి'

మహారచయిత ఉన్నవ మేలుకొల్పిన సామాజిక చైతన్య విలువలతో వెలువడిన ఉత్తమ నవలకు ఉన్నవ స్మారకార్థం, గౌరవార్థం యేటేటా ఒక బహుమతి లభించనుంది. గుంటూరు రవి కళాశాల వ్యవస్థాపకులు,



ఇటీవల తెనాలిలో జరిగిన ఒక సభలో డాక్టర్ పోతుకూచి వెంకటేశ్వర్లు రచించిన వైద్య విజ్ఞాన గ్రంథం 'సుఖజీవనమ్'ను డాక్టర్ కె వి కృష్ణకుమారి ఆవిష్కరించారు. స్పందన సాహితీ సమాఖ్య (మచిలీపట్నం) వారు, తమ 27వ ప్రచురణగా ఈ పుస్తకాన్ని సమర్పించారు.

ప్రముఖ విద్యావేత్త శ్రీ సి. వి. యస్. ధన్ చొరవతో నాగార్జున విశ్వవిద్యాలయంలో ఈ బహుమతి పథకం ప్రారంభించబడింది. ఉన్నవ శతజయంత్యుత్సవ నిర్వాహక సంఘం తరపున పదివేల రూపాయలకు ఒక చెక్కును లయన్స్ క్లబ్-గుంటూరు నార్త్‌కి చెందిన లయన్ జి. ఎన్. మూర్తి, నాగార్జున విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు ఆచార్య బి. సర్వేశ్వరరావుగారికి, యిటీవల గుంటూరులో జరిగిన ఒక సమావేశంలో సమర్పించారు. ఈ పదివేల రూపాయలలో లయన్ సి. వి. యస్. ధన్ స్వయంగా యిచ్చిన మొత్తం రు.7,500 విరాళంగా. ఉన్నవ స్మృతిచిహ్నంగా ఇటువంటి 'ఉత్తమ నవలా బహుమతి'- సంస్థాపనకి చొరవ తీసుకున్న ధన్‌గారిని సాహితీ లోకం అభినందించక తప్పదు. త్వరలోనే ఈ నవలల పోటీకి సంబంధించిన యితర వివరాలు ప్రకటించబడతాయి.

"కళాకృతి" ప్రారంభోత్సవం


"కళాకృతి" సాంస్కృతిక సంస్థ, డిసెంబర్ 28న రవీంద్ర భారతిలో ప్రారంభోత్సవం జరుపుకుంది. శ్రీ యన్. వి. సుబ్రమణియన్, ఐ. ఎ. ఎస్, సావనీర్ విడుదల చేశారు. ఆయన తమ అధ్యక్షోపన్యాసంలో కళావిలువల గురించి ప్రసంగించారు. ఆ సభకు ముఖ్య అతిథిగా వచ్చిన డా. కె. రామకృష్ణారావు గారు, అసోసియేషన్ సింబల్‌ని ఆవిష్కరించారు: తమ ఉపన్యాసంలో కళాతృష్ణనిగురించి చెబుతూ, కొల్లూరు కళాశాలకు కళాకృతి చేయదలచిన సహాయానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అసోసియేషన్ ప్రెసిడెంట్ బి. యన్. యస్. కుమార్ "కళాకృతి" లక్ష్యాలను వివరించారు. శ్రీ వాసు సంస్థ నివేదికను సమర్పించారు.


సభానంతరం. "సంధ్యా—ఛాయ" నాటక ప్రదర్శన జరిగింది. శ్రీ శివాజీ వందన సమర్పణతో సభ ముగిసింది.



"కర్కశంగా, గరుకుగాఉండే
పళ్ళపొడులు మీ పళ్ళకు,
చిగుళ్ళకు
హానికలిగించవచ్చు..."

కొల్గేట్ టూత్ పౌడర్‌తో మీ చిగుళ్ళను, చెడుశ్వాసను కూడా అరికట్టండి పళ్ళను కాపాడుకోండి.





కోల్గేట్ టూత్ పౌడర్ ఎంతో మెత్తగా ఉండే తెల్లని పౌడర్
అది అతి మృదువుగా మీ చిగుళ్ళను తోముతుంది
అంతేగాకుండా దానిలో ఉండే సున్నితమైన మెరుగునిచ్చే
పదార్థం మీ పళ్ళ మీది పాచిపొరలను తొలగిస్తుంది
మీ పళ్ళను శుభ్రపరచి తెల్లగా చేస్తుంది కోల్గేట్‌లోని
పుష్కలమైన నురుగునిచ్చే చర్య పళ్ళ సందులలోనికి
చొచ్చుకుపోయి చెడు వాసనను దంతక్షయకారకములైన -
సూక్ష్మ క్రిములను తొలగిస్తుంది

**మీ కుటుంబానికి కోల్గేట్ టూత్ పౌడర్‌తో అధునాతనమైన
తీరులో దంతరక్షణ సమకూర్చండి. దానియొక్క చల్లని,
పిప్పర్‌మెంట్ రుచిని వారంతా మెచ్చుకుంటారు.**

.TP.G, 30 TL

స్వీయ చిత్రం

ఇక్కడ ఇప్పుడు కాలపతాక వర్ణం
తిమిరం
నిరంతరం వీచేది ఒకే ఒక రుతువు
శిశిరం
ఒకే దృశ్యం ఆకుల్లా మనుషులు
రాలిపోవడం
చెట్లు కొత్త చిగుళ్లు వెయ్యడం
నిషిద్ధం
బాల్య యౌవన కౌమారాలు కాదు
వయక్రమం
ప్రజలందరికీ ప్రభుత్వం ప్రకటించిన
శాసనం
అకాల వృద్ధాప్యం.

ఇక్కడ
విచ్చుకునే ఉషోదయం
పక్షుల కిలకిలరావం
పీడకలల బృందగానం

మధ్యాహ్నం
జనం కడుపులో మెట్ట వేదాంతులు
ప్రవచించిన

మిధ్యాహ్నం
జాతి ఘనకీర్తి గతం
పిచ్చాసుపత్రి స్వాగతం

సంజకెంజాయ అరుణారుణం
మానభంగాల రక్తం మరకల
కాంతి పుంజం

వెన్నెముకలేని దేహం
అద్దంలో ముఖం కనపడని దేశం
అద్దరిలేని స్వేద సముద్రం

జనం జననాంగాల మీద
జనం జీవితాల మీద
టోపీలు బూట్లు కర్రలు కటకటాల
దేశం ఆత్మని చుట్టుముట్టి పట్టిన
పెను శిరస్త్రాణం

పాము పడగలా
అభయముద్రలో ఆడుతున్న
భయ హస్తం

కవి
నేడు
బుల్‌డోజర్ కావాలి
డేంజరస్ కవిత్వం
అగ్ని పర్వతంలా
అన్యాయాలపై
కక్కాలి.

నగ్నముని

రుద్రాభట్ల నరసింగరావు!

పదిహేడేళ్ళ క్రిందట అనారోగ్యపు శరీరాన్నీ, కళ్ళల్లో ప్రాణాన్నీ మోసుకుంటూ ఒకమిత్రుడివెంట తొలిసారిగా కలిశాడు రుద్రాభట్ల నరసింగరావు. అంతకు క్రితం కొంతకాలంనించీ అలాంటి పరిస్థితిలోనేవుంటూ, చేస్తున్న ఉద్యోగం వదులుకున్నట్టు అప్పుడే విన్నాను. ఆ అనారోగ్యం అతన్ని మిత్రుల్నించి దూరం చేసింది. ప్రజల మధ్యనించి దూరం చేసింది. ఈ పదిహేడేళ్ళగా అతను జనం మధ్యకు రావడానికి భయపడ్డాడు. ఇల్లొదిలి బైటికి కదిలేవాడుకాదు, అతన్ని అర్థం చేసుకున్న మిత్రులు కూడా అంతంత మాత్రమే. సుమారు పదేళ్ల విజయనగరంలో వున్నా ఆ వూళ్ళో రచయితలకు అతను ఆ వూళ్లోనే వున్నట్టు తెలీదు, అప్పటికే అతను చక్కటి కథలు చాలా రాశాడు, ఉత్తమ కథలు సేకరించి బాపూ చేసిన సంకలనంలో అతని కథ వుంది! ఒక నవలిక పుస్తకంగా అచ్చయింది. మంచి కథకుడిగా స్థిరపడ్డాడు. అలాటివాడిగురించి ఊరిజనమేకాదు, ఊళ్లో రచయితలే పట్టించుకోకపోవడంఆశ్చర్యమే.ఓసారి అతన్ని వెతుక్కుంటూ వెళ్తే ఓ పెంకుటింటి చీకటిగదిలో కూచుని కిటికీలోంచి వీధిలోకి చూస్తూ కనిపించాడు. వెతుక్కుంటూ వచ్చిన నన్ను చూసి అతని కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి మాటలో సంతోషపు తొట్రుపాటు కనిపించింది. ఒంటిమీద అదే అనారోగ్యపు బరువు. కళ్ళల్లో అలానే కొట్టుకుంటూ వేలాడుతోన్న ప్రాణం. అనారోగ్యం అతని ఊపిరితిత్తుల్ని కొరికితింటున్న తొలి రోజుల్లో అతనికి జీవితం మళ్ళీ చిగురిస్తుందన్న ఆశ వుండేది. ఆ ఆశ ఒక్క అయిదేళ్ళు. ఆటు తర్వాత రేపటి ఉదయాన్ని తను మళ్ళీ చూడగలనా అన్న భయం ఆ భయంతోనే పదిహేనేళ్ళు గడిపాడు. తను మరిక బ్రతకడు అని తెలిసి ఏ రోజుకారోజు జీవితాన్ని పొడిగించుకుంటూ పదిహేనేళ్ళు బ్రతకడం, అదెంత భయంకరమో అతనికి ఒక్కడికే తెలుసు. విజయనగరం వొదిలి తమ్ముడిమీద

చెప్పా పెట్టకుండా చల్లగా పోయాడు!

ఆధారపడి అతనివెంట పాల్వంచకు వెళ్ళిపోయాక మళ్ళీ అతన్ని చూడ లేదు. అప్పుడప్పుడు తను బ్రతికే వున్నట్టు అకస్మాత్తుగా ఓ కార్డు మాత్రం వొచ్చేది. అప్పుడప్పుడూ, అక్కడక్కడా పత్రికలలో అతని కథలు కనిపించేవి.

రుద్రాభట్ల అల్ప సంతోషి. గోదారి నీళ్ళల్లో సూర్యకిరణాల మెరుపులన్నా, కొబ్బరి తోటల్లో వెలుగునీడల అల్లిక అన్నా, సరుగుడుచెట్ల సంగీతమన్నా. లంగా వోణీలు వేసుకొని నిశ్చింతగా, హాయిగా సీతాకోకచిలుకల్లా వీధుల నిండా రంగులు పరిచే అమ్మాయి లన్నా, ఇసుకలో సూర్యుడి కిరణాల పరావర్తనమన్నా, కిటికీలోంచి వెల్తురు చారగా కనిపించే రోడ్డన్నా అతనికి చాలా యిష్టం. ప్రతి చిన్న విషయా నికీ తొందరగా చలించిపోయే అతి సున్నితమైన మనస్సు. అతని కథల్లోని పాత్రల్లో ఎక్కువగా అతనే కనిపిస్తుం టాడు. అతని కథలంటే నాకు చాలా యిష్టం. కారణం, నేనూ అలాటిపాత్రల్నే అప్పట్లో సృష్టించాను. అతని కథల్ని చూసి అంతమంచి యితివృత్తం నాకు దొరక్కుండా అతనికి దొరికినందుకు అసూయకూడా పడేవాడిని. ప్రేమ కథలే కావచ్చు కాని అవి సంఘటన ప్రధానమైనవి కాక మనస్తత్వ చిత్రణ ప్రధానంగా సాగే రచనలు. మామూలు ప్రేమ కథలకి భిన్నమైన పోకడలో వుండేవి. అందుకే నాకవి యిష్టం.

రుద్రాభట్ల నరసింగరావు చివరి వరకు రాస్తూ రాస్తూ, చెప్పాపెట్టకుండా చల్లగా చనిపోయాడు. పదిహేనేళ్ళగా అతని లాగానే ఏ రోజు కారోజు అను కుంటూనే వున్నా, అకస్మాత్తుగా ఆ వార్త తెలియడంతో, అతను మరికలేడు మరిక రాయడు అనిపించి గుండె మూగబోయింది.

—శీలావీర్రాజు

రుద్రాభట్ల నరసింగరావు

చిన్నకథ

చంపకమాల

రాజు అద్దె సైకిళ్ళ మీద తెగ తిరుగు తాడు. అతనికి హడావిడిగా వుంటే చెప్పలేం, ఏదొక్క సైకిలు దొరికినా తీసుకుని వెళ్ళిపోతాడు. తొందర లేక పోయిందా కేరేజి పూర్తి గేరు కేసు అన్నీ వున్న కొత్త సైకిలుని ఎంచు కుని పట్టు కెళతాడు. నిత్యకాతా దారు పట్ల వుండే గౌరవం కొద్దీ కొట్ల వాళ్ళు కూడా వున్నంతలో కొత్త సైకిలుని అతన్నే పట్టుకెళ్ళమంటారు.

ఆ రోజు పట్టుకెళ్ళినదీ కొత్త సైకిలే.


ఉప్పలపాటి సూర్యనారాయణ బాబు నిర్మాణంలో
ఎ ఆర్ యస్ శర్మ
సమర్పించు
శ్రీ సావన్ ఫిలింస్
LAKSHMI PUBS
సంధ్య
దర్శకత్వం
ఎ కోదండరామిరెడ్డి
నిర్మాత
కొంచల్లపూర్ణచంద్రరావు
ఈస్ట్‌మన్ కలర్
మాటలు: జంధ్యాల
సంగీతం చక్రవర్తి
కెమెరా యస్ గోపాలరెడ్డి
లక్ష్మీ ఫిలింస్

పట్నం వెళ్ళి దాన్ని దర్జాగా కొట్లు ముందు ఆపు చేస్తున్నాడు. కొనుక్కో-వలసినవి కొనుక్కొని సంచులలో వేసు కుంటున్నాడు.

ఇలా వుండగా అతనికొక ప్రమా దం తటస్థపడింది

ఆ ప్రమాదం ఒక ప్రమద రూపంలో వచ్చింది. అతనున్న షాపు లోకే. అతనికొక గజం దూరంలోకి వచ్చింది.

ఆమెరాకని మొదట ఆమె జడలోని సంపెంగ పువ్వులు తెలియజేసేయి. ఆమె ఆ సంపెంగ పువ్వు రంగు గలి గినవే చీరా, జాకెట్టూ వేసుకుంది.

మెళ్ళో గొలుసు వుందో లేదో తెలియడం లేదు అంత బంగారు కాంతితో వుందీ అమ్మాయి, అనికాస్త అతియోశక్తిగా అనుకున్నాడు రాజు.

ఆమెని వదిలి వెళ్ళ కూడదంటే కనీసం వంద రూపాయల వస్తువు లయినా యింకా తను కొనాలి

అంచేత ఎలాగో వదిలి ఆమెనే చూస్తూ వచ్చి సైకిలు అందుకుని వెళ్లేడు.

ఒక ఫర్లాంగు దూరం జనంలో నుంచి సైకిలు పోనిచ్చేడు. ఒకసారి బెల్ కొట్టవలసి వచ్చింది. బెల్లు చేతికి తగలలేదు. ఏమిటి చెప్మా అనుకుంటూ అప్పుడు హాండిల్ వైపుచూస్తే బెల్లు పక్కనలేదు. మధ్యన వుంది. అంతే గాక అడ్డుగా వుండవలసిన రాడ్ లేదు. దానికి బదులు వంగిన రాడ్ కింద వుంది

చచ్చేంరా భగవంతుడా! నా సైకిలు యీ పాటికి ఎవడో పట్టుకుని వెళ్ళి పోడుకదా? అద్దె సైకిలు అయిదు కాగితాలయినా కక్కక తప్పదు.

గిర్రున సైకిలు తిప్పి కొట్టుకి వచ్చేడు.

సంపెంగ పువ్వుల రంగు రుమా లుతో మొహం తుడుచుకుంటూ తన సైకిలు దగ్గిర ఆ అమ్మాయి నిలబడి వుంది.

ఆమెని అప్పుడే నలుగురూ నాలుగూ అడుగుతున్నారు.

రాజూ ఆ అమ్మాయీ ఒకర్నొకరు చూసుకోగానే అమ్మయ్య అను కున్నారు.

కొట్టు వాడు సంతోషించేడు—తన ఖాతాదారులకి ముఖ్యంగా ఆ అమ్మా యికి కలిగిన బాధపోయినందుకు

ప్రజలు సంతోషించేరు — ఆ అమ్మాయికేదో తాముసహాయ పడినట్టు

ఈ కథ విన్న రాజు ఊళ్ళోని సైకిలు షాపతను కూడా సంతోషిం చేడు—తన సైకిలు పట్టుకెళ్ళబట్టి ఆ అమ్మాయి కెవరికో ఉపకారం జరిగి నట్టు.

రాజు మాత్రం చంపకమాలని— దేహచ్ఛాయ, పువ్వులు, చీరా, జాకెట్టూ, గొలుసూ, రుమాలుతో సహా-మరిచి పోలేక పోయేడు.



కష్టమే ఫలిస్తుంది
సత్యమే జయిస్తుంది!

మరోసారి ఋజువైన వాస్తవం.

1980 మెడికల్ ఎంట్రన్సు పరీక్షలో మా వద్ద శిక్షణ పొంది 305 మంది సెలక్టు అయినారు.

అఖిల భారత స్థాయిలో ఏ సంస్థా సాధించలేని ఘన విజయం.

ఇంజనీరింగ్ ఎంట్రన్సులో 75 మంది సెలక్టు అయినారు.

క్రమశిక్షణ, కష్టపడి పని చేయుటం మన వంతు.

ఫలితం రావటం సహజం. 1981 మెడికల్, ఇంజనీరింగ్ ఎంట్రన్సు పరీక్షలకు ఇంటర్ 2వ సంవత్సరం పరీక్షలయిన వారం రోజులకు కోచింగ్ ప్రారంభం.

400 మందికి, బాలికలకు మాత్రమే హాస్టలు వసతి.

ఇంటర్ మొదటి సంవత్సరంలో, గ్రూపులో 70 శాతం మార్కులు వచ్చిన అగ్రకులాల వారు దరఖాస్తు చేయండి. బి.సి., ఎస్.సి, ఎస్.టి., కులాల వారికి 50 శాతం మార్కులుండాలి.

పూర్తి వివరాలకు ఒక రూపాయి పంపండి.

రవి కళాశాల

బ్రాడీపేట గుంటూరు-2

సి.వి ఎన్. ధన్ ఎం.ఏ. — డైరెక్టర్

సి. ఝాన్సీలక్ష్మి ఎం.ఏ ఎం.ఇ.డి — ప్రిన్సిపాల్

ఫోన్సు : 20917, 21192, 21545

హాస్టల్సు : 21945, 24465, 24663

మనోవిజ్ఞాన శీర్షిక:



డా॥ జయానాగరాజ్

1

చెవులకు తమ్మెట్లు చేతికి కంకణం. జరీ అంచు కండువా, చంకలో పుస్తకాలు... అన్నీ జాతకాల శాస్త్రి వేషానికి తగ్గట్టుగానే వున్నాయి...! జరిగినవి....జరగబోయేవి.... ఉపశమన మార్గాలు, నక్షత్రాలు.... వాటి గతులూ, అన్నీ చెపుతూ వుంటాడట! నా దగ్గరికి వచ్చి, మనసు రకరకాలుగా పోతూంటుందని... నిలకడ వుండటంలేదనీ. అకారణంగా కోపం వస్తుందనీ....నిద్ర రాదనీ ఒకవేళ వచ్చినా పీడకలలు వస్తాయనీ ఏకరువు పెట్టాడు! ఇదంతా తన కూతురు విధవరాలయిన పిదప మొదలైందని చెప్పాడు! త్రికాలజ్ఞుడు! మానవ జీవిత మార్గంలో వున్న చెడును తప్పించగలిగిన వాడు! కూతురికి వైధవ్య గీత వున్నదని తెలుసుకోలేకపోయాడు!! ఆ మాటే అడిగితే అల్పాయుష్కుడైన కుర్రవాడికి, వైధవ్య గీత వున్న తన కూతురికి వివాహం చేసి విధి నిశ్చిత మైన జీవితాన్ని ఒకమలుపు తిప్పేట్టు, తన పూజల ద్వారా తన శాస్త్ర విజ్ఞానం ద్వారా చేయగలిగానని అన్నాడు. చింత చచ్చినా పులుపు చావలేదన్నట్లుంది కథ....! అల్లుడికి చావురాక ముందే, తన కూతురి కడుపు నాలుగు సార్లు పండటం, వైధవ్యం వచ్చినా, తన పిల్లల కోసమైనా బ్రతకాలని ఆమె నిర్ణయించుకోవడం తన ప్రతిభ వల్లనేనంట! మరి అతని మానసిక వైకల్యానికి కారణం? తన నలుగురు బిడ్డలతో కూతురు తన పంచ చేరడమే! తన ఆదాయంతో ఆమెను ఆమె సంసారాన్నీ, ఆమె ఆమె పిల్లలు కాక, వున్న మరి నలుగురు సంతానాన్ని పెంచలేక పోవడమే!! అందరికీ రాజయోగాలు గురించి గురు మహా దశల గురించి చెప్పగలిగిన ప్రాజ్ఞుడు తనకు పట్టిన శనిని వదిలించుకోవడానికి మానసిక శాస్త్రవేత్త వద్దకు రావలసి వచ్చింది! విధి విలాసము తప్పించనెవరి తరమ్ము!?

2

శని దేవుడు తనకుతానై వచ్చి శివుణ్ణి పట్టుకుంటానంటే వెండికొండ వదిలి చెట్టు తొర్రలో దాక్కున్నాడట శివుడు....రానున్నది రాక మానదని మనసు దిటవు చేసుకొని జీవిత కార్యక్రమాలను సాధించకుండా ప్రతిదానికి నక్షత్ర

ఎర్రగళ్ళ చొక్కా అబ్బాయి!

బలం... వర్జ్యం... తిథి వారాలు చూసుకుంటూ వుండటం మన సంఘంలో జీర్ణించుకుపోయిన నమ్మకం! అలవాటూ!

సీతమ్మగారికి యిటువంటి పట్టింపు జాస్తి. . ప్రొద్దుటే లేచి కళ్ళు మూసుకొని, తడుముకుంటూ వెళ్ళి దేవుడి పటం ముందు తప్ప కళ్ళు విప్పదు! ఈ అలవాటు ఆమెకుమాత్రమే పరిమితమైతే బాగానే వుండేది. కాని యింటిల్లిపాదిని అందరిని చీకటితోనే లేపి అలాగే కళ్ళు మూసుకుని, దేవుడి గది ముందు బారులు తీర్చి నుంచోబెడుతుంది. ఇది ఆ సంసారానికి చికాకు కలిగించేది ... కథ యింతటితో ముగిసినా బెడద వుండేది కాదు...భర్త పనిలోకి వెళ్ళే ముందు నిండు కుండగానీ నిండు ముత్తయిదువ గానీయెదురు రావాలనేది. ఆ శకునాలు వచ్చే వరకూ భర్త గుమ్మం దాటకూడదు! ఎంత ఆలస్యమైనా సరే....దానితో ఆఫీసులో మెమోలు బాగానే అందాయి. ఒకవేళ మంచి శకునం వచ్చిందని గుమ్మం దాటుతుండగా దుశ్శకునం ఎదురైతే ఆ శకునాల బలాబలాలను బట్టి ఆ రోజు ఆఫీసుకు పోవడమో మానడమో లేక మళ్ళీ తల స్నానంచేసి బట్టలు మార్చుకొని మంచి శకునం కోసం నిరీక్షించి బయటపడడమో జరిగేది. ఇది మరీ యిరకాటంలో పడవేసే మూఢ నమ్మకం! పిల్లలకూ యీ నిబంధనలే! స్కూలుకు వెళ్ళే ముందు, పరీక్షకు వెళ్ళేక ముందు, అన్ని శకునాలు చూసేసరికి అపుణ్య కాలం కాస్తా ముగిసేది! పిల్లలు చదువులో వెనకబడటం, పరీక్షలలో ఫెయిలు కావడం, భర్తకు నౌకరీకాస్తా వూడిపోయే వరకు రావడం!

రోజుకు పదిసార్లు స్నానాలు చేసి, పూజలు, ఉపవాసాలు చేసి సీతమ్మ మరీ నీరసించడంతో ఆమెకు మానసిక శాస్త్రవేత్త వద్దకు తేవలసి వచ్చింది. అదికూడా వర్జ్యం, వగైరా లేకుండా చూసి తెచ్చేసరికి ఆనాటికి క్లినిక్ మూయబడింది కాని ఆమె నమ్మకం ఆమెను క్లినిక్‌ను వదిలిపోనివ్వలేదు....చివరికి డాక్టర్ వచ్చి నాలుగు మాటలు చెప్పి, ఆమెను తాకే వరకూ ఆమె మనసు కుదుట పడలేదు. దీనిని నమ్మకాల రుగ్మత-(సూపర్ష్టిషియస్ ఫెనటిజమ్) అంటారు.

3

"మడి....మడి " అబ్బాబ్బా ప్రొద్దుటే ఆ పాడు ముండ రోదూడుస్తూ ఆ చెత్తంతా మా గుమ్మాల మీద చిమ్మింది.. ఛీ ఛీ! ఎదురింటి ఎల్లమ్మ కంచాలు కడిగిన నీళ్ళు వీధిలో పోసింది, అవి చిందిన గుమ్మం మీదా, అరుగు మీదా పడ్డాయి కాబోలు...అబ్బబ్బా.. ఆ వచ్చినాయన, ఎవ్వరో ఏమో, గుమ్మంలో వున్న చాప మీద కూర్చున్నాడు ఏమేమి అంటుకుందో. . అయ్యోరాత...వచ్చిన వాళ్ళు వచ్చినట్లుండక, ఆ బెంచీల మీద, కుర్చీల మీదా తగలడతారు అని రోజ సమానం గొణుగుకుంటూ యిల్లు, వాకిలి, కుర్చీలు, బెంచీలు, చాపలు కడుగుతూ తానూ స్నానం పదిసార్లు చేస్తూ అలసిపోయేది లక్ష్మి..! అంతేకాదు, తాను మూత్ర విసర్జన, వగైరా కాలకృత్యాలు తీర్చుకోవడానికి గనుక వెళితే కనీసం పది, పన్నెండు బిందెల నీళ్ళతో వళ్ళూ, కాళ్ళు, చేతులూ కడగందే ఆమె లోపలకు వచ్చేది కాదు. దానితో కాళ్ళు, చేతులు ఒరుసుకుని రక్తాలు కారేవి... బయటకు వెళ్ళిన వ్యక్తులు బట్టలూ, చెప్పులు సహితంగా స్నానాలు చేస్తేనేగాని లోపలకి ప్రవేశం దొరికేది కాదు...అది ఏ సమయమయినా సరే! తోమిన గిన్నెలే పదిసార్లు తోమి. .కడిగిన పాత్రలే మరల మరల కడిగి.. అలికినచోట్నే అలుకుతూ, కడిగిన యిల్లే కడుగుకుంటూ వుండేసరికి ఆ ఇంట్లో రోజుకో పూట వంట తయారవడం ఘనమైంది, ఇంటిల్లిపాదీ...పస్తులుంటూ, లక్ష్మి కార్యక్రమాలను జరుపుతూ వుండేసరికి మరే పనికీ వారికి సమయం వుండేది కాదు.

ఆమెని యీ విషయంలో ఎవరైనా వ్యతిరేకిస్తే పిచ్చిపట్టినట్టు అరుస్తూ ఈ కార్యక్రమాల్ని రెట్టించి చేయడమే కాక, ఇంట్లోని వారందరి చేతా చేయించే వరకూ వూరుకునేది కాదు... పదేపదే కడగడం

(వాషింగ్ మేనియా) చేసిన పనినే పలుమార్లు చేయడం (అబ్‌సెషన్ అండ్ కంపల్షన్) శుభ్రత కోసం, చేసిన పనే చేయడం (కంపల్షన్ అఫ్ క్లీన్లీనెస్) ఒక మానసిక రుగ్మత! దీనిని నిర్బంధావస్త (అబ్‌సెసివ్ కంపల్సివ్ న్యూరోసిస్) అంటారు. ఇది ఒక కార్యక్రమాన్ని నిర్బంధపరిచి, ఆ వ్యక్తి చేత పలుమార్లు చేయించి జీవితాన్ని దుర్భరం చేస్తుంది ..

4

చంద్రం ఎర్ర గళ్ళచొక్కా వేసుకొని పరీక్ష రాస్తే పాస్ అయ్యాడు. మరోమారు అదే చొక్కాతో ఉద్యోగం ఇంటర్వ్యూకు వెళితే ఉద్యోగం దొరికింది. ఇంకోసారి ఆ గళ్ళ చొక్కా అతనిని గుర్రప్పందేలలో గెలిపించింది... సేల్స్‌మన్ ఉద్యోగంలో ఎర్ర గళ్ళ చొక్కా అతనిని అందెలమెక్కించింది. అందుచేత చంద్రానికి ఆ ఎర్రగళ్ళ చొక్కా అంటే చాలా మక్కువ...! అంటే రకరకాల గళ్ళచొక్కాలు కావుసుమా! ఆనాడు బియస్సీ పరీక్ష పాసు చేయించిన ఆ ఎర్రగళ్ళ చొక్కాకు మాత్రమే అతని దృష్టిలో ఆ శక్తి వుంది! అందుకే అది చిరుగులు పట్టి గా జాగ్రత్తగా, ముఖ్యమైన పనులకు వెళ్ళేటప్పుడు దాన్ని తొడుక్కుంటాడు చంద్రం. అంతేకాదు బయటకు వెళ్ళే ముందు కుడికాలు మూడు సార్లుకానీ ఆరు సార్లు కానీ బయట పెట్టికీసిన తరువాతనే ముందుకు నడుస్తాడు. ఏదైనా సంతకం పెట్టాలంటే ఆరుసార్లు టేబుల్ మీద పెన్నుతో కొట్టిన తరువాతే సంతకం చేస్తాడు. అతనికి రోడ్డుకు కుడిపక్కన తప్ప, ఎడమ ప్రక్కన నడిస్తే కార్యం సాఫల్యం కాదు... రోజు రోజుకు అధికమవుతున్న ఈ నిర్బంధ కార్యక్రమానికి నమ్మకాలు కూడా జతపడి అతని నిత్యజీవితం సంకట ప్రాయమయింది! (అసోసియేషనల్ డెసెషన్ అండ్ కంపల్షన్) అంటే ఒక సంఘటనని బట్టి ఒక వస్తువు ప్రాముఖ్యత కలిగి వుంటే, అటువంటి మంచి జరగాలంటే ఆ వస్తువే వెంట వుండాలనీ, ఆ వస్తువుకు లాభం చేకూర్చే శక్తి వున్నదనీ నమ్మకం కలిగి వుండడం. ఆ వస్తువును సదా వెంట వుంచుకోవడం ఒక మానసిక రోగ లక్షణం! ※

నూతన ప్రచురణలు

వాసిరెడ్డి సీతాదేవి
అందాలు ఆడవాళ్లు – 6.00

తురగా [మోచర్ల] జయశ్యామల
నివేదన – 11.00
ఆశాసౌధం – 12.50

రాచకొండ శ్రీదేవి
నీలూ – ఓ నీలూ – 9.00

మాలతీ చందూర్
రాగం – అనురాగం – 12.50
ప్రణయ సౌరభం – 11.00
జంటనగరాలు – 11.00

బొమ్మ హేమాదేవి
తపస్విని – 10.00



డీలక్స్ పబ్లికేషన్స్

ప్రేమసింహాసనం

యద్దనపూడి సులోచనారాణి

39 సీరియల్

స్వప్న విడుదల అయింది! నాగమ్మ స్వప్నని తీసుకువెళ్ళటానికి వచ్చింది. స్వప్న జైలు తలుపులు దాటి బైటికి వచ్చేసరికి అక్కడ అహల్యమ్మగారు నిలబడివుంది! ఆవిడ చేతిలో బాబు వున్నాడు. స్వప్నని చూడగానే బాబు "అమ్మా" అంటూ చేతులు చాచాడు. అహల్యమ్మ గారిని చూడగానే స్వప్న నిశ్చేష్టురాలు అయినట్టుగా నిలబడింది. తప్పు చేసిన దానిలా తల దించుకుంది. ఆవిడ స్వప్న దగ్గరగా వచ్చింది. బాబుని అందిస్తూ "ఇదిగో! నీ రత్నం. ఈ ఆర్నెల్లూ జాగ్రత్తగా కాపాడాను స్వప్నా ఇంటికి వెళదాం రా!" అంది.

స్వప్న రాను అన్నట్టు తల తిప్పింది ఆవిడ స్వప్న తలమీద చేయి వేసింది "స్వప్నా! యిప్పటికే, నా అపోహ మూలంగా, గుడ్డి నమ్మకాల మూలంగా, నువ్వూ, సుధీర్ ఎన్నో బాధలు పడ్డారు నా మూలంగానే నువ్వు సుధీర్‌కి దూరం అయ్యావు! మళ్ళీ నా మూలంగానే నువ్వు వాడికి దగ్గరవాలి! నా మూలంగానే నువ్వు యింటి నుంచి వెళ్ళిపోయావు! అందుకే మళ్ళీ నేనే స్వయంగా నిన్ను తీసుకువెళ్ళి నేను చేసిన తప్పుకి ప్రాయశ్చిత్తం చేసుకోదలిచాను. రామ్మా! యింటికి వెళదాం!"

"క్షమించండి. నేను రాను. రాలేను." అస్పష్టంగా అంది.

"రాలేవా! ఎందుకని!"

"ఆ యింటికి వచ్చే అర్హత నాకు లేదు."

"స్వప్నా! నేను మనసు విప్పి నిర్మలంగా, నిస్సంకోచంగా నా తప్పు అంగీకరించాను! బహుశా నా స్థితిలో వుంటే నువ్వయినా అదే చేసేదానివేమో! నువ్వు రాను అనటానికి నీకు అధికారమే లేదు!" బాబుని చూపిస్తూ అంది. "వీడు మా వంశాంకురం. వీడిని మాకు దూరం చేసే హక్కు నీకు లేదు. వీడు సుధీర్ బిడ్డ! సుధీర్ దగ్గరే పెరగాలి."

స్వప్న మాట్లాడలేదు. అహల్యమ్మగారు మళ్ళీ



ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ



ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య

రైతులకు రాయితీలు - ఋణాలు చెల్లింపు కాలవ్యవధి పొడిగింపు

వ్యవసాయదార్ల సాధక బాధకాలను తొలగించే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, 1980 జూన్ 30వ తేదీ నాటికి వివిధ సహకార ఆర్థిక సంస్థలకు రైతులు బకాయిపడ్డ ఋణాల వసూళ్ళ విషయంలో కాలవ్యవధిని పునర్నిర్ణయించింది

అసలు మొత్తం	
సాధారణ ఋణం	మూడు సంవత్సరాల ఋణంగా పునర్నిర్ణయం
మధ్య కాలిక (మార్పుచేసిన) ఋణ వాయిదా	సాధారణ ఋణంతో కలుపుకుని ఋణ మొత్తం ఐదు సంవత్సరాల ఋణంగా పరిగణింపు
మధ్యకాలిక (పునర్నిర్ణాయక) ఋణ వాయిదా	మధ్యకాలిక సాధారణ ఋణంతోపాటుగా మొత్తం (మార్పు చేసిన) ఋణాలన్నీ ఏడు సంవత్సరాల వ్యవధి ఋణాలుగా పరిగణింపు

వడ్డీ :-

ఒక సంవత్సరానికి వడ్డీ బకాయి	: ఒక సంవత్సరంపాటు వాయిదా వేశారు.
రెండు సంవత్సరాల వడ్డీ బకాయి	: రెండు సంవత్సరాలు గడువు పెంచారు.
మూడు సంవత్సరాలు, అంతకు మించినకాలానికి వడ్డీ బకాయి	: మూడు సంవత్సరాలపాటు వ్యవధి పెంచారు.

దీర్ఘ కాలిక రుణాలు :

మొత్తం మీద గడువు పొడిగింపు మూడు సంవత్సరాలకు మించకుండా దీర్ఘకాలిక రుణాలను రుణం కాల వ్యవధితోపాటుగా, బకాయిపడ్డ వాయిదాల సంఖ్య మేరకు, తిరిగి చెల్లించడానికి ఈ దిగువ విధంగా గడువు పెంచారు.

ఒక వాయిదా బకాయి పడ్డట్టయితే, ఒక సంవత్సరంపాటు గడువు పొడిగింపు.

ఒక వాయిదాకంటే ఎక్కువగా మూడు వాయిదాలకు మించకుండా బకాయిపడ్డ పక్షంలో రెండు సంవత్సరాల పాటు గడువు పొడిగింపు.

మూడు వాయిదాలకు మించి బకాయి పడ్డప్పుడు, కాల వ్యవధి మూడు సంవత్సరాలకు పెంచారు.

చక్రవడ్డీ లేదు :

చక్రవడ్డీ వసూలు చేయరాదని సహకార సంస్థలన్నింటికి ఉత్తర్వులిచ్చారు.

సన్నకారు రైతులు చెల్లించాల్సిన మొత్తం వడ్డీ అసలుకు మించరాదు.

స్వాధీన భూములు :

సహకార బ్యాంకులు స్వాధీనం చేసుకున్న భూములింకా వాటి ఆధ్వర్యంలోనే ఉన్నట్లయితే, రుణ గ్రహీతలు పైన తెలిపిన రాయితీలకు లోబడి వారి వారి బకాయిలు 1980 డిసెంబర్ 31వ తేదీలోగా చెల్లించి వేయడానికి అనుమతించబడ్డారు.

సన్నకారు రైతుల పథకం :

సన్నకారు రైతుల ప్రస్తుత పునర్నిర్వచనాన్ని అనుసరించి, ఐదు ఎకరాల మాగాణిభూమి, లేదా పది ఎకరాల మెట్టభూమిగాని, అంతకు తక్కువ భూమిగాని కలిగివున్న సన్నకారు రైతులకు పై ప్రయోజనాల నన్నింటినీ కల్పించాల్సిందిగా కూడా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

డైరెక్టరు, సమాచార, పౌర సంబంధశాఖ,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, హైదరాబాదు.

"రా! కారు ఎక్కు." అంది.
"రాను." అంది స్వప్న.
"నీ అభిప్రాయం మార్చుకోవా!"
"నేను అశక్తురాలిని." ఆ జవాబు మెల్లని స్వరంతో వినయంగా నైనా, స్థిరంగానే వుంది. స్వప్న బాబుని తీసుకుని నాగమ్మ రిక్షాలో వెళ్ళిపోయింది.
అహల్యమ్మగారి కళ్ళలో నీళ్ళు వుబికినాయి. అంద పెదవులు దుఃఖం అణచుకుంటు న్నట్లుగా అదిరినాయి.
"నాకు తెలుసు. చేసిన తప్పుకి నువ్వు శిక్ష వేస్తున్నావని. నువ్వు రానినాడు నేను ఆ యింట్లో వుండను. సుధీర్‌కి దూరంగా వెళ్ళమనేకదూ నీ జవాబు సరే! కొంతమంది తేలికగా క్షమించగలుగుతారు. కొంతమంది క్షమించలేరు. నేను రెండో కోవకి చెందుతాను. నువ్వు సరిగ్గా నాలాగానే వున్నావు!" ఆవిడ మనసు ఆక్రోశంగా అనుకుంది. అహల్యమ్మగారు కార్లో ఎక్కింది. ఆవిడ పూర్తిగా పరాజయం అంగీకరిస్తున్న మహారాణిలా వుంది.
ఆ సాయంత్రం బాబుని డాక్టరుగారి డ్రైవరు తీసుకువచ్చి అహల్యమ్మగారికి అప్పజెప్పి, స్వప్న యిచ్చిందంటూ ఒక వుత్తరం ఇచ్చాడు. అందులో యిలా వుంది "మీరన్నది నిజమే! వీడు మీ వంశాంకురం! వీడిని మీకు దూరం చేసే హక్కు నాకు లేదు! మీ సొమ్ముని మీకు అప్పగిస్తున్నాను. శెలవు —స్వప్న."
సుధీర్ కూడా ఆ వుత్తరం చూసి మ్రాన్పడిపోయాడు.

○ ○ ○ ○ ○

ఆరోజు వుదయంనుంచీ ఒకటే వర్షం! ఎడాపెడా కొడుతోంది. పల్లెటూరులో స్వప్న మంచంమీద ప్రాణంలేని దానిలా పడివుంది! ఈవూరు వచ్చి రెండురోజులు అయింది. స్వప్నకి వచ్చేటప్పుడే రైలులో చలి, జ్వరం ప్రారంభం అయినాయి. ఈ వూరు వచ్చినతర్వాత జ్వరం యింకా ఎక్కువ అయింది నిద్రలో ఏమిటేమిటో మాట్లాడుతోంది ఒకటే ఏడుస్తోంది! ఈ పిల్ల పిచ్చిది అయిపోదుకదా అని నాగమ్మకి భయం వేయసాగింది.
వూరు రాగానే స్వప్న నాగమ్మ ఒడిలో తలపెట్టుకుని, తన దురదృష్ట జీవితం అంతా చెప్పేసింది! 'అయ్యయ్యో! బిడ్డా నేను నిన్ను తెలియక ఎన్నిమాటలు అన్నాను' అంది నాగమ్మ నొచ్చుకుంటూ. 'నువ్వు ఇచ్చిన ఆశ్రయం ముందు ఆ మాటలు ఏపాటివి అక్కా' అంది స్వప్న. స్వప్న పడుకుని వుంది! తను చేసింది కరెక్టే! తన బాధేమిటో నాగమ్మకి అర్థం గాదు. 'సుధీర్‌ని వదిలి రావడం తప్పు' అంటుంది. తను త్వరలో యిక్కడనుంచి వెళ్ళిపోవాలి! భగవంతుడా! ఈ జీవితం ఎప్పటికి సమాప్తి చెందదు! ఆత్మహత్య మహాపాపం అంటారు ఈ బాధ భరించలేకంటే, ఆ పాపం చేయడమే నయం అనిపిస్తోంది!
బాబు సరైనచోటుకే చేరుకున్నాడు బాబు భవిష్యత్తు గురించి ఎనలేని నిశ్చింత ఏర్పడింది వాళ్ళ సొమ్ముని వాళ్ళకి అప్పగించేశాను! నా పని అయిపోయింది ఇక నేనెక్కడ వున్నా, ఏమయిపోయినా ఫర్వాలేదు! బాబు ఎలా వున్నాడు అమ్మ కావాలని ఒక్కసారికూడా అడగటంలేదా! సుధీర్ బాగానే మరిపించగలడు. సుధీర్ గుర్తు వస్తుంటే స్వప్న మనసు రోషాభిమానాలతో కస్సుమంటోంది. తను విడుదల అయిన తర్వాత అతను ముఖాముఖీ రానే లేదు! రాకపోవడమే కరెక్ట్ తమిద్దరిమధ్యా మాట్లాడటానికి ఏముందని! అతనికి చెప్పకుండా వెళ్ళినందుకు, తనని దోషిగా భావిస్తున్నాడేమో! స్వప్నకి ఏడుపు వస్తోంది. ప్రక్కటెముకలు కదిలిపోయేటంత వుధృతమైన వాన అది! ఇలా వుంటే తనకు బహుశా త్వరలోనే పిచ్చెక్కుతుందేమో. స్వప్న ఏడవసాగింది. భగవంతుడా! నేనేం మహాపాపం చేసుకున్నానో కదా!

స్త్రీజీవితంలో
ఎంతో అందమైన
క్షణాలలో
ఒకభాగం
ఖటావ్

ఖటావ్ వారి టెర్కోసా చీరలు



Rediffusion/K-1224 TL

నా జీవితం యింత భయంకరంగా గడుస్తోంది! స్వప్న ఏడుస్తోంది! ఒంటరిగా, ఆ గదిలో మంచం మీద దిండులో తల దాచుకొని, నిస్సహాయంగా, హృదయ విదారకంగా ఏడుస్తోంది.

"మమ్మీ"-కంఠంలో పిలుపు వినిపించింది.

స్వప్న ఉలిక్కిపడినట్లుగా తిరిగి చూసింది. బాబు పరుగెత్తుకొచ్చి మీద చెయ్యివేశాడు.

స్వప్న లేచి కూర్చుంది! బాబుని గాఢంగా గుండెలకి హత్తుకుంది! ముద్దులతో ముఖాన్ని ముంచెత్తింది! స్వప్న తలెత్తింది! ఎదురుగా సుధీర్ నిలబడి వున్నాడు. స్వప్న అతన్ని చూడగానే నిటారుగా లేచిపోయింది. ఒళ్లు తూలడంతో కూర్చుండిపోయింది.

"మీరు మీరు-రావటం నిజమేనా" కళ్ళు గట్టిగా మూసుకుంటూ అంది.

"బాబుని నీకు అప్పగించి వెళ్ళడానికి వచ్చాను." అతని కంఠంలో బిగబట్టిన బాధ, ఆవేదన వున్నాయి.

"నాకా? ఐ సీ-రానీ—

"ఏ బిడ్డనీ తల్లినుంచి విడదీసే హక్కు ఎవరికీ లేదు. అమ్మ చేసిన పొరపాటుని నేను సరిదిద్దదలిచాను. అందుకే బాబుని దింపటానికి వచ్చాను."

"వద్దు వద్దు బాబుని తీసుకెళ్ళండి. దయవుంచి తీసుకెళ్ళండి." చేతులు జోడిస్తూ అంది.

"ఏ అధికారంతో తీసుకు వెళ్ళమంటావు? నువ్వే చెప్పు"

"మీరు-మీరు-వాడి తండ్రి."

"తండ్రి! హు! ఆ మాటే నీకు గుర్తుండివుంటే. బాబు యిన్నేళ్ళు నాకు దూరంగా వుండేవాడా! తల్లీ తండ్రి బ్రతికుండగానే వాడు అనాథలా ఎవరిదగ్గరో పెరిగేవాడా! ఒక్క మాట అడుగుతాను చెప్పు. తప్పు చేసింది నేనయితే, శిక్ష ఆ పసివాడికి ఎందుకు వేసావు!"

"తప్పా! మీరా! మీరు తప్పుచేసారని ఎవరన్నారు"

"నువ్వే! మాటగా నోటితో అనలేదు అయినా చేసి చూపించావు

నేను నిన్ను పెళ్ళి చేసుకున్నాను! నావాళ్ళు నిన్ను ఎలా చూస్తారా అని ఆలోచించక పోవటం నా తప్పే! పెళ్ళి చేసుకుని నువ్వు సుఖంగా బ్రతికే పరిస్థితులు ఏర్పడనీయక పోవటం తప్పే''

"అలా అనకండి! ప్లీజ్ అలా అనకండి."

"కాదని అనగలవా!" అతను బిగబట్టిన ఆవేశం ఒక్కసారిగా కట్టలు తెంచుకున్నట్లుగా వచ్చింది. "అందుకని నాకు తగిన శాస్తి చేశావు!"

"ప్లీజ్." అర్థిస్తున్నట్లుగా అంది. "అలా అనకండి. నాకు చాలా బాధ అవుతుంది."

"బాధ! హు! బాధ! బాధ అంటే ఏమిటో అసలు నీకు తెలుసా! నేను నిన్ను చేసుకున్నప్పుడు, నీకు ధైర్యం యిస్తున్నానని అనుకున్నాను. నా ప్రేమతో నువ్వు ఆ గతం గొలుసుల్ని తేలికగా తెగ్గొట్టగలవని నమ్మాను. మనం కల్పించుకున్న లోకంలో, యిద్దరం సుఖంగా వుండగలమని నమ్మాను! నువ్వింత పిరికిదానివని అనుకోలేదు. నేను అనుక్షణం నీగురించి ఆలోచించాను. నాకు నువ్వే కావాలని అనుకున్నాను. అందుకే లోకాన్ని లక్ష్యపెట్టలేదు. చివరికి—చివరికి-అమ్మనికూడా ఖాతరు చేయలేదు. నన్నర్థం చేసుకునివుంటే, నువ్వు నన్ను వదిలి వెళ్ళగలిగేదానివే కాదు! నీకు నేను అవసరం లేకపోయాను. నావెనక వున్న బంధువుల మాటలే ముఖ్యం అయినాయి. నేను నిన్ను పెళ్ళి చేసుకున్నప్పుడు లోకం అనే మాటలు లక్ష్యపెట్టలేదు! కానీ, కానీ, నువ్వు వెళ్ళిపోయిన తర్వాత అందరూ, నన్ను చూసి నవ్వుకున్నారు! నేను నీకు అభిమానం, ఆత్మీయత పంచియిస్తే-నాకు నీనుంచి ఎదురైందేమిటి?



నీకు నా నుంచి పొందే ప్రేమ కంటే, లోక- మర్యాదలే అధికం అన్పించాయి."

"అనండి మీకు అంతవరకే అర్థమైంది" "పిల్లల కోసం మనం ఎన్ని కలలు కన్నాం. నేనెంత తపించాను కనీసం, కనీసం నీకు ఆ సంగతైనా గుర్తుందా. ఎంతో గారాబంగా, ఎంతో ముద్దుగా పెరగాల్సిన బాబుని ఎలాటి ఖర్మకి పట్టించావు నా అదృష్టం కొద్దీ ఆ కుటుంబరావు నిన్ను యీ కేసులో యిరికించబట్టి నువ్వు బ్రతికే వున్నావనే సత్యం నాకు తెలిసి వచ్చింది. ఆ కృత కూడా నన్ను విధి వంచించింది. నువ్వేనని నాకు తెలియలేదు. అసలు ఆ కేసు నేను తీసుకున్నానన్న మాటేగానీ, నేను సరిగ్గా ఎటెండ్ కాలేదు. నా అసిస్టెంట్లే చేసారు. ఇది చెప్పినా నువ్వు నమ్మవు, అమ్మ వచ్చి క్షమార్పణ చెప్పినా నీ మనసు కరగలేదు. క్షమార్పణ చెప్పినా నువ్వు నమ్మవని నాకు తెలుసు. నీ కఠినమైన మనసు నేను ఎరగనిదేమీ కాదుగా"

స్వప్న లేచింది తడబడుతున్న అడుగులతో అతనికి దగ్గరగా వచ్చింది. చేతులు జోడిస్తూ కంపిస్తున్న పెదవులతో అంది. "ఈ—దురదృష్టవంతురాలిని మీరు మన్నించండి నాకు తెలుసు మిమ్మల్ని చాలా బాధ పెట్టాను. నా వల్ల మీకు అశాంతి తప్ప యింకేమీ లభించలేదు. నాకు తెలుసు. నన్ను పెళ్ళి చేసుకున్న క్షణం నుంచీ మీకు శాంతి అనేదే లేదు. నా పరిచయం, నాతో పెళ్ళి మీరు ఒక పీడకలగా మర్చిపోండి. మీరు వేరే పెళ్ళి చేసుకోండి హాయిగా వుండండి"

"ఛీ!" అతని ఛీత్కారంతో పాటు చేయికూడా పైకి లేచింది విసురుగా స్వప్న చెంప. తాకింది. ఇద్దరూ ఒక్క నిముషం నిశ్చేష్టులయినట్టు నిలబడిపోయారు. నీరసంగా వున్న స్వప్న కళ్ళు పెద్దవైనాయి. అతను గబాల్న ఆవేశంగా స్వప్న భుజాలు పట్టుకుని కదుపుతూ అన్నాడు. "నువ్వేనా యిలా మాట్లాడేది! నేనంత నీచంగా కన్పిస్తున్నానా! నన్నెందుకింత నరకంలోకి

తోస్తున్నావు? నేను పడుతున్న బాధ చాలలేదా, యింకా బాధపెట్టాలనా! నీ పరిచయం, నీతో పెళ్లి ఒక కలగా మర్చిపోవాలా! ఆ కలలోనే బ్రతుకుతున్నానే నేను. నన్నేం చేయమంటావు స్వప్నా! మనిద్దరి మధ్య ఇప్పుడు వున్న అడ్డుగోడ ఏమిటి? నా గౌరవ ప్రతిష్ఠలేగా! అవేగా నిన్ను నానుంచి దూరం చేసున్నవి! నన్నేం చేయమంటావో చెప్పు. కుటుంబ గౌరవం, ప్రతిష్ట కలిగివుండటమే నా తప్పు అంటావా! ఏంచెయ్యను నేను! నేనుకూడా ఏదయినా మర్డర్ చేసి జైలులో కూచుని రానా. ఏదయినా గొడవలో యిరుక్కుని, నలుగురిచేత నవ్వించుకోనా! నాకు నువ్వు కావాలి స్వప్నా! నీ కోసం ఏం చెయ్యమంటానో చెప్పు. ఏం చేస్తే అడ్డుగోడలు లేకుండా మనం సన్నిహితంగా వుండగలమో చెప్పు."


స్వప్న మనసు అతనికి అర్థం అయింది! స్వప్న ఎందుకు అతనికి దూరంగా వుంటోందో అతనికి బాగా తెలిసింది. స్వప్న తనకి తానుగా యింకేమీ చెప్పనవసరంలేదు.

స్వప్నకి గుండెలమీదనుంచి పెద్ద భారం దింపినట్టయింది. ఒక్కసారిగా ఏడ్చేసింది! హృదయవిదారకంగా వున్న ఆ ఏడుపు అతని హృదయంలో గూడుకట్టుకున్న కోపాన్ని కూకటి వేళ్లతో తెంచేసింది. అతను విచలితుడయ్యాడు. అతని గుండెల్లో స్వప్నపట్ల యిన్నాళ్ళనుంచీ దాచుకునివున్న ప్రేమ ఒక్కసారిగా పొంగిపొరలింది. హఠాత్తుగా స్వప్నని దగ్గరకు తీసుకున్నాడు. గుండెలకి హత్తుకుంటూ 'స్వప్నా, స్వప్నా!' అస్పష్టంగా అన్నాడు. స్వప్న చిన్నపిల్లలా అతన్ని హత్తుకుపోయింది "చెప్పు స్వప్నా! ఎందుకిలా చేసావు. నా ప్రేమ నీకు ధైర్యం యివ్వలేకపోయిందికదూ" అన్నాడు.

"కాదు...కాదు. ధైర్యం యివ్వకపోతే నేనిలా దూరంగా బ్రతకలేను. నేను చనిపోదామనే అనుకున్నాను. కానీ-కానీ. బాబు—నాకు ఆ సాహసం లేకపోయింది."

"స్వప్నా!" అతని చేతులు మరింతగా స్వప్నచుట్టూ బిగుసుకున్నాయి. "అందుకే, అందుకే, బాబుని చూసిన తర్వాతనే, నిన్ను క్షమించగలిగాను చూడు! నానుంచి నువ్వు అలా వెళ్ళిపోయిన తర్వాత, నువ్వు బ్రతికి వుంటావంటే నాకు నమ్మకం లేకపోయింది. బాబుని చూసిన తర్వాతగాని నాకు అర్థం గాలేదు." అతను నిలబడలేనట్టు మంచంమీద కూలబడ్డాడు. స్వప్న అతని ఒడిలోకి జారి ముఖం దాచుకుంది. అతను చెప్పసాగాడు,

"చూడు స్వప్నా! ఏ ఆడపిల్ల అయినా జీవితంలో ఎదురు దెబ్బతిన్నదనుకో! ఎవరు చేయూతనిచ్చినా, ఇవ్వకపోయినా ధైర్యంగా తలెత్తి నిలబడగలగాలి. ఎందుకంటే జీవితం అంటే ఒకే సంఘటన మాత్రమే కాదు. ఒకచోట ఎప్పుడైనా దెబ్బతిన్న ఆడపిల్ల మిగతా జీవితం అంతా సవ్యంగా బ్రతికి ఆ సంఘటన కేవలం ఒక దురదృష్టం మాత్రమే అని అనుకోవాలి' జీవితానికి ఆలంబనగా, ధైర్యం వుండాలి! నువ్వు ఆ ఒక్క సంఘటనలో నుంచి బైట పడలేకపోతున్నావు నేను నిన్ను పెళ్ళి చేసుకున్నాను. సమాజంలో మామూలుగా బ్రతకగలిగే అవకాశం నీకు వచ్చింది. కానీ నువ్వు ఆ అవకాశం వుపయోగించుకుని, నువు నువ్వుగా ఆత్మస్థయిర్యంతో నిలబడలేదు. సమాజాన్ని సూటిగా కళ్ళలోకి చూడలేదు. దెబ్బతిన్న కుక్కపిల్లలా యీ సమాజానికి బెదిరి పారిపోవటానికి ప్రయత్నించావు. నిన్నే లోకంగా నమ్మిన నా సంగతి ఆలోచించలేదు. ఆనాడే నువ్వు ధైర్యంగా నా పక్కన వుండి వుంటే మన జీవితాలు యింత విషాదంగా అయేవి కావు స్వప్నా! నా మనసు నీకు అర్థంకాలేదా. అర్థం అయితే, నన్ను వేరే పెళ్ళి చేసుకోమనే సాహసం నీకు వుంటుందా. నీ ఆలోచనల్లో, నీతో కలిసి గడిపిన జ్ఞాపకాలతోనే బ్రతుకుతున్నానే నేను. బాబుని చూడగానే ఎంత ఆనందపడ్డానో తెలుసా? నిన్ను క్షమించగలిగిన శక్తి నిచ్చింది బాబే స్వప్నా!



నన్నిక బాధపెట్టకు. నాకిక శక్తి లేదు. బాబుకి నువ్వు తల్లిగా లేకపోతే తండికూడా వుండడు! స్వప్నా! నేను నిన్ను పెళ్ళి చేసుకునేటప్పుడు నా మనసు ఒక ప్రేమసింహాసనంగా చేసి, నిన్ను మహారాణిగా దానిమీద కూర్చోబెట్టానని అనుకున్నాను! దానిమీద కూర్చునే అర్హత నీకు తప్ప యింకెవ్వరికీ లేదని, నువ్వు ఋజువుచేసేది పోయి, అమ్మ, లోకులూ ఏదో అన్నారని, దానికే త్యజించి వెళ్ళిపోయావు. స్వప్నా! మనకి ఎవరిమీదనైనా, నిజమైన ప్రేమ వుందనుకో, మనం ఎన్నో అడ్డంకులని ఎదుర్కొనే ధైర్యం, శక్తి, సహనం వస్తాయి. నీ [illegible] లోకం నన్నెంత హేళన చేసింది? కానీ ఏనాడు నేను వాటిని లక్ష్యపెట్టలేదు. నీనుంచి నేను పొందే ప్రేమముందు ఆ బాధంతా తృణప్రాయం అనిపించింది! నీకు అలా అనిపించలేదు అంటే, నా ప్రేమలో ఏదో లోపం వుండివుండాలి!"

స్వప్న వింటోంది! అతని మాటలు, వాటిల్లో ప్రతిధ్వనిస్తున్న ప్రేమాభిమానాలు, చిత్రంగా, స్వప్న కళ్ళముందు కమ్ముకుని వున్న దట్టమైన చీకట్లని తొలగిస్తున్నట్లుగావున్నాయి.

అతను భుజాలు పట్టి వూపుతూ అడుగుతున్నాడు.

"ఎంచేసావు నువ్వు! నన్ను పరిత్యజించి వచ్చేశావు. నేను బాధపడతానేమోననికూడా ఆలోచించలేదు. అవునా!"

"నన్ను-నన్ను-క్షమించండి. నేను యిట్లా అనుకోలేదు".

"పోనీ, నాకు నీ భయాలు చెప్పావా! నన్ను విడమర్చి చెప్పనిచ్చే అవకాశం యిచ్చావా!"

మీరు-నేను వెళ్ళిపోతే సుఖంగా వుంటారని ఆశించాను....

"అదే పెద్ద పొరపాటు. ఇప్పటికైనా అర్థం అయిందా." అతను స్వప్నని గాఢంగా

శ్రీ శివకామేశ్వరీ పిక్చర్స్





కలర్



దర్శకత్వం: బి. మధుసూదనశాస్త్రి * నిర్మాత. కె. విజయకుమార్



గుండెలకి హత్తుకున్నాడు. "స్వప్నా! చెప్పు. నువ్వు నాతో యిటే వస్తావా? లేకపోతే నన్ను అమ్మని, యింటిని, ప్రాక్టీసు వదలేసి, నీతోపాటు యీ పల్లెటూరులో వుండిపోమ్మని అంటావా! చెప్పు."

"స్వప్న మాట్లాడలేదు స్వప్నకి తన పరిస్థితి తనకే వింతగా వుంది. సుధీర్ దగ్గరగా, యిలా అతని చేతుల్లో వుంటే, సర్వప్రపంచాన్నీ ఎదుర్కోగలనని అనిపిస్తోంది.

"స్వప్నా! చెప్పు."

"బాబు సరైన పెంపకంలో, వుండాలా వద్దా".

"ఉండాలి."

"వుండాలి అంటే, నేను బాబుని పెంచాలి".

అవునా.

"అవును".

"బాబుని నేను పెంచాలి అంటే నాకు నీ తోడు కావాలి. నీ తోడు లేకుండా వాడిని పెంచటం నా వల్లకాదు. నేనూ అవసరం లేదంటే వాడిని నువ్వే అనాథశరణాలయానికి యిచ్చెయ్యి".

"అలా అనకండి"

"స్వప్నా! నీ మనసు నాకు అర్థం అయింది నీ భయం నాకు తెలిసింది. నాకు నువ్వు ఎందుకు దూరం అయ్యావో నేను తెలుసుకున్నాను. నీ భయాలు, నీ కల్పితాలు. రాక్షసుల్లా అవి

మనిద్దరి జీవితాలని కబళించటానికి చూశాయి: స్వప్నా! మనిషికి జీవితంలో ప్రేమ పట్ల విశ్వాసం వుండాలి. ఆ నమ్మకం వుంటే ఎన్ని బాధలు ఎదురయినా, తుఫానుకి గురిఅయినా తీరం చేరగల నావ అవుతుంది జీవితం! నువ్వు నన్ను నమ్మలేదు అనే ఆలోచనే ఎంత నరకంగా అనిపిస్తోంది

స్వప్న అతని నోటికి చెయ్యి అడ్డు పెట్టింది "నాది ఒట్టి భయం అని, ఆ భయనికి భయపడి, జీవితంలో అతి విలువైన మీ ప్రేమకి దూరం అయ్యానని యిప్పుడు తెలిసింది. నన్ను క్షమించండి." అని భుజం మీద తల ఆనించుకుంటూ అంది.

"నేను నిన్ను యింటికి తీసుకు వెళ్ళటానికి వచ్చాను" అన్నాడతను.

ఇంతలో బాబు చేయి పట్టుకుని నాగమ్మ అక్కడికి వచ్చింది. నాగమ్మని చూడగానే సుధీర్ స్వప్నని మెల్లగా వదిలేసాడు. స్వప్న లేచి నిలబడింది, నాగమ్మని చూడగానే 'అక్కా! మీరు' అంది.

"నాకు తెలుసు. నిన్ను తీసుకువెళ్ళటానికి వచ్చారు, అవునా బాబు చెప్పాడు. అమ్మని తీసుకుని నాయనమ్మ దగ్గరికి వెళ్తాం అని. స్వప్నా, నువ్వు వెళ్ళడమే సరైన పని. అసలు యిన్నాళ్ళిలా హఠం చేసినందుకు, నేనే నీ అత్తని అయితే, రెండు వాయించి వుండేదాన్ని

వెళ్లు స్వప్నా! ఇంకా ఆలస్యం చేయకు. అనవసమైన అనుమానాలు, భయాలు వదిలేయ్. అతను వుండగా, నీకేమిటి భయం" అంది. "మమ్మీ: వెళ్దాం రా. నాయనమ్మ తీసుకు రమ్మంది" అన్నాడు బాబు.

వాన తగ్గింది! స్వప్న, సుధీర్, బాబు కారు ఎక్కారు. ఆకాశంలో, వాన కురిసిన మబ్బులు తమ ప్రాబల్యం కోల్పోయినట్టుగా, దూది పింజల్లా తేలిపోతున్నాయి.

సుధీర్ కారు డ్రైవ్ చేస్తున్నాడు. పక్కన బాబుని ఒడిలో కూర్చో పెట్టుకుని, స్వప్న కూర్చుని వుంది! సుధీర్ డ్రైవ్ చేస్తూ స్వప్న భుజాలచుట్టూ చేయివేసాడు. అతనికి యిప్పుడు ఎంతో శాంతిగా వుంది! అతని మనసు, యిన్నాళ్ళుగా పంజరం పూచల్లో బంధించిన ఆవేదన, అశాంతతకి చువ్వలు విరగగా ఆకాశంలోకి రెక్కలు చాచుకుని ఆనందతరంవైపు సాగిపోతున్న రాయంచలా వుంది. ఎన్నోరోజుల తర్వాత అతని మనసుకి నిశ్చింత, ఆనందం అనే వాటి అనుభవం మళ్ళీ తెలియసాగింది. అతని ఎడమచెయ్యి స్వప్న తలని ఆత్మీయంగా, అనురాగంగా నిమురుతోంది. మాటలే కరువైన మనిషిలా డ్రైవ్ చేస్తున్నాడతను.

 సమాప్తం 

అంకితం

ప్రియమైన రామ్మోహన్‌కి - నాగమణికి, ప్రేమాభిమానాలతో,

—సులోచనారాణి.

అన్నిటికన్నా తక్కువ ధరకు
అన్నిటికన్నా ఎక్కువ శుభ్రత



ఇతర అన్ని డిటర్జెంట్ బార్‌లకంటే ఎంతో ఎక్కువ ఉత్తమమైనది. ఎంతో ఎక్కువ ఆదానిచ్చేది మరియు సబ్బులకంటే 1½ రెట్లు ఎక్కువ శక్తివంతమైనది.

నీలి రంగు స్వస్తిక్
డిటర్జెంట్ ఉతుకే బార్

ఒక మారు స్వస్తిక్ బార్...మరి ఎప్పటికీ స్వస్తిక్ బార్

Shilpi DM 9 A/80 Tel

జ్యోతి

కథల పోటీలో మొదటి బహుమతి పొందిన కథ!

యతికి

సదానంద్ శారద

అందమైన ఇన్ని రోడ్లున్నాయి....

ఎత్తైన ఇన్ని బిల్డింగ్‌లున్నాయి ..

ఆకాశంలో రోహిణి తిరుగుతోంది....

దేశం అభివృద్ధికాలేదంటారేం?

అలా అనేవాడికి దేశాభిమానం లేదు.

దేశభక్తి లేదు.

దేశమంటే ప్రేమ లేదు...

వాడు మూర్ఖుడు-

అభివృద్ధి నిరోధకుడు.

చూడు సుబ్బారావ్!...నీ దేశం అభివృద్ధి ఈ బిల్డింగుల ఎత్తులో ఉందా ?

ఆరడుగుల పొడుగు పెరిగిన మనిషి గొప్పవాడైనట్లు లెక్కటోయ్?

దేశమంటే మనుషులని ఎందుకన్నారో తెలుసా?... అలా అనకపోతే నీలాంటి దద్దమ్మలు, పెరిగిపోతున్న ఈ మేడలే దేశం అనుకుంటారు!

ఇంతకీ ఎవరోయ్ నువ్వు తెగవాదిస్తూ, పిసిపిసి వేళాని వినిపించనేం?

చూడు సుబ్బారావ్ వినిపిస్తున్నాకదా....

చాలు నామీద పరిశోధన మాని నీ పక్కనెవరో నిల్చున్నారు, చూడు.

ఎవరది?....చెవిలో దూది... ఎముకల మీద అతికించిన చర్మంలా పీక్కుపోయిన మొహం....అతుకుల కమీజు......వయసు మళ్లిన పంట్లాం... బిచ్చగాడయుంటాడు

"మూడో నెంబర్ బస్సు రాలేదా బాబా?"

"రాలేదు...."

ఆబ్బో వీడికి బస్సు కావాలిట! బిచ్చగాడు కాదు.... అం.... ఎందుకొచ్చాడు. అడుక్కోడంకో ఇదో ఎత్తు మూడో నంబర్ బస్ రాలేదా బాబా....నా బిడ్డ దవాఖాన్ల ఉందిబాబా... అర్జంటుగా పోవాలె బాబా....బస్సుల పోదామంటె పైసల్లేవు బాబా... ఎవరికి తెలియదీ "బాబా"ల సంగతి!

"ఇప్పుడు టైమెంతైతాంది?..."

"ఎంతో అవుతాందిలే..."

చెబితే ఏంటోయ్ సుబ్బారావ్....ఎందుకా విసుగు, కోపం?....ఓ ఆడపిల్లే టైం అడిగిందనుకో, ఇలాగే విసుక్కుంటావా? తడబడకు. ....విసుక్కుంటావా చెప్పు"

విసుక్కోను...

ఈ ముసలాడు అడిగితే ఎందుకా విసుగు? ముసలాడు కనక... ముసలి బట్టలేసుకున్నాడు కనక....అవునా?

"అర్థగంటయింది బేటా....ఒక్క బస్సు రాదు...."




ఇందాక బాబా!...ఇప్పుడు బేటా!....ఎంత ముద్దుగా పిలుసున్నాడు – నీకెంత కావాలో డైరెక్ట్‌గా అడగరాదూ...ఈ తేనెలెందుకు గుమ్మరిస్తావ్....

"కోఠీ దావఖానకు పోవాలె బేటా...."

అదీ కథ....నేను ముందే అన్లేదు...ఇది అడుక్కునే కేసే అని. మనిషిని చూడగానే ఇట్టే చెప్పేయగల్ను – వాడే కేటగిరో...

రచయిత వివరాలు



సదానంద్ శారద

పేరులోని అర్ధభాగం అర్ధభాగం పేరు

మొదటి సారిగా ఊపిరి పీల్చింది దేశానికి "రాజకీయ" స్వాతంత్ర్యం వచ్చిన నాలుగు సంవత్సరాలకు వరంగల్‌లో. ప్రస్తుతం ఉంటున్నది బ్రతుకు పోరాటంలో హైదరాబాద్‌లో. 'జ్యోతి' మొదటిసారిగా బహుమతినిచ్చి ప్రోత్సహించిన కథ 'పలుపు' 'మురికి' రెండవ కథ.

ఈ వ్యవస్థలోని లోపాలను విప్పి చెప్పగలిగి, బ్రతుకు బాటకు వెలుగు చూపే బాపుటాలలో నిలిచిననాడే అసలైన పరిచయం.

ఎలాంటి కేటుగాడో. ఇప్పుడు పీడి బిడ్డ.... కాకపోతే కొడుకు కోఠీ దవాఖానలో ఉంటారు. పీడి జేబులో దబ్బులుంటవు....

"నెలరోజుల్నించి .."

నాకు తెలుసులేరా. తిండి లేదంటావు. అంతేనా?

"నెలరోజుల్నుంచి ఒకటే చెవుపోటు బేటా. కూసుంటనీయది నిలబడనీయవి. "

నాయకులు పార్టీలు మార్చినట్టు పీడు అడుక్కునే పద్ధతి మార్చేశాడు "నెలరోజుల్నుంచి తిండిలేదు " కాదట, చెవిపోటు లేస్తున్నదట. నాకెందుకు చెప్పడం? అడుక్కోడానికి కాకపోతే!

"కుంకుమ....నూనె కలిపి పోయమంటే పోసిన.. కాని ఏత తక్కువైతది...."

ఇదో పోజు పీడింట్లో నిన్నటిదాకా కుంకుమ, నూనె సమృద్ధిగా వున్నట్లు.... యివ్వాళే కరువయినట్లు — దవాఖానకు పోవాలె.... జేబుల దబ్బుల్లేవు—అనడానికి నాంది.

"ఏదో పనిచేసుకుంటే ఎల్లాది నొప్పి తోటి ఇంట్ల పంత్తెఎవ్వలు పెడ్తారు బేటా! .. కొడుకులున్నారు చేసిపెడ్తరు అన్నట్లులేదు.... నలుగరూ బిడ్డలే. "

"అట్లనా "

చూశావోయ్ సుబ్రావ్—కొడుకులుంటే తనను కూర్చోబెట్టి సాదేవాండ్లు అనుకుంటు న్నాడు అమాయకుడు !ఉదాహరణకు నువ్వున్నావ్ ...కొడుకు మీనాన్నను కూర్చోబెట్టి సాదుతున్నావా? నువ్వు టింగురంగా అంటూ పట్నంలో ఏ కొడుకు వచ్చి చూస్తాడోనని ఆశతో మీ నాన్న పల్లెలో.

ఏంటోయ్ నీ దూకుడు? నేనే ఎందుకు చూడాలి మా నాన్నను. నా కంటే పెద్దాడు మా అన్నయ్య లేడూ? అది వాడి డ్యూటీ. కాకపోతే, ఎంత ఖర్చు పెడుతున్నాడో లెక్క

చెప్పమను, ప్రతి నెలా నా వాటా ఎంతో యిచ్చేస్తా-డబ్బుంటే చాలటోయ్ బతుక్కి...?

"నలుగురూ బిడ్డలే... పెద్దది మొన్ననే పదోటి క్వామ్యాప్ అయింది. దానికేదన్న గింత పని దొరుకుతె,...దాని చెల్లెండ్లను అదే చూసుకుంటది సేటా... గదే నా ఆశ..."

వీడి మొహానికో పదో తరగతి పాసైన కూతురా! అయితే అయుండొచ్చు, నఖల్ కొట్టి పాసైందేమో....ఇంతకీఎందుకీ సోదంతా? వెధవ మొహమూ వీడూ. బ్రోకర్‌లాగున్నాడు. కూతురన్నది-చదువుకున్నది-అని మాయ మాటలు చెప్పి...మా ఇల్లు యిక్కడికి దగ్గరే....అని తీసుకుపోయి...ఓ ఆడదాన్ని చూపించి....అయిదు రూపాయలుఅడిగించి... అమ్మో, నా దగ్గరా యీ నాటకం!.... ఆ పప్పులేం వుడకవు...

ఏ పోవా?.... ఉహుఁ.... పిల్ల బాగుంది కావచ్చు,ఊఁ.. బాగుందేమో...నిజంగానా.. చాలా చీప్...ఆఫ్టరాల్ అయిదు రూపాయలు...

అసలు వీడు బ్రోకరేనా?

కాకపోతేపోనీ... వీడికో కూతురు...పది పాసైంది వుండటందా-నీ కూతురు పది పాసైందా... టైపు నేర్పి చరాదూ... ఫరవాలేదు. నేను సహాయం చేస్తా... ఇంకా చదివిస్తా....ఉద్యోగం యిప్పిస్తా. ఏదీ మీ అమ్మాయిని చూపించు-అమ్మాయి బాగానే వుంది-అందంగా వుంది....అప్పుడప్పుడు మీ ఇంటికి వచ్చిపోతుంటాలేమ్మా.. ఒకరోజు... ఈ చీరకట్టుకో... ఈ పూలు పెట్టుకో... స్టాప్....స్టాప్... సుబ్రావ్ స్టాప్....నీ బుద్ధిని పురుగుతి టోంది-నీకు భార్య వుందన్న విషయం మరిచిపోతున్నావ్!...

ఉంది. ఉంటేనేం? ఇంకెవర్నీ ప్రేమించకూడదా? దేశమును ప్రేమించమన్నారు తెలుసా?

ప్రేమించు. ఎవరొద్దన్నారు. దేశాన్నే కాదు ప్రపంచాన్నే ప్రేమించు కాని కామించకు.

నేనేం కామించలేదు. ఈ ముసలాడికో కూతురుంటే ప్రేమిస్తాను అంటున్నాను.

ఎందుకు సుబ్రావ్ ఈ దొంగ మాటలు...

ఏ ప్రతిఫలాపేక్ష లేకుండా ఈ ముసలాడి కూతురు టైప్ నేర్చుకోవానికి, ఉద్యోగం సంపాదించడానికి నీకు చేతనైన సహాయం చేస్తావా?

అప్పుడే నీవు ప్రేమించినట్లు....!

అంటే ఏమిటి నీ ఉద్దేశం? నాకు సెక్స్ వాంఛ వుండకూడదా? నేను ఒట్టి రాయినై పోనా?

రాయికిమాత్రం సెక్స్‌వాంఛ ఉండకూడదని నీకెందుకు నాయనా పట్టుదల? ఉండనీ-నీక్కూడా ఉండనీ కాని......మున్సిపాలిటీ డ్రైనేజి నీళ్లలా రోడ్లమీద విచ్చల విడిగా దొర్లించమాక!...వివాహం, భార్య అనే పదాలకు అర్థం నీ భార్య ఒక్కర్తి తెలుసుకుంటే చాలు అనుకోకు....

నువ్వు చేయాల్సినపనులు చాలాఉన్నాయి-వాటికోసం నీ సమయాన్నీ, శక్తినీ వినియోగించు.

ఇంకాక అందమైన రోడ్లు అన్నావే....

నీ తోటి పౌరులు బిచ్చమెత్తుకుంటున్న రోడ్లు నీకు అందంగా కనబడుతున్నాయా?

పనికోసం కూర్చునేవాళ్ళ కళ్ళలోని భయం చూశావా?

నీ ఇంటిముందు పెంటకుప్ప పేరుకుపోతున్నది. నీ ఇంటినిండా దోమలు వీరవిహారం చేస్తున్నాయి....నీ కొడుకు వాల్‌పోస్టర్ల ముందు దిగాలుపడి కూర్చుంటున్నాడు. నీ జీతం నీ కుటుంబాన్ని ఈడవడానికి సరిపోదు. ధరలు మండిపోతున్నాయి.......బతుకులు ఎండిపోతున్నాయి! ఆహారంలోకల్తీ... పాలలో కల్తీ....నీళ్ళలో కల్తీ... (నీళ్ళలో డ్రైనేజి నీళ్ళు కలుస్తున్నాయి....)

రేపు నీకొడుక్కు ఉద్యోగాన్నిచ్చి, మంచి బతుకునిచ్చే సమాజాన్ని సృష్టించి కన్నుమూయి...

నువ్వు నోర్మూయి.

వనపిట్టలా ఒకటే వాగుడు....

"ఎంతమంది పిల్లలు బేటా?...."

ఎంతమందైతే వీడికెందుకు.

తజనుమంది. చాలా? ఒక్కకొడుకు.... ఒక్క కూతురు...అసలు లేరు—నా ఇష్టం. చెప్పను చెప్పన్రా—

డైరెక్ట్‌గా ఓ పది పైసలు యివ్వమని అడక్క.... ఈ కుశల ప్రశ్నలు.... కూపీలు....కుక్క వినయం....

నువ్వెప్పుడన్నా అడుగు—

జవాబు సిద్ధంగా వుంచాను

చిల్లర పైసల్లేవు....పోపో ఈ అడుక్కునే వెధవన్న మాట్ ఎసి పారేస్తేగాని దేశం బాగు పడదు.

"కొలువుకా బేటా...."

లే, వల్లకాటికి—వస్తావా?

"ఇల్లు ఇక్కడేన్నా?"

ఏం యిక్కడ అడుక్కునేది చాలక ఇంటి కూడా వస్తావా? ఏడ్రాసి మొహమూ వీడూ.. రాస్కెల్!

చెప్పను.

ఎప్పుడైనా వెంటబడి ఇల్లు చూస్తాడేమో. శనిలా ఇంటి చుట్టూ తిరుగుడు కదా.... రేడియో...కొత్తది....మొన్ననే అత్తగారు పెట్టింది...ఫ్యాను...కొత్తది ... అత్తగారు పెట్టింది....భార్య .... కొత్తది .... అత్తగారు పెట్టిందే...ఏంటేంటి భార్యా!.... కాదుకాదు బాసన్లు... వెండివి.. స్టీల్‌వి ... అత్తగారు పెట్టినవి...బొడ్డుగిన్నె బంగారుది.... అత్తగారు పెట్టింది.. కొత్త చెప్పులు....డిటో.... డిటో....ఇంటి కొస్తే వెధవని తన్ని తరిమేయనూ..

నేను లేనప్పుడొస్తాడేమో.... "అయ్యగారు పంపించారండి...." అని డబ్బు అడుక్కుపోడుకదా...సామానులు ఎత్తుకుపోడుకదా....

ఎందుకైనా మంచిది — వినయతో చెప్పాలి. నేను లేనప్పుడు ఎవరైనా వస్తే తలుపు తెరవకు—దొంగ వెధవలు మూర్ఛ మందులు చల్లి ఇల్లు దోచుకపోతారు మాయ మందులు ప్రయోగిస్తారు.

వీడు దొంగకాదు. అడుక్కునే వాడేమో—! అదేదో సూటిగా అడుక్కోక యిన్ని మాటలెందుకు? తీపితీపి మాటలు మాట్లాడి పర్సు లాగాలనా...ఒక్కపైసా యివ్వను.

అదిగో జేబులోంచి ఏదో తీస్తున్నాడు.... తెల్లగా వుంది....కాగితం!....దాని కేమందో, మాకో పూసి....అవన్నీ నా దగ్గరసాగవు. అసలు నేను ముట్టుకోనే ముట్టుకోను.

"కోటిల సర్కార్ దావఖాన వుంది సూడు బేటా....పోయిన వారంల పరీచ్చ చేసి ఇండ్ల రాసిండ్లు—వళ్ల రమ్మన్నరు యియ్యాల...."

ఉంచనీ, జేబులో పెట్టుకో...ఎక్కడన్నా పోతది—"

"నీకు చూపిస్తనని తీసిన బేటా...."

నాకు చూపించడమెందుకు? వీడు దవఖానకు పోతున్నానని నాకు ఋజువులు చూపించడమెందుకు?

ఆ మాట చూడు...నూతి అడుగు నుంచి వచ్చినట్టు... నాకు తిండిలేదో అని నటన... దొంగ రాస్కెల్...

అప్పట్నించి చూస్తున్నాను. నా వుంగరం మీదే వీడి కన్నంతా—కొత్తది. మొన్ననే పండక్కి అత్తగారు పెట్టింది.

పెట్టిందా, వసూలు చేసి దా?....నిన్న నోర్మూసుకొమ్మన్నానా?

"ఏం కాలమైపాయె బేటా...ధరలు మండి పోతానయి...."

"ఊఁ...."

"నా చిన్నతనంల రూపాయి పెడ్తే రెండు కుంచాల బియ్యం—మా అయ్యకు నాలుగు రూపాల జీతం..."

"ఊఁ...."

"జీతాలు పెంచమని కొట్లాడుతరగాని.... ఫాయిదేమున్నది.. ధరలు తక్కువజేయిండ్లని కొట్లాడాలెగాని"

"ఊఁ..."

మాట్లాడు.... నువ్వెందుకు మాట్లాడుతున్నావో...నాకు తెలుసు...మాట్లాడు—

"అరేయ్ ముసలోడా....గంటి కొడాంటే ఇనపత్త లేదురా....జరుగు—" రిక్షాలో కూర్చున్నవాడి కసురు—

"ఇనబడ్తె పక్కకు జరగనా బేటా....జర

డేరింగ్ &
డాషింగ్ హీరో
కృష్ణ
అల్లరి బావగా
చిలిపి చేష్టలు
చూడండి!

LAKSHMI PUBS

స్టార్స్ ఇంటర్నేషనల్

అల్లరి బావ



ఈస్ట్‌మన్ కలర్

కెమెరా వి.యస్.ఆర్. స్వామి
సంగీతం రాజన్ నాగేంద్ర

నిర్మాత
యమ్. బాలకృష్ణ B.Com.,

దర్శకత్వం
పి. సాంబశివరావు

లక్ష్మీ ఫిలింస్

David

గంత కోపమెందుకు!"

ఎందుకా..నువ్వేంటో ఆ రిక్షాలో కూర్చున్న వాడికి బాగా తెలుసు. రోజూ చూస్తున్నట్టు న్నాడు.

"ఆ వచ్చే బస్సు మూడో నంబరేనా బేటా?"

ఆఁ....ఆఁ....జరగండి...జరగండి..హటో హటో....హమ్మయ్య...ఎక్కేశాను - బట్టలు నలిగిపోవద్దు అనుకుంటే .. ఫరవాలేదులే సీటు దొరికింది సీటు....అరె వీడు నా పక్కనే ఉన్నాడేం .. దరిద్రపు వెధవ-ఇక్కడా దాపు రించాడు-వీణ్ని చూస్తేనే రోతు-అసహ్యం.

ఇంతసేపు నాతో మాట్లాడింది....ఇప్పుడు నా పక్కన చేరింది....టికెట్ నాచేత తీయి ద్దామనే కదా....

నేనా వీ కి తీసేది!

డబ్బుల్లేకపోతే నడిచి పోవాలి....

బస్సెక్కుతారా !

పైగా నా పక్కన కూర్చుంటాడా!

చూడు సుబ్రావ్....అతడు నీకోసం సీటు ఆపాడన్న కృతజ్ఞతైనా లేదేమోయ్ నీకు?

అదే....నాకు సీటెందుకు ఆపాడంటావ్? వాడి టికెట్ నేను తీసుకోవాలనేకదా....కాక పోతే వాడి టికెట్‌కు తక్కువపడిన డబ్బులు ఇవ్వాలనే కదా....

"మంచిగ కూసో బేటా...."

కిటికీపక్కకు జరిగి కూర్చుంటాడు.

నీ బేటా....నీ నక్క వినయం....నువ్వు పక్కకు జరిగి కూర్చోడం....అన్నీ నాకు తెలుసు....

ఒక్క పైసా ఇవ్వను.

ఇవ్వొద్దు.

థూత్ చేసి పారేయాలి ఇలాంటి వెధవల్ని.

వెధవ న్యూసెన్స్....

టికెట్...

టికెట్...

"ఏయ్ తాతా ఎటు?"

జేబులు చూడు ఎలా తడుముకుంటు న్నాడో...

పైసలున్నట్టే!....

ఓ గద్ద తీశాడు-

అంతే పైసలుండవు.

ఇంతసేపు వీడి మాటలు విన్న ఖర్మానికి. వీణ్ని భరించిన ఖర్మానికి..."ఒక్క చారనా ఉన్నదా బేటా...." అని అడుగుతాడు.

కోట్లు దాచుకున్నట్టే!...

ఆ గద్దకు...ముడిమీద ముడి....

వాడివైపు చూడొద్దు-

చూస్తే డబ్బులడుగుతాడు-

...

ఒక సెకండ్

రెండు సెకండ్లు...

ఇంకా అడగడేం!....

డబ్బులు తీసి కండక్టర్ చేతిలో పెట్టాడు.

అవి తక్కువు టాయి

నావైపు "బేటా...." అని నవ్వుతూ చూస్తాడు చూడు....వాడి నవ్వు చూస్తేనే రోత.

కండక్టర్ చూసుకొని....బ్యాగ్‌లో వేసు కున్నాడు!

టికెట్....కూడా ఇచ్చేశాడే!

......

మొహం అలా పాలిపోయిందేం సుబ్రావ్?

"ఎక్కడికి పోవాలి సార్?"

"ఊఁ...."

"టికెట్..."

"కోఠి .."

ఇదిగో

"పది.... ఇరవై.... నలభై అయిదు .... ఇంకో పది పైసలు సార్...."

"ఇంకో పది పైసలా!"

పై జేబు....పక్కజేబులు ... పైజేబు .... పక్కజేబులు.

ఊహుఁ...

ఇంకో రౌండ్-

పై జేబు....పక్కజేబులు...

"ఇంకో పది పైసలా!....ఛార్జీలు పెరిగి నయా?"

"జల్దిన తీయండ్లి సార్.... పెరిగినయని పేపర్ల పడిందిగదా..."

పైజేబు...

పక్క జేబు లెంద కులే-

"చిల్లర లేదు."

"ఎంతుంది సార్?"

"ఫిఫ్టీ రూపీస్..."

"అంత చిల్లరా!.... ఇదే వస్తు ట్రిప్. వస్తే ఇస్తా కదివ్వండి..."

"రాకపోతే..."

"టికెట్ మీద రాసిస్తగా డిపోకొచ్చి తీసుకోండి...."

మా ఇంటినుంచి డిపోకు ... నాలుగు రూపాయలు ఖర్చుపెట్టుకొని రానా! ఇంత ఖచ్చితమైతే ఎలాగోయ్? పదిపైసలే కదా తక్కువైంది. మరోసారి కలిసినప్పుడిస్తాలే-"

"అదేం కుదరదు. చిల్లరివ్వండి. లేకపోతే దిగిపోండి. మీ ఒక్కరి దగ్గర్నే ఇంత సేపు నిలబడ్తే ఎట్లా?"

టంగ్....

రోకో భాయ్-

అరె పోనీయనయ్యా కండక్టరూ ఇప్పటికే ఆలస్యమైంది...." అరుపులు... కేకలు—"

"దిగండి సార్...."

పైమేంత? అమ్మో పదా! ఇంకో బస్ దొరకదు ఆటోలో పోతే? ఆర్రూపాయలు! పదిపైసల కోసం ఆర్రూపాయలు వేస్తా!

ముసలాడు జేబులోంచి గద్ద తీసి.... "నాకు అణెంక ఇద్దుపులే చేటా...ఈ పది పైసలు కలిపి ఇయ్యి..."

ఊం!. ... కండక్టర్ తీసుకొని...టికెట్ ఇచ్చి..."రైట్...రైట్...రైట్ భాయ్!..., ఛలో-

ఏం, అలాతలవాల్చేశావ్!..ముసలాడిమొహం చూడాలంటే సిగ్గుగా ఉందా సుబ్రావ్! ✳

సాహితీ ప్రియులకు శుభవార్త!

రాయప్రోలు వారి సాహిత్య సౌందర్య దర్శనం - సంపాదకులు డా॥ రావూరు.	— 8.00
కృష్ణశాస్త్రి జ్ఞాపకాలు	— 2.00
బాపురెడ్డి సాహితీ సమాలోచనం. రచన - శ్రీరామ కార్తికేయ శర్మ	— 8.00
సుషుప్తి నుంచి మేలుకో. శారదా అశోకవర్ధన్ రచన	— 6.00
భావరాగిణి	— 6.00
మన పట్టాభి - రచన డా॥ రావూరు	— 10.00
ఉప్పెన - తుఫానుపై ప్రఖ్యాత కవుల కవితా సంకలనం	— 5 00
కృష్ణమూర్తి మధుర గీతాలు	— [illegible].00

అన్నీ ఒకేసారి తెప్పించుకొన్న వారికి మొత్తం రూ. 40-00. పోస్టేజి ఉచితం.

వంశీ ఆర్ట్ థియేటర్స్ (ఫోను : 61001/63213)

న్యూనల్లకుంట, హైదరాబాదు-500044

శ్రీవారి శ్రమదానం

వసశ్రీ

పెద్దకథ

మహారాజ రాజశ్రీ శ్రీశ్రీశ్రీశ్రీ రావుగారు

ఆ రోజు ఉల్లిపాలెంలో జరగనున్న శ్రమదాన మహోత్సవానికి ప్రారంభోత్సవం జరుపుతారన్న వార్త పరిసర గ్రామాల్లో శీతాకాలం పొగమంచులా వ్యాపించి పోయింది. చుట్టుపట్ల గ్రామాల్లో నుంచీ, పల్లెల్లో నుంచీ జనం నేల యీనినట్టుగా బయలుదేరి శ్రీవారి శ్రమదానోత్సవాన్ని చూడటానికీ, వీలైతే ఉడతా భక్తితలా పిడికెడు మన్ను మోయడానికీ వచ్చారు.

సాయంకాలం నాలుగ్గంటలయే సరికి సభా వేదిక చుట్టూ జనం కిటకిటలాడుతూ కూర్చున్నారు. వేదిక నాయకుల చిత్రాలతోను, రంగు జెండాలతోనూ, పచ్చటి మామిడి తోరణాలతోనూ, కొబ్బరి మంటలతోనూ అలంకరింపబడింది. శ్రీవారి అనుచరులు కొంత మంది పల్లెల్లోకి పోయి సభకు రావడానికి బద్ధకించిన మనుషుల్ని కదలేసి, మళ్లేసి మరీ తీసుకొచ్చారు.

వేదికపైకి శ్రీవారి రాక కోసం ఎదురు చూస్తోన్న జనాన్ని ఉద్దేశించి శ్రీవారి అనుచరుల్లో అగ్రగామి అయిన భూషయ్య యిలా అన్నాడు—

"మహాజనులారా! కొంచెం ఓపిక పట్టండి! మన రావుగారు ఒక అరగంటలో వస్తారు! అందాకా మీరు అల్లరి చేయ్యకుండా—అంటే నిశ్శబ్దంగా కూర్చోవాలని మనవి!".

"ఇంకా ఎంత సేపయ్యా! కూర్చోవటం, ఇప్పటికే ఒక పూట పని చెడితేనూ!" వెనక భాగాన కూర్చున్న జనంలో నుంచి ఒకడు అరిచాడు.

జనం అంతా ఒక్కసారి గొల్లుమని నవ్వి వెనక్కు తిరిగి చూశారు. ఆ అరిచినవాడు గట్టు చక్కంగా జనంలో కూర్చొన్నాడు. జనంలో కలిగిన అలజడికి భూషయ్యగారికి వళ్ళు చిటపటలాడిపోయింది.

వేదిక మీద నుంచుని భూషయ్య—"సోదరులారా! నిశ్శబ్దంగా కూర్చోవాలి! ఒక్కపూట చెడినపని ఎటూ చెడిపోయింది! యిప్పుడు పోయి మీరు మాత్రం చేసేది ఏముంది! కొద్ది నిమిషాల్లోనే రావుగారు మంత్రిగారిని తీసుకు వస్తారు. రావుగారు పక్క గ్రామంలో మకాం వేసియున్న మంత్రిగారిని తీసుకురావడానికి వెళ్ళారు. ఈ పాటికి వస్తుండాలి కూర్చోండి! కూర్చోండి!!" అని చేతులు వూపుతూ అన్నారు.

మంత్రిగారు వస్తారన్నమాట చెవుల పడగానే లేచి నుంచున్న వాళ్ళు కూర్చోసాగారు. అలా కూర్చుంటోన్న జనాన్ని చూడగానే ఇనుమడించిన ఉత్సాహంతో పుప్పి తబ్బిబ్బై భూషయ్య — "మహాజనులారా! ఈనాడు మనం యిక్కడ ఎందుకు సమావేశమయ్యామో మీకు ఒక్కసారి గుర్తు చేయదలచుకొన్నాను. శ్రమదానం!! శ్రమదానం చెయ్యడానికి! దేశ శ్రేయస్సు కోసం, మన గ్రామాభివృద్ధి కోసం, మనం అంతా యిక్కడ శ్రమదానం చెయ్య



దానికి సమావేశమయ్యాం!" అని యింకేదో చెప్పబోతూంతగా జనంలో నుంచి ఒకడు లేచి భూషయ్య వుపన్యాసధోరణికి అడ్డొచ్చి—

"మధ్యాహ్నం రెండు గంటలకు కొస్తానన్న మంత్రి సాయంత్రం ఏడు కావస్తున్నా యింత వరకు అంతులేడు కదా! ఎంతసేపు కూర్చోమంటావయ్యా యీ ఎండలో!" అన్నాడు.

భూషయ్య గొంతు సవరించుకొని మాట్లాడబోతుండగా జనంలో మరో పక్క నుంచి ఇంకొకడు అందుకొని —

"మంత్రిగారు పక్కదారినపడి మరో ఊరు చేరారేమో చూడవయ్యా!" అన్నాడు.

జనం పక్కున నవ్వింది!


"అలా ఎప్పటికీ జరుగదు! మన రావుగారు వెళ్ళడమూ, మంత్రిగారు రాకపోవటమూనా? మీరు కొంచెం ఓపికపట్టి కూర్చోండి! మంత్రిగారూ, రావుగారూ కొద్ది క్షణాల్లోనే వస్తారు. శ్రమదానోద్యమ చరిత్రలో మన ఊరి పేరు సువర్ణాక్షరాల్లో లిఖించబడబోతూంది. కొద్ది నిమిషాల్లోనే మా ఊర్లో ఒక అద్భుతమైన సంఘటన జరగబోతూంది మన గ్రామస్థులంతా కలిసి దేశంలో యింత వరకూ ఎక్కడా కనిపినీ ఎరగనంతటి శ్రమదానం చేయబోతున్న సమయం ఆసన్నమౌతూంది!" అన్నాడు ఉప నాయకుడు భూషయ్య ఉద్రేకంతో.

"ఆ చేస్తూనే వున్నాంగా! మధ్యాహ్నం రెండుగంటలనుంచీ ఎర్రటి ఎండలో కిందా పైనా కాల్తుంటే!" జనం మధ్యలో కూర్చున్న ఒక ముసలాడు తనలో తనే గొణుక్కున్నాడు.

"ఈ ఒక్కరోజే కాదు! యిలాంటి ఎన్నో రోజులు మనం శ్రమదానంకోసం త్యాగం చెయ్యాల్సి వుంటుంది ముందుముందు?" అని భూషయ్య దూరంగా కనపడుతున్న రోడ్డు కేసి చూశాడు.

"అదుగో! వస్తున్నారు! వచ్చేశారు మంత్రి

క్రివేణి® ఇంకు 6 రంగులలో
గమ్
ఆఫీసు పేస్టు
ROYAL BLUE
kriveni
FOUNTAINPEN INK
KRISHNAVENI INK FACTORY
MADRAS-81 (INDIA)
IS:1224
kriveni
OFFICE PASTE
(Type B)
IS: 2257
Type B.
స్టేషనరీ వ్యాపారులు
అందరివద్దను దొరకును.
తయారుచేయువారు:
కృష్ణవేణి ఇంకు ఫ్యాక్టరీ
292, తిరువత్తియూర్ హై రోడ్, మద్రాసు-600 081



గారు!' అన్నాడు భూషయ్య రోడ్డుమీద మంత్రిగారి కారు లేపుతున్న దుమ్ముచూసి సంతోషంతో.

సభలో వున్న జనం అంతా లేచి ముని వేళ్ళమీద నుంచొని మెడలు చాచి వేదికను సమీపిస్తోన్న మంత్రిగారి కారును చూడ సాగారు.

కారులోంచి శ్రీ రావుగారు, మంత్రిగారు దిగారు గ్రామ పెద్దలూ, శ్రమదానోద్యమ కార్యకర్తలూ మంత్రిగారిని సగౌరవంగా వేదికమీదకు తీసుకువచ్చారు. మంత్రిగారి పక్కనే వేదికమీద శ్రీ రావుగారు కూర్చొన్నారు. భూషయ్య పదేపదే చెప్పినమీదట జనం సద్దు మణిగి కూర్చున్నారు.

మంత్రిగారికి సన్మానపత్రాలు వగైరా వగైరా లాంఛనాలన్నీ పూర్తయ్యాక సదరు మంత్రిగారు శ్రమదానోద్యమ ప్రాముఖ్యాన్ని గురించీ, ఆశయాన్ని గురించీ అందుగ్గాను ప్రజలు చేయవలసిన త్యాగాల్ని గురించీ సవివరంగా ఉద్ఘాటించారు మంత్రిగారు 'దాహం' పుచ్చుకొని తమ స్థానంలో కూర్చొగానే శ్రీ రావుగారు లేచి పైపంచె సవరించుకుని గొంతు సకిలించి అమాత్యులవారు శెల విచ్చిన భావాల్నే తన సొంత మాటల్లో వారు గంట చెప్పింది తను ఒక అర్ధగంటలో చెప్పి ముగించారు.

సభా కార్యక్రమం ముగియగానే మంత్రి గారూ, రావుగారూ తదితరులతో కలిసి ఊరి బయట శ్రమదాన కార్యక్రమం జరగాల్సిన చోటికి వచ్చారు.

ఊరికి ఆనుకొని ఉత్తరపు దిక్కునవున్న శిథిల దేవాలయ పునరుద్ధరణ, సచివోత్తముల సమక్షంలో ఆనాడు శ్రీ రావుగారి శ్రమ దానంతో ఆరంభం కాబోతూంది. శ్రీ రావు గారు దేవాలయపునరుద్ధరణకుగాను స్వయంగా గ్రామమంతా తిరిగి విరాళాలు వసూలుచేశారు. వారుకూడా పెద్దమొత్తాన్నే ఇచ్చారు. ఇటుక, రాయి, సున్నం దేవాలయ పునరుద్ధరణ నిధిలోనుంచి కొనడానికీ, కట్టడం పని అంతా గ్రామస్థుల శ్రమదానంతో పూర్తి చేయడానికి నిర్ణయమయింది. పెద్దఎత్తున ప్రారంభోత్సవం జరగటానికి గత వారం రోజులుగా శ్రీ రావు గారు ఏర్పాట్లు చేయించారు.

మంత్రిగారి రాక ఆలస్యమయిన కారణంగా

ఆనాడు మధ్యాహ్నం రెండు గంటలకు జర గాల్సిన ఉత్సవం సాయంత్రం ఏడు గంటలకు ప్రారంభించబడింది.

దేవాలయం ముందు పడిపోయిన ధ్వజ స్తంభాన్ని మళ్ళీ లేవనెత్తడంతో పునరుద్ధరణ కార్యక్రమమూ, వూళ్ళో తొలిసారిగా శ్రమ దానానికి ప్రారంభమూ జరుగుతూంది.

వేదోక్తంగా పూజలూ, పునస్కారాలూ జరిగి సంతోషంగా మంత్రిగారు కొబ్బరికాయ పగలకొట్టారు. శ్రీ రావుగారు ధ్వజ స్తంభానికి పునాది వేయాల్సినచోట గడ్డపలుగుతో నేల మీద ఒక్కపోటు వేశారు. గ్రామస్తులు పారలూ, పలుగులూ తీసుకొని పునాది తవ్వ డం మొదలుపెట్టారు. బస్తీనుంచి ప్రత్యేకంగా పిలిపించబడ్డ ఫోటోగ్రాఫర్ మంత్రిగారి పక్కన గునపం పట్టుకు నుంచున్న రావు గారిని ఫోటో తీశాడు.

చకచకా పలుగులూ, పారలూ ఆడాయి. గోతిలో నుంచి తీసిన మట్టితో పల్లికలు నిండాయి.

ఆ గర్భ శ్రీమంతులూ, ఇవతల పుల్లతీసి అవతల పెట్టాల్సిన అవసరం కలగని రావు గారు స్వయంగా తమ చేతులతో మట్టిపల్లి కను అమాంతం ఎత్తి నెత్తిన పెట్టుకున్నారు. ఆ దృశ్యాన్ని చూసిన గ్రామస్థులు చేసిన హర్షధ్వానాలతో శిథిలాలయం ఆవరణంతా నిండి పోయింది!

రావుగారికి వళ్ళు పులకరించి పోయింది; రావుగారి మనసు ఏదో లోకాల్లోనికి విసిరేయ బడింది. తను శ్రమదానం చేస్తున్నాడు స్వయంగా తను మట్టిపల్లికలు మోస్తున్నాడు అందులో మంత్రిగారి సమక్షంలో! గ్రామస్తు లకు తను మార్గదర్శకుడయాడు. ఆలోచనల ఉద్రేకంలో రావుగారు వళ్ళు మర్చిపోయాడు. పల్లికల కొద్దీ మట్టి ఎత్తి పోస్తున్నాడు. మల్లెపువ్వులా వున్న తెల్లటి లాల్చీ అంతా మట్టితో పులుముకుపోయింది ముఖం మీద కారుతోన్న చెమటకు పల్లికలోంచి కారే మట్టి అతుక్కుపోతూంది. శ్రమదాన కార్యకర్త లంతా రావుగారితో పాటే మట్టి మోస్తున్నారు, రావుగారు వెనక్కు తగ్గకుండా మట్టి మోయ డం వాళ్ళకెంతో ఉత్సాహాన్ని యిచ్చింది.

ఐతే రావుగారి చేతులు ఏడో పల్లిక వచ్చే సరికి నెత్తి మీదకు ఎత్తుకోలేక పోయినై. చేతి కండరాలు పీకుతున్నాయి సత్తువకొద్దీ పల్లికను ఎత్తుకోవడానికి ప్రయత్నం చేశాడు. పళ్ళు బిగించి, 'లోలోపల మక్కుతూ ఎలాగో మట్టిపల్లిక తలకెత్తుకొన్నాడు. పల్లిక మాడు మీద బిగుసు రాసుకొంది.

వెధవ పల్లిక! మరీ యింత మోటుగా వుందే! తలంతా ఒరుచుకు పోతూ నేను! అన్నట్టు, మట్టిమోసే ఉప్పరి వాళ్ళు తలమీద ఏదో పెట్టుకుంటారే! ఆఁ ఆ! అదే గడ్డితో చుట్ట! అది పెట్టుకుంటే. తలమీద అది పెట్టు కోవాలిగాని యీ వెధవ సన్నపంచె కలగుడ్డ ఏమిటి! తలంతా గీచుకుపోతూంటేను. అంతేనా తన తలమీద పట్టునని గుప్పెడు జుట్టుకూడా లేదు. బట్టతల వాళ్ళకు మట్టి మోయడం చెడ్డ యిబ్బందే సుమా—!

"ఆఁ! రానీయండి పల్లిక!"

రావుగారు తన ఆలోచనల్లో నుంచి బయట పడి చేతులో వున్న పల్లిక గోతిలోనుంచున్న వాడికి అందించాడు. అతడు పల్లిక అందు కొని పల్లిక నిండా మట్టి పారతో ఎత్తి పోసోన్నాడు.

వీడి దుంపతెగ! పల్లిక మీద అంతఎత్తుగా పోస్తాడేం మట్టి! ఇదేమన్నా మట్టా, మజాకా మోయడానికి? అంత నిండు పల్లిక మోయడం మాటలా? తనవల్ల అవుతుందా? అసలు తనకు వచ్చిన పల్లిక మరీ పెద్దదిలావుంది? ఆభూషయ్యో మంత్రిగారు మోసిన పల్లికలు దీని కంటే చాలా చిన్నవి గదూ? పైగా తన పల్లికఅడుగు మరీ మోటుగా అల్లాడు వాడెవడో కాని! ఎంత గోడుగా వుందో చూడు పల్లిక అడుగంతా? దీంతగలెయ్య పల్లిక! వాడి సిగగోసిన అల్లిక—

"ఓ రావుగారూ! ఇందా! పల్లిక!" గోతిలో నుంచి నిండు పల్లిక రావుగారి మొహంకేసి చూస్తూ వచ్చింది.

"ఆఁ! రానియ్యండి! రానియ్యండి!" బింకంగా అని రావుగారు మట్టి పల్లిక అందుకొన్నారు.

తెలుగు సినీ పత్రికారంగంలో సంచలనం!

ప్రతి నెలా పాఠకులకు పసందైన కనువిందు

కవ్వించి నవ్వించే
సెట్సుపై కబుర్లతో
ముచ్చటగొలిపే
తారల ముచ్చట్లతో
తాజా వార్తలతో-
వర్ణ చిత్రాలతో
ఇంటిల్లపాదీ
చదవదగిన
రీతిలో
వెలువడు
తున్న

అనన్య ప్రచారం
గలిగిన తెలుగు
సినీ వారపత్రిక

జ్యోతిచిత్ర

చేతులు వణుకుతున్నాయి. మట్టి పల్లిక నెత్తి మీదకు పోవడానికి మారాం చేస్తూంది. రావుగారు పళ్లు ఓగించి గుడ్లు మిటకరించి నెత్తికి ఎత్తుకోవడానికి ప్రయత్నం చేస్తు న్నాడు. రావుగారి అవస్థ చూసి పెద్దిన భూషయ్య వచ్చి రావుగారికి సాయంపట్టి పల్లిక నెత్తికి ఎత్తాడు.

"తస్సాదియ్య పల్లిక! మ దంతా పు... అయిపోయింది! ముక్కుల్లోకీ, కళ్లల్లోకి పల్లిక లోనుంచి మట్టి జారిపడుతుంది దీనికితోడు!" అనుకొంటూ రావుగారు పల్లి మోసుకుపోయి అంత దూరాన మట్టి కుమ్మరి దారు పల్లిక లోని మట్టి విసరబోయి యీసారి అమాంతం పల్లికనే విసిరేశాడు పాపం ఏంచేస్తాడు మరి! చేతులు పట్టుదప్పి పోతూంటేనూ!

"రావుగారూ! మంత్రిగారికి 'ఎళ్ళే వేళ యిందట?" అంటూ భూషయ్య కింద ఉ... మట్టి పల్లికతేసి ... రావుగారిదగ్గరకొచ్చాడు.

"ఆ! అన్నట్టు మర్చేపోయాను! పద! మంత్రిగారిని సాగనంపుదాం!" అంటూ మంత్రిగారి కారుదగ్గరకు నడిచాడు రావుగారు.

శ్రమదాన కార్యకర్తలూ, గ్రామస్తులూ కలిసి మంత్రిగారిని సాగనంపారు. రావుగారి దగ్గర శలవు పుచ్చుకుని మంత్రిగారు మిట్ట వేదాయపాలెంలో జరుగనున్న ఆధ్యాత్మిక మహాసభలో ప్రారంభోపన్యాసం చేయడానికి సపరివారంగా తరలి వెళ్ళారు.

మంత్రిగారు వెళ్లిన పావుగంటకల్లా ఆనాటి శ్రమదాన కార్యక్రమం ముగిసింది ఎటు వాళ్ళటు వెళ్ళిపోయారు. శ్రీ రావు గారు భూషయ్యతో కలిసి ఇంటికి బయలదేరారు.

తన వెనకే నడుస్తున్న చిన్న జీతగాణ్ణి చూసి "ఏంరా? సుబ్బా! నువ్వింకా ఇక్కడే వున్నావేమిట్రా?" అన్నారు రావుగారు.

"ఎళ్తున్నా గదండీ?" అంటూ వేగంగా నడవసాగాడు చినసుబ్బడు.

"ఎడ్లకు దానా పెట్టావా? గేదెకు కుడితి పోశావా?" అన్నాడు తీవ్రంగా జీతగాడి వంక చూస్తూ రావుగారు.

"లేదండీ? ఇప్పుడు పోయి పెట్తాను!" నసిగాడు జీతగాడు.

"ఛ! తప్పుడు వెధవ? ఇంటి దగ్గరుండి పని చూసుకోక నువ్విక్కడి కెందుకొచ్చావురా అసలు?" గద్దించి అడిగాడు యజమాని.

"తమరూ, మంత్రిగోరూ ఏందో దానం చేత్తారంటే సూద్దామని వచ్చానండీ!" అన్నాడు జీతగాడు.

"పోరా! సోమరిపోతా! తొందరగా పోయి ఎడ్లకు గుగ్గిళ్లుపెట్టు! దొర మాదిరిగా నడుస్తూ న్నాడు దొర! ఊం! నడవ్వేరా?" అన్నారు రావుగారు. చేతికర్ర అటూ ఇటూ ఊగించుతూ.

చిన జీతగాడు పరుగు లంకించుకున్నాడు. వెనక్కు తిరిగి చూడకుండా అదే పరుగుతీశాడు యజమాని ఇంటికి.

—సుబ్బాయికి పదో యేడు రాగానే తండ్రి వాణ్ణి రావుగారి ఇంట్లో పనికి పెట్టాడు. అన్నం, బట్టలు యిచ్చి సంవత్సరానికి నాలుగు అంకేలు వడ్లు యిస్తారు. సుబ్బాయి తండ్రి మాపులు రోజుల్లో వచ్చి నాలుగు అంకేలు కొలిపించుకు పోతాడు. ఆ తర్వాత ఎప్పుడో తప్ప కొడుకుని చూట్టానికి కూడా రాడు. ఉల్లిపాలానికి పదిమైళ్ళ దూరంలో వున్న ఒక పల్లెలో సుబ్బాయి తల్లీ, తండ్రీ, తోబుట్టువులూ వుంటున్నారు. వీడూ అర నెలకి, సంవత్సరానికీ ఒకసారి సొంతవూరు వెళ్ళి వస్తుంటాడు కాని సుబ్బాయికి ఉల్లిపాలెమే సొంత వూరుగానూ, రావుగారి ఇల్లే సొంత ఇల్లుగాను వుంటోంది. రెండు సంవత్సరాలుగా రావుగారి ఇంట్లో ఆ పనీ, ఈ పనీ చేస్తూ వున్నాడు. ఇల్లు ఊడవటం, గొడ్లకాడ బాగుచేయడం, గొడ్లను మేపుకు రావడం, యజమానికి నీళ్లు తోడటం, పక్కలు వేయడమూ వాడి దినచర్య.

(ముగింపు వచ్చే సంచికలో)

తెలుగు మాష్టారి ప్రైవేట్

— పులిచెర్ల సుబ్బారావు

చాలారోజుల తర్వాత ఆదివారం మధ్యాహ్నం ములక్కాయ పప్పుచారుతో భుజించిన సంబరంతో కుక్కిమంచంపై మగతగా శయనించాడు తెలుగు మాష్టారు శంకరం. వెంటనే మే నెల గోల్డ్‌స్పాట్ లాంటి తియ్యటి కల వొచ్చింది. ఎంత తియ్యటి కలో!...

...ఇంట్లో ఎక్కడ చూసినా ప్రైవేటు పిల్లలే!...కిక్కిరిసి తన్నుకు చస్తున్నారు. తెలుగు, సైన్సు, సోషల్ లెక్కలు, ఇంగ్లీషు అబ్బో! ఇంగ్లీషు కూడా ఏకధాటిగా చెప్పేస్తున్నాడు తను. ఎప్పుడూ లేంది ఏమిటలా చెవులు రిక్కించి వింటున్నారు పిల్లలు!? వాకిట్లో పేరెంట్సు క్యూలో నిల్చుని వున్నారు. చావొచ్చిపడింది. ఎంతమందిని చేర్చుకోగలడు! చెబితే వినరుగదా! "మావాడు ఇంగ్లీషులో పూరండీ!-మీరే నాలుగ ముక్కలు చెప్పాలి"- మరి నాలుగు పిక్కలెక్కువిస్తారా?....బిల్డింగ్ ప్లాన్ వొచ్చింది. పునాది లేపాలి. ఇటికా సిమెంట్ లాగే వొచ్చిపడుతున్నారు స్టూడెంట్స్! అడుగో! ఆ ఇంగ్లీషు మాష్టారు వెంకట్రావుకి కన్నెర్ర! ఏదైనా మందేసుకోకూడదూ! స్టాఫ్‌రూమ్‌లో గుసగుసలు! పీళ్ళ పీకలు కొయ్య! . ఎవరూ ఆ వచ్చేది? కలెక్టరుగారే! వాళ్ళబ్బాయికి ప్రైవేట్ చెప్పాలిగాబోలు!....ఎక్కడ కూచుంటారు? ఆర్డరిచ్చిన సోఫా ఇంకా రాలేదు. ఎలా! తత్తర! ఒకటే తత్తర!...

తత్తరపాటులో కళ్లు తెరిచాడు శంకరం. ఎదురుగ్గా కుంటిముక్కాలిపీట తెగ వెక్కిరించేస్తోంది. పళ్లకొరికి. వొళ్లువిరిచి, తుళ్ళిలేచాడు వీరావేశంతో. ముక్కాలిపీటస్థానంలో సోఫా చూసేగాని నిద్రపట్టదు మళ్ళీ. చకచకా ఓ కాంపోజిషన్ నోట్‌బుక్‌లోంచి రెండు కాయితాలు బర్రున చించాడు. ఒకదానిమీద కట్టబోయే బిల్డింగ్ ప్లాన్ గీశాడు. ఏమిటిది? ఆ భవన సౌందర్యానికి హాశ్చర్యపడిపోయాడు. తనకు ఇంజనీర్ పట్టం లేకపోవడంవల్ల దేశానికొచ్చిన ఉపద్రవాన్ని తలపోసి చింతించి, కల్లుడిల్లి ఎట్టకేలకు ఊరడిల్లాడు. ఇహ రెండో కాయితమ్మీద సక్రమ ప్లన్ కల నిక్కాల అని రాసి ప్రైవేట్ ప్రణాళిక రచించసాగాడు. రచన పూర్తికాగానే దాంమ్మీద జాలి పుట్టుకొచ్చింది. ప్లానంటూ ప్రభుత్వం అప్పుతెచ్చి మరీ తగలేస్తోంది! అంతా ప్రణాళికా రచన మీద ఆధారపడి వుంటుంది మరి! చేసుకున్న వారికి చేసుకున్నంత మహాప్రభో!

రెండు కాయితాలూ సీలువేసి, నిరుడు ఖాళీ అయిన జాడీలో ఊరవేశాడు. భార్యామణి పార్వతమ్మను పిలిచి కాస్సేపు చెవికొరికి వొదిలేశాడు. పార్వతమ్మకూడా తక్కువది కాదు వైశాల్యంలో నిజంగా పర్వతరాజు పుత్రిక. అందుకే ఆవిణ్ణి 'పర్వతం' అని సంబోధిస్తాడు శంకరం వలపు పొంగారిపోతున్న ఏకాంత సమయాల్లో.

నిజమైన భారతనారి పార్వతమ్మ భర్త కలలను నిజం చేయబూనింది.

ఇంటి ఓనరుడి భార్యదాకా ఈడ్చింది శరీరాన్ని.

తినబోతున్న అరిసెని కొంగుచాటుచేసి "రావమ్మా బా రమ్మా!" అంది వానరమ్మ.

"బాబేడి పిన్నీ?" అంటూ భద్రంగా కూర్చుంది పార్వతమ్మ అరిసెను ఎక్కడ

చూసిందోనని అల్లాడిపోతూంది వానరమ్మ మనసు. అందుకే 'పిన్నీ' అన్నా నొచ్చుకో లేదు.

"ప్రైవేట్ కెళ్ళాడమ్మా!" అంది కొంగు సర్దుతూ. అరిసెతో చావొచ్చిపడింది!

"అదేమిటి పిన్నీ! వారు-డగా ఎవరికో డబ్బు తగలెయ్యడమెందుకు?"

"మీ ఆయన చెబుతాడా?" చెప్పగలడా అనేది ధ్వని!

"అయ్యో, చెప్పకేమమ్మా! మీక టేనా? సాయంత్రంనుంచి పంపు పిన్నీ! వస్తా" అని లేచింది పార్వతమ్మ.

"మంచిది" అంది వానరమ్మ లేవకుండానే. లేస్తే అరిసె గతి?

పార్వతమ్మ కార్యశూరత్వానికి వాటాలన్నీ ఆరోజు అల్లాడిపోయాయి

సాయంత్రానికి శంకరం వాటా పిల్లా మేకల్తో నిండి కళకళలాడుతూంది.

చంటాళ్ళ దగ్గర్నుంది ఏడేళ్ళదాకా వుంది రేంజి. తక్కిన వాటాల్లో చడీచప్పుడు లేకుండా వాళ్ళకి ప్రాణం హాయిగా వుంది. ఆ పిల్లల్ని చూసి తెగ మురిసిపోతోంది పార్వతమ్మ. (తనకి పిల్లల్లేకకాదు. ఏడుగురు పిల్లలరవాత శంకరం నియంత్రణ అంటే ఏ యంత్రమూ వొద్దంటుంది ఆమె)

వానతోబాటు ఇంట్లో కురవబోయే కన కాన్ని గురించి తలపోసి కులకలేక చస్తోంది. మార్వాడీ కొట్టులోని నగల్లో ఒకటి నచ్చేట్టు లేదామెకి. తనకి సరిపడే జరీచీరని దగ్గరుండి నేయించాలని వాంఛిస్తోంది.

పప్పుచార్లో ములక్కాయలకోసం శంకరం పుత్రులు కుస్తీ పడుతూంటే వింతగా చూస్తూ కూచున్నారు పిల్లలంతా.

పెళ్ళైన ఇన్నేళ్ళకి భార్య నిజంగా అర్ధాంగి అనుకున్నాడు శంకరం. పైకి అనలేదు. అంత మనిషిని పట్టుకుని అర్ధాంగి అంటే వొప్పుకుంటుందా? తన పిల్లలందర్నీ వంట గదిలో పెట్టి తాళంవేసి, ప్రైవేటు పిల్లలకి పిప్పరమెంట్లు పంచాడు. అందరూ బిగ్గరగా చప్పరిస్తూ శంకరంవైపే చూడసాగారు.

వానరుగారి రెండేళ్ళ కూతురైతే మరీను! 'అబ్బ చదువంటే ఎంత శ్రద్ధో' అనుకున్నాడు శంకరం

తన చదువు వింటానికి చుట్టుపట్ల వాటాల వాళ్ళంతా చెవులు రిక్కించి వున్నారని పార్వతమ్మ 'ఆపరేషన్ డబల్ క్రాస్' చేసి మరీ చెప్పింది రహస్యంగా.

దాంతో శంకరం మాష్టారు విజృంభించాడు. బాలవ్యాకరణం సూత్రాలన్నీ గడగడ వల్లించాడు. తనకొచ్చిన పద్యాలన్నీ చకచకా చెప్పేసి, ఎక్కాల్లోపడి, ఇంగ్లీషుపైకి తేలి, హిందీ ఒడ్డుకు చేరాడు.


వానరుగారబ్బాయీ, పక్కవాటా పుల్లమ్మ కూతురూ బిక్కచచ్చి చూస్తున్నారు. చంటాళ్ళంతా ఏడుపు లంకించుకున్నారు.

ఇవేం పట్టించుకోకుండా అనర్గళంగా గంటన్నర ఉపన్యసించి ఉపశమించాడు శంకరం. "రేపుకూడా రండి. పిప్పరమెంట్లు పెడతాను" అన్నాడు.

అందరూ లేచి బయటి కురకబోయారు. "లైన్! లైన్!" బిగ్గరగా అరిచాడు శంకరం. పిల్లలంతా జడుసుకుని పారిపోయారు.

మర్నాడు స్కూలుకు వెళ్ళి క్లాసులో కూచున్నాడేగాని పాఠం చెప్పలేదు శంకరం. కలకు తగిన వల అల్లుతూ కూచున్నాడు. కంటికి ఆననవాళ్ళను దగ్గిరకి పిలిచి రహస్యంగా కుశల ప్రశ్నలు వేశాడు ఈ ప్రశ్న లేవీ రాబోయే పరీక్షకి పనికిరావని గ్రహించారు వాళ్ళు. అయినా ఇంటిసంగతులూ, తమ ప్రైవేట్ సంగతులూ సగర్వంగా వివరించారు. ఆ వివరాలు వింటూంటే మాష్టారి ముఖం వెలవెల బోయింది ప్రతివాడూ ఏదో ఒక మాష్టారి కబంధహస్తాల్లో చిక్కుకునే వున్నాడు. తను చాలా లేటు.

పరిశోధించగా పరిశోధించగా చివరికి క్లాసులో కొత్తగా చేరిన శిష్యపరమాణువొకడున్నట్లు తేలింది. అందర్నీ కంఠస్థపద్యం చదువు కోండని పురమాయించి, తలెత్తినవాడి తలను గోటితో కత్తిరిస్తానని బెదిరించి పరమాణువును చేరబిలిచాడు.



బిక్కుబిక్కుమంటూ దగ్గరికొచ్చినవాడిని తలనుంచి దాదాపు పాదాలదాకా నిమిరాడు "బాబూ, నాన్నా, అమ్మా, చిట్టీ" అని నవ్వుతూ సంబోధిస్తూంటే వాడు కాస్సేపు భయపడ్డమాట వాస్తవం. కాని నాన్నగారి ఉద్యోగం, అడ్రసూ అడిగి తన తెలివితేటల్ని తెగ పొగిడేస్తూంటే "ఎంత మంచాడ్రా! అందరు మాష్టార్లిట్లా ఉంటే ఎంతబావుణ్ణు!" అనుకున్నాడు అంతమందిలోనూ, తన్ను తప్పకుండా గౌరవించిన మాష్టారికి పొద్దున ఇంట్లో వొండిన చేపలపులుసు తెచ్చి పెడదా మనుకున్నాడు. కాని ఆయన పిలక చూసి

వూరుకున్నాడు.

"చిట్టీ! తెలుగు నీకు బాగా రాదుగదమ్మా?"

"కాదు మాష్టారూ! తెలుగులో నాదే ఫస్ట్ మార్కు మావూరి స్కూల్లో" కోశాడు.

"హతఃధీ" గుడ్లు తేలేశాడు శంకరం.

"మరి ఇంగ్లీషో?"

"ఎప్పుడూ తప్పలేదండి."

"ఫస్టుమార్కు రాలేదా?"

"వచ్చేదేగాని అక్కడి మాష్టారికి నామీద కోపమండి."

"అవునవును" ఉంటారు వెధవమాష్టర్లు. ఇక్కడైతే తప్పిస్తారు కూడా! చూడు నా నాన్న...."

"నాన్న" వాత్సల్యంతో చూస్తున్నాడు "పుత్రుడు" శంకరాన్ని.

"మా యింటి దగ్గర్లోనేగా మీరుండేది! రోజూ రా. చదువుకుందువు గాని.

"మా యిల్లు దూరమే నండి!"

నూరినూరి శంకరం పళ్ళు లోపల పొడి అవుతున్నాయి.

"అయితే ఏం? రాత్రి మా యింట్లోనే పడుకోవచ్చు. పరుపూ అదీ వుంది. ఏం?" కుక్కిమంచం ఎలాగో బిగదీసినా పరుపు ఎక్కడైనా అరువు తేవాలి మరి! పరమాణువు కొండెక్కి కూచున్నాడు. అక్కణ్ణించి తల వూపే లోపల బెల్ కొట్టారు.

"సరే సాయంత్రం రా. మా యిల్లు తెలుసుగా!" అన్నాడు శంకరం లేస్తూ.

"తెలుసండి. పెద్ద మురికిగుంట ఎదురుదే గదండీ!"

నరాలు కుంగుతున్నాయి మాష్టారుకి. "గుంటా!? ఏమీలేదే!" గుంటదా!

"అదే నండీ! పైన కొన్ని పెంకులు కూడా లేవు. మా వంటింట్లో సహా మాంటుంది" వాడి మాడుపెంకు ఊడ గొడదామనుకుని ఎలాగో తమాయించుకున్నాడు శంకరం.

"అదేలే! తప్పక రా బాబూ!" అని క్లాసు లోంచి బయటపడ్డాడు. "నాలుగు పెంకు తెచ్చి కప్పాలి; గుంట పూడ్చాలి" అనుకుంటూ

పరమాణువు చుట్టూ మూగారు పిల్లలంతా. వాడు మాష్టారు తన కొక్కడికే చెప్పిన పాఠాన్ని అందరికి చెప్పాడు మురిసిపోతూ. వాళ్ళంతా "ఇది ప్రైవేట్ పొడి" అని తేల్చి తమ అనుభవాలతో పోల్చుకున్నారు.

విజయ గర్వంతో ఊగిసలాడ తూ, తోటి టీచర్ల వైపు నిర్లక్ష్యంగా, గర్వంగా చూస్తూ, దార్లో బిడ్డి గుల్ని చూసి పెదవి విరుస్తూ, శంకరం సాయంత్రం యిల్లు చేరేసరికి, వాకిట్లో అడాళ్ళంతా మూగి పొర్వతమ్మ ప్రైవేట్ వింటూ వున్నారు. అతన్ని చూసి వాళ్ళు తప్పుకున్నారు. లోపల పిల్లలు వంటింట్లో కూడా కూచుని వున్నారు. అతన్ని చూడగానే అందరూ నోరు చప్పరించటం మొదలెట్టారు. పగటి కల యింత త్వరగా సఫలం అవుతుందనుకోలేదు శంకరం.


లోపలి కొచ్చి కూచున్నాడో లేదో వానరు గారి కూతురు లేచి, చెయ్యి చాచి "పిప్పల మెంటు" అంది. అంతే. సిగ్నల్ అందుకున్నారు అందరూ. "నా కూ, నా కు" అంటూ లేచి అరవ సాగారు. ఒకరొకరు తోసుకున్నారు, ఏడ పులు మొదలయ్యాయి.


పిప్పరమెంట్లు తెప్పించటం తప్పని సరి అయింది.

నాల్గో తరగతి ఇంగ్లీషు పుస్తకం తీసుకుని 'రేట్, కేట్' అంటూ అరవ సాగాడు. పిల్లల చప్పరింపుల్లో ఆయన గొడవెవరికీ పట్ట లేదు

ఈ లోగా శిష్య పరమాణువు వాకిట్లో ప్రత్యక్షమయ్యాడు.

బాలకృష్ణుణి ఆహ్వానించే అక్రూరుళ్ళా నిలబడ్డాడు శంకరం.





"రామ్మా రా....రేయ్! బాబొస్తున్నాడు. అడ్డులేవండి. రా చిట్టీ!...ఆగావేం నాన్నా?" ప్రైవేట్ పరవశంతో వణికిపోతూ ఏమిటేమిటో స్తుతిస్తున్నాడు శంకరం.

ప్రత్యేక ప్రదేశంలో మూలవిరాట్టులాగా అధివసించాడు పరమాణువు.

ఈ సందు చూసుకుని ఒక్కొక్కరే మెల్లగా బయటికి జారుకున్నారు. వాళ్ళ సంగతి పట్టించుకోదలచలేదు శంకరం- వాళ్ళను కేవలం ఆకర్షణకోసం మాత్రమే ఉపయోగించ దలిచాడు.

పరమాణువుకూడా నాలుగు పిప్పరమెంట్లిచ్చి ప్రైవేట్ ప్రారంభించాడు.

"చూడు బాబూ! నీకో మంచికథ చెబుతాను." కథలంటే పిల్లలు చెవికోసుకుంటారని అతని నమ్మకం.

"కాదు మాష్టారూ! ఇంటి లెక్కలు చెయ్యాలి."

గొంతున పచ్చివెలక్కాయ ఇరుక్కుంది. లెక్కలే!

"ముందు కథ విను. భలే కథలే!" అని పూరించాడు శంకరం.

విధిలేక వినసాగాడు పరమాణువు

భలేకథ చెప్పాలని ఏవేవోకల్పించుకుంటూ పోతున్నాడు మాష్టారు.

ఐదు నిమిషాలు గడిచింది. పరమాణువు దగ్గరి పిప్పరమెంట్లు అయిపోయాయి. వాడు దిక్కులు చూస్తున్నాడు, ముక్కుతున్నాడు; మూలుగుతున్నాడు, ఊకొట్టడం ఎప్పుడో మానుకున్నాడు.

శంకరానికి విసుగెత్తింది. తను చెప్పేదేమిటో తనకే అంతుపట్టటం లేదు. భలేకథను సశేషం చెయ్యకపోతే లాభంలేదని తేల్చుకున్నాడు.

ఇంతలో ఉన్నట్టుండి శిష్యపరమాణువు ఏడవటం మొదలెట్టాడు.

"ఏం బాబూ! వొంట్లో బాగాలేదా?"

"కాదు మాష్టారూ! లెక్కలు చెయ్యకపోతే మాష్టారు కొడతారు."

"అంతేనా! వెధవలెక్క! ఇలా ఇయ్యి." తీసుకుని గెగ్గుతూగాడు

కూడాడు, తీసివేశాడు, హెచ్చవేసి, భాగించాడు, సగం నోట్సు పూర్తయింది. లెక్క పూర్తికాలేదు. ఎప్పటికైనా లెక్కచెయ్యక పోతారా అని ఆశగా చూస్తున్నాడు పరమాణువు. ఆశ అడియాసలవుతున్నాయి.

ఎనిమిదయింది, ప్రాణం కడబట్టింది మాష్టారికి.

"చూడు నాన్నా! ఈ లెక్క రేపు చేసుకొస్తాగాని నువ్వు ఇంటికి పోతావా?"

"ఓ" అంటూ లేచాడు పరమాణువు పరమానందంతో. ఎలాగోలా లెక్కలపీడ తప్పితే చాలు!

ఆరాత్రి ఓబాల్యస్నేహితుడింటికి వెళ్ళి లెక్క చేయించుకొచ్చి మర్నాడు శిష్యపరమాణువుకు సగర్వంగా అందజేశాడు శంకరం. ఆ వ్యవహారం అంతటితో ముగిస్తే బాగుండిపోను!

లెక్కల మాష్టారు క్లాసులోకి రాగానే పరిగెత్తుకుంటూపోయి లెక్క చూపించాడు పరమాణువు.

"ఏంరోయ్! లెక్క చేశావేమిటి?" అంటూ లెక్క చూశాడు మాష్టారు. పిల్లలూ, మాష్టారూ తన్ను మెచ్చుకోవాలని మెడ నిక్క బొడిచి, నిటారుగా నించున్నాడు పరమాణువు.

"లెక్క తప్పు మళ్ళీ చెయ్యి వెధవా! కూడికలు కూడా రావు"

గుండె పూర్తిగా ఆగలేదు కుర్రాడికి. రోషం రెకెత్తించింది.

"తెలుగు మాష్టారు చేశారు మాష్టారూ! తప్పెందుకవుతుంది?" అని నిలదీసి అడిగాడు.

"ఏమిటి?" ఆశ్చర్యంతో కొయ్యబారిపోయాడు మాష్టారు.

"అవునండీ. వాడు తెలుగు మాష్టారి దగ్గర ప్రైవేట్!" ఎవడో కూశాడు. లెక్కల మాష్టారికి నవ్వాగలేదు. తెగనవ్వాడు. క్లాసంతా నవ్వింది లెక్కల మాష్టారికి యిహ అక్కడుండ బుద్ధి కాలేదు. స్టాఫ్ రూముకు పరుగెత్తాడు. నవ్వుతూ. ఏమిటన్నారు చుట్టూముట్టూ.

"తెలుగు పంతులు దగ్గర ప్రైవేట్!"

స్టాఫంతా చచ్చేట్టు నవ్వింది, నవ్వలేక చచ్చింది.

తెలుగు మాష్టారి దగ్గర ప్రైవేట్ చదివే అర్భకణ్ణి అమాయకుణ్ణి బలిపశువుని, శిశువుని మళ్ళీ మళ్ళీ తనివి తీర చూస్తున్నారు. వినోదం అవసరమనుకుంటే సరి, వాణ్ణి చూస్తున్నారు. లేకపోతే వాణ్ని గురించి మాట్లాడుకుంటున్నారు నవ్వుకుంటున్నారు. దీంతో వాడు పిల్లల్లో మరీ అలుసై పోయాడు వాణ్ని "ప్చ్! పాపం!" అని పిలుస్తున్నారు ఇంగ్లీషు మాష్టారు వెంకట్రావు తెలుగు మాష్టార్ల ప్రైవేట్లను గురించి ఎక్సరు దంచుతున్నాడు బహిరంగంగా. దాంతో పరమాణువుకు తారెత్తింది ఆ రోజు వాడు ప్రైవేటుకు పోలేదు.

ఆ రాత్రి శంకరానికి నిద్ర పట్టలేదు.

ప్రియ శిష్యుడెందుకు రాలేదు? పిప్పరమెంటులో రుచి లేదా? లేక భలే కథ సీరియల్లో చవిలేదా?

మర్నాడు స్కూల్లో వాణ్ణి ఒంటరిగా పిలిచి అడిగాడు. వాడే కారణమూ చెప్పకుండా "నేను రాను మాష్టారూ" అన్నాడు.

శంకరం బతిమాలాడు. బామాలాడు, గడ్డం పట్టుకున్నాడు, పిలక ఝాడించాడు. కళ్ళు నీళ్ళెట్టుకుని యాక్షన్ చేశాడు.

కాని ఫలితం శూన్యం.


వాడేమీ లెక్క చెయ్యకుండా వెళ్ళిపోయాడు.

ఆ సాయంత్రం కళ్ళొద్దుకుంటూ బిల్డింగులవేపు చూడకుండా ఇల్లు చేరాడు శంకరం.

ఇంట్లో సైలెన్స్!

నిన్న పిప్పరమెంట్లు ఇవ్వలేదని ఈరోజు పిల్లలంతా స్ట్రయిక్ చేశారు.

"పోతే పోనీండి. ఎన్నాళ్ళీ చేతిచమురు



"భాగోతం!" అని భర్తను వోదారుస్తూ తను బావురుమని బిగ్గరగా ఏడ్చేసింది పార్వతమ్మ.

తనకి సరిపడే జరీ చీర ఇక ఆమె జన్మలో నేయించుకోలేదు.

ఈ వాటాలో వాన తప్పితే మరేమీ కురవదు.

మర్నాడు శంకరం క్లాసులో పాఠం చెబుతుండగా పరమాణువు మరో పెద్దమనిషిని వెంటబెట్టుకొచ్చాడు.

"ఏమయ్యా పంతులూ! నువ్వేనా ప్రైవేటుకు రాలేదని మావాణ్ణి కొట్టింది!"

"రామరామ" అంటూ లేచి నిల్చున్నాడు శంకరం.

"ఓరి పాపాత్ముడా! తిన్న పిప్పరమెంట్లూ, చిన్న భలేకథా మరిచిపోయావుట్రా!" అనుకున్నాడు పరమాణువును చూసి.

"ఉండండి. డి. ఇ ఓ కి రిపోర్టిస్తాను" అని చకచకా వెళ్ళిపోయాడాయన.

శంకరం వెంటబడ్డాడు. రన్నింగ్ రేస్ మొదలైంది.

చివరికెలాగైతేనేం, ఆయన కాళ్ళట్టుకుని తన పిల్లల సంఖ్య చెప్పి కన్నీళ్ళు గుమ్మరించాడు.

"ఇలాంటి తప్పుడుపన్లు చెయ్యొద్ద"ని హితబోధ చేసి క్షమించినట్టు పోజెట్టి చక్కాపోయాడాయన.

ఈ సంగతి తెలిసి హెడ్ మాస్టారు శంకరాన్ని చెడామడా చీవాట్లెట్టి "అయినా నీకిదే బుద్ధి శంకరం? తెలుగు మాష్టారు ప్రైవేట్ చెప్పటమా?" అని ముగించాడు.

శంకరం తలకాయ వెనకాల జ్ఞానచక్రం వెలిగింది.

ఇంటికొచ్చి జాడీలో ఊరవేసిన కాయితాల్ని తీసి తగలేసి, స్నానంచేసి, భోంచేసి నిద్రపోయాడు.

ఇక ఈ దేశం ఎలా పోయినా అతనికే ప్రమేయమూ లేదు.

సీతా ఓ సీతా!

దేవిప్రియ



పద్యధోరణి నాటిక।

(గత సంచిక తరువాయి)

స్రెక : స్కూలు పిల్లల చొక్కాలమీద, కాలేజీ అమ్మాయిల బనియన్లమీద, క్రికెట్ బ్యాటులమీద, కారు అద్దాలమీద,

కవి : అందుగలడిందులేడను సందేహమువలదు. హుఁ.... సెక్రటరీగారూ దేశం యేమైపోతుందో తెలియడం లేదు.

స్రెక : కొత్తలో నేనూ యిలాగే ఆలోచించాను సార్! యిదొక వరద. దానికి అడ్డుపడి కొట్టుకుపోవడంకంటే, ఒడ్డున నిలిచి యేం జరుగుతుందో చూడడం మేలని యిలా పక్కకి జరిగాను.

కవి : అంతేలెండి. నాటకాలమీద విసుగెత్తి సినిమాలమీద పడ్డారు. సినిమాల మీద విసుగుపుట్టి యిలాంటి కొత్తపెంతమీద పడుతున్నార........ దే ఆర్ క్రేజీ. పీతకాదు, వానపామును తెచ్చి, యిలా ప్రచారం చేసినా యింత వ్యామోహమూ పెంచుకొంటారు జనం.

స్రెక : ఏంచేస్తారండీ, వీళ్ళకి సెన్సేషన్ కావాలి. కాంగ్రెస్ పోవాలి. జనతా రావాలి మళ్లొదలాలి. మెలకువ రావాలి, మేలుకొని యేం చేయాలో తెలియదు .... యిదేమిటి, పనిమానేసి నేనేదో ఇంటలెక్చువల్ డిస్కషన్‌లోకి దిగినట్టున్నాను.. వస్తానండీ . పనివుంది బయట, అయిదు నిమిషాల్లో వచ్చేస్తాను. (ఫోను తీసి) హల్లో, రిసెప్షన్, స్రెక్రటరీ హియర్, నేను బయటికి వెళుతున్నాను. ఏమైనా ట్రంక్ కాల్స్ వుంటే పెండింగ్‌లో వుంచు. అయిదు నిముషాల్లో వస్తాను. (బయటికి వెళ్ళాడు త్వర త్వరగా)

కవి : సినిమాలు చెడిపోయాయని వ్యంగ్య కవిత్వం రాశాను. చూడగా జనం పుర్రెలమీదే వెర్రితలలు మొలుసున్నట్టున్నాయి... (ఫోను మోగింది. కవి మొదట కాస్త కంగారు పడ్డాడు. తరవాత రిసీవర్ యెత్తాడు)

హల్లో, హలో,

రిసె : (ఫిల్టర్) దేర్ ఈజ్ ఎ కాల్ ఫ్రమ్ కువాయిట్ సర్.

కవి : నేనండీ కవిగారిని. రిసెప్షనిస్టు కాదా....కువాయిటా? కువాయిట్ నవాబుగారి సెక్రటరీయా! ఎట్, వాట్?

రిసె : రిసెప్షనిస్టునే సార్! కువాయిట్ నవాబుగారు, సీతకోసం స్పెషల్‌గా కువన్ పరుపొకటి చేయించి పంపుతున్నారటసార్. సాయంత్రం ఫ్లయిట్‌లో వస్తోందట.

కవి : (ఫోను పెట్టేసి) పీతకోసం కువాయిట్‌నుంచి కుషను పరుపా, మనిషికి చింకిచాపకు గతిలేనిదేశంలో....పీతకి కుషను పరుపులా ?

(మళ్ళీ ఫోను మోగింది. ఎత్తాడు) హల్లో, హల్లో-రిసెప్షనిస్టా, ఏం తల్లీ ఈసారి ఈజిప్టు ప్రెసిడెంట్‌గారు పీత స్నానం కోసం నైలునది నీళ్ళే మైనా పంపించారా?

రిసె : (ఫిల్టర్) కాదండీ, ప్రజ్ఞాపూర్ పటేలు రామచంద్రుడుగారితో మాట్లాడతారట.

కవి : పొటేలు ఫోనులో మాట్లాడుతుందా!

రిసె : (ఫిల్టర్) పొటేలు కాదండీ, పటేల్, పటేల్.

కవి : ఓహోహో, పటేలా, రామచంద్రుడుగారు లోపలున్నారమ్మా....తరవాత మాట్లాడమను. (ఫోను పెట్టేశాడు. మళ్ళీ మోగింది. తీశాడు.)

కవి : ఏం తల్లీ, ఏమైంది మళ్ళీ!

రిసె : సార్, సీత బాగుందా సార్,

కవి : ఈ ఆఫీసులోనే పనిచేస్తున్నావుగా, నీకూ ఎక్కిందా పిచ్చి?

రిసె : అవేం మాటలు సార్, మా కాలనీలో "సీత అభిమాన సంఘాని"కి నేనే సార్ సెక్రటరీని.

కవి : ఉద్ధరించావు....



రసె : చినబాబుకి సీతంటే ప్రాణం సార్, చినబాబు పొడిచేసేదానీ సీత అనదు సార్ !

కవి . పెంచిన ప్రేమకదా పాపం.

రసె : అంటే సార్!

కవి · పెద్దెయ్యమ్మా, అదక్కడక్కడ ఒక పేప రాళ్ళు ఒక పద్యం అడిగారు రాసుకోవాలి. (ఫోను పెట్టేగాడు.) కవిత్వం, కవిత్వం, అవును- ఇంత డబ్బు రాబోతోంది రామచంద్రుడికి కుర్రవాడికి కారుకూడా కొంటానంటున్నాడు. అప్పులు తీర్చబోతున్నాడు — తెలివితేటలు బోలెడన్ని వున్నాయి. డబ్బు సంపాదించాలనే ఆశ నా వాడికి అధికమవుతోంది. ఏం- ఈ వెర్రిలో రామచంద్రుడు సినిమా యెందుకు తీయకూడదు. తీస్తాడు! కొత్తరకం సినిమా తీస్తాడు. సినిమావాళ్ళ దగ్గరవ్యాపారుల దగ్గర సంపాయించిన డబ్బుతో, డబ్బు ఎక్కువైన ప్రతివాడూ చేస్తున్నట్టు రామచంద్రుడు కూడా సెవెంటీ ఎం. ఎం. సినిమా తీసిపారేస్తాడు. నేను.... నేనే ఆ సినిమాకి కథామాటలూపాటలూ రాసాను. సినిమా కవినై పోతాను.... (ఆవేశం తగ్గి....కాసేపు ఆగి) ఏమైంది నాకు... నేనునేనేనా?....ఏం?ఎందుకు కాకూడదు...సినిమా కవులంటే ఆకాశంనుంచేమైనా వూడిపడతారా? అవుతాను, రామచంద్రుడు తీయబోయే సినిమాకి రాయబోయే కవిని నేనే-నేనే-సీతాచరితం కవి నేనే. సీతా ఓసీతా-

(లోపలికి వెళుతూవుండగా, రామచంద్రుడు బయటికివస్తూ "కవిగారూ, కవిగారూ అని పిలుస్తాడు." కవి ఆగిపోయాడు. ఇద్దరూ మైమ్‌లో వుండగా లైట్స్ డిమ్మవుతాయి. వ్యాఖ్యాత కంఠం వినబడుతుంది.)

వ్యాఖ్యాత . సీతా, ఓ సీతా;

ఏకాకీ గృహ సంత్యక్తః
పాణిపాత్రో, దిగంబరః,
సోపి సంబాహ్యతే లోకే
తృష్ణాయా పశ్య కౌతుకం!

ఏకాకిగా వున్నవాడూ, ఇల్లూ వాకిలి విడిచిపెట్టినవాడూ, భిక్షాపాత్ర ధరించి బతుకుతున్నవాడు (సన్యాసి) శరీరం మీద గడ్డ అనవసరంగా భావించే దిగంబరుడూ కూడా దురాశకి లోనవుతారట—

నోరులేని పీఠమీద, ఏకారణంచేతనో, అశేష జీవరాశిలో యెక్కడో యే మూలనో వుండే అసాధారణ శక్తిని సంతరించుకున్న పీతచుట్టూ ఎంతమంది ఎన్ని ఆశలు పెంచుకున్నారు- ఎన్ని వలలు పన్ని వుంచారు. సొంత దగ్గరనుంచి దౌర్జన్యం ప్రయోగం చైనా తీసుకుపెళ్ళి తన సొంతం చేసుకుందామని ఒకడూ, తన అనుభవ తో నేర్పరితనంతో సీతని జనానికి ఆరాధ్య దేవతగా మార్చి ప్రజల మూర్ఖత్వాన్ని సొమ్ము చేసుకోవాలని ఒకడూ, సీత సంపాదించిన డబ్బు సహాయంతో సినిమాకవి అయిపోదామని ఒకడూ, సీతమీద జనానికి యేర్పడిన వెర్రి అభిమానాన్ని పిచ్చెనన్ని రకాలుగా వాడుకొని లాభాలు సంపాదించాలని వందలాది వ్యాపారులు - ఇందరిమధ్య పీతని సీతగా మార్చి, దానికి నాట్యం నేర్పి ప్రాణంలో ప్రాణంగా చూసుకునే చినబాబు, చినబాబు-చేతుల్లోనే కానీ నిదపోలేని సీతా, ఓ సీతా, సీతా, ఓసీతా, కోరస్ సీతా,ఓసీతా,!

(అరనిమిషంపాటు రకరకాల రంగులు మారుతున్న తెరమీద సీత బొమ్మ తెరమీద వెలుగు నిండింది. ఆరిపోయింది. ఒకరాత్రి గడిచినసూచన. తెల్లవారింది-రామచంద్రుడు ఫోనులో మాట్లాడుతున్నాడు.)

రాము : చెప్పానుగదండీ, సీతకి యువాణీ
బొంచెం కంతగా వుంటే దాక్టర్లు పరీక్ష
చేసి మందులిచ్చి వెళ్ళారు. ... ...
నుగేం షకజాలేగు రాసి హక్కీ ... ...
ప్రోగ్రాంలో పార్టిసిపేట్ చేయడానికి
రెండు మూడు రోజులు పడుతు దేమో..
జనం ఉత్తరాలు రాసి చంపేస్తున్నా
రంటారా, ఏమిటీ, ఢిల్లీనుంచి మీ డైరె
క్టర్ జనరల్ కూడా ప్రాణాలు తోడే
స్తున్నాడా? సారీ అండీ....అలాగే-
తప్పకుండా....రెండు రోజుల తరవాత
ఒకసారి రింగ్ చేయండి... అలాగే,
అలాగే, నమస్కారం.
(ఫోను పెట్టేశాడు. మళ్ళీ మరొకటి
మోగింది తీశాడు.)
హలో, ఎస్ ప్లీజ్, రామచెంద్రుడూ
హియర్, ఏమిటమ్మా, బొంబాయి
నుంచా! సిప్పీయ? సీతా, నా సీతా-
యివ్వమ్మా, త్వరగా యివ్వమ్మా.
హల్లో, ఆం ఆం రామచెంద్రజ్జీ—హాం
సాబ్, తోడాతోడా మాలుమ్ హైం
సాబ్, హాం హాం క్యూనహీం జరూర్
మిలేంగాం సాబ్. నెక్స్ట్ ఫిలింమే-అచ్ఛీ
బాత్ హై సాబ్, తీన్ మహినేకా కామ్-
పాంచ్....పాంచ్....క్యా కహా సాబ్-
పూరే పాంచ్ లాక్....వెహర్బానీ
సాబ్, ఆవూంగా సాబ్ కల్హీ ఆవూంగా
బంబయీ.
(ఆనందతో కేకలేస్తాడు)
సీతా, ఓసీతా, సీతా, నా సీతా, చిన
బాబూ, నా చినబాబూ, కవీ, సెక్రె
టరీ....రండి. రండోయ్ రండి. రండి.
(అందరూ వచ్చారు.)

చి.బా : ఏమిటంకుల్ హడావిడి?

సెక్ర : ఏమైంది సార్, మద్రాసుపార్టీ నాలుగు
లక్షల కొప్పుకున్నారా?

రామ : వెర్రి సెక్రటరీ వినవయ్యా—మద్రాసు
వాళ్ల మూడులక్షలు మూడుసార్లు సీత
చుట్టూ తిప్పి అవతల పారేయవయ్యా!
ఓ పాపురాయినుంచి ఒకుటుంతకు లిస్ట్ నసే
పెద్ద పార్టీ వచ్చిందయ్యా!

కవి : అయితే సినిమా తీయడానికి అంతా
సిద్ధమైపోయినట్లేనా?

రామ : అయిపోయినట్లే కవీ, అంతా అయి
పోయినట్టే, చినబాబూ, నా బంగారు
కొండా, నా వరాలమూటా, వెళ్ళు,
వెళ్ళి మన సీతని తీసుకురా...మనం
వెంటనే బొంబాయి బయలుదేరి వెళ్ళాలి
యింకా సేపట్లో. పదపద....

చి. బా. : ఇప్పుడే తీసుకొస్తానంకుల్.

రాము : సెక్రటరీ, అర్జంటుగా ఫోనుచేసి
బొంబాయి ఫ్లైటుకి రెండు సీట్లు బుక్
చేయి సీతా ఎంటర్ ప్రయిజస్‌నుంచని
చెప్పు. భూపతిరాజుకి రేపొచ్చి డబ్బు
తీసుకెళ్ళమని కబురుచెయ్యి. సీత
లోకల్ ప్రోగ్రాములన్నీ కేన్సిల్
చేసేయ్.

కవి : సిప్పీ అంతటివాడు సీతని ప్రధాన
పాత్రగా పెట్టి సినీమా తీస్తున్నప్పుడు
యింకా చిల్లరబేరాలెందుకులే-అయిదు
లక్షలు! ఒక పీత మూడునెలల సంపా
దన అయిదు లక్షలు.

రాము : అయిదు లక్షలు—అయిదు లక్షలు—
సీతా, సీతా-ఓ సీతా.
(సీతా ఓ సీతా కోరస్ వినిపిస్తుంది)
కోరస్ సాగుతుండగా అంకుల్ అని
చినబాబు పెట్టిన కేక బిగ్గరగా వినిపి
స్తుంది. అంతా నిశ్శబ్దమైపోతుంది.
"అంకుల్. సీత కనిపించడ లేదం
కుల్" అని మళ్ళీ చినబాబు పెద్దగా
అరుస్తాడు. అందరూ బొమ్మల్లా వుండి
పోతారు. మరుక్షణంలో రామ
చంద్రుడు....)

రాము : అబద్ధం. అంతా అబద్ధం సీత కనిపి
స్తుంది గాలి వెళ్ళే గాజు పెట్టెలో
వుంచిన సీత ఎక్కడికి వెళుతుంది?!
ఏమై పోతుంది.

(చినబాబు వెక్కి వెక్కి ఏడుస్తూ ఖాళీ గజ్జెపెట్టెతో వస్తాడు)

చి. బా. : అంకుల్, నా సీత, నా సీత కనిపించడంలేదంకుల్. (కొన్ని క్షణాల నిశ్శబ్దం తరవాత సీతా, ఓ సీతా అని అరుచుకొంటూ నలుగురూ రెండు ద్వారాలనుంచీ లోపలికి వెళతారు. సీతా, ఓ సీతా కోరస్‌తోపాటు "ఎక్కడున్నావు సీతా, ఎక్కడపోయావు సీతా" అని అరనిముష వినిపిస్తుంది రంగస్థలమంతా చీకటిగా వుండగా, సీత బొమ్మమీద మాత్రమే వెలుగు వుంటుంది. కోరస్ ఆగిపోయింది ముందు చినబాబు వెక్కిళ్ళ ధ్వనే యేడ్చుకుంటూ, అటూయిటూ, నేలమీదా వెతుక్కుంటూ వచ్చాడు. అతని చేతిలో వేణువుంది మరొకవైపునుంచి రామచంద్రుడొచ్చాడు. మనిషిలో జీవం లేదు.)

రామ : అంతా వెదికావా చినబాబూ?

చి. బా. : నాగదీ, మీగదీ, అంగుళం అంగుళం వెదికానంకుల్. సీత....సీత కనిపించలేదంకుల్.

రామ : కనిపించలేదా-మన సీత కనిపించలేదా బాబూ—, లేదు బాబూ, సీత వెళ్ళిపోలేదు చినబాబూ, నన్ను విడిచి వెళ్ళినా అది నిన్ను విడిచి వెళ్ళలేదు బాబూ. ఏదీ ఒక్కసారి నీ వేణువుమీద ఆ పాట అను. ఎక్కడవున్నా, సీత పరుగెత్తుకుంటూ వస్తుంది బాబూ....
(చినబాబు నాగిన్ ట్యూను వాయిస్తూ స్టేజీ అంతా తిరుగుతాడు. నీరసపడిపోతాడు. నిరుత్సాహపడతాడు. మోకాళ్ళమీద కూలబడతాడు)
(సెక్రటరీ, కవి వస్తారు లోపలనుంచి)

సెక్ర : స్నానాల గదులూ, పక్కనున్న ఆఫీసులూ కూడా వెదికాం సార్.

కవి : సీత కనిపించలేదు రామచంద్రుడు గారూ.

రామ : సీతా, నా సీతా....భూపతీ నీ కళ్ళు చల్లబడ్డాయా? నీ కోరిక తీరిందా.... వాటా యివ్వలేదని నా నాటక సమాజాన్ని నాశనం చేశావు, కష్టపడి కట్టుకున్న ఈ గూటినికూడా కూల్చివేశావా!
(భూపతి కంగారు కంగారుగా ప్రవేశించాడు)

భూ : ఏందయ్యా, రామచంద్రుడూ యేందయ్యా ఈ గోరం?

కవి : కుత్తుక కోసిన చేత్తోనే నెత్తురు తుడవడాని కొచ్చావా నాయనా?

భూ : సీత కనిపించడంలేదని యిని కంగారుపడి నేను పరుగెత్తుకొస్తే, నువ్వేందయ్యా కవిత్వం మాట్లాడతంటావూ! ఏందయ్యా సెక్రట్రీ, పోలీసు రిపోర్టియ్యక అట్ట నోరుతెరుసుకు సూత్తన్నావు-కానీకానీయ్-యిదేమైనా కోడిపిల్లంటనయ్యా, పొదిగితే మళ్ళీ పుట్ట దానికి.

(సీతా-సీతా-సీతా కోరస్ సాగుతుంది రంగస్థలమంతా చీకటయింది. పోలీసువార్లు సైరన్లు మోగిస్తూ తిరుగుతున్న శబ్దం. వివిధ పత్రికల గొంతులు యిలా వినిపిస్తాయి.)

ఆంధ్ర పత్రిక :
హైదరాబాదు, మే, 6. అపురూపమైన నట్య భంగిమలతో యావద్దేశాన్ని ఆకర్షించిన సీత అనే పేరుగల పీత గత రాత్రినుంచి కనిపించడంలేదు. దీనికోసం పోలీసులు గాలిస్తున్నారు.

ఆంధ్రజ్యోతి :
హైదరాబాదు, మే, 6 జలచరాల జాతిలో సాధారణంగా కనిపించని ప్రతిభతో సంగీతానికి ప్రతిస్పందిస్తూ అశేష కళాభిమానుల అభిమానాన్ని చూరగొన్న సీత అనే పెంపుడు పీత నిన్నటినుంచి అదృశ్యమై దేశంలో తీవ్రమైన కలవరం కలిగించింది.



రేడియో :

ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం: ఒక ముఖ్య ప్రకటన నాగిన్ సంగీతానికి నాట్యంచేయడమేగాక, ఇటీవలనే, చిత్రనిర్మాత సిప్పీ నిర్మించనున్న తదుపరి చిత్రంలో ఒక ప్రధాన పాత్రకి ఎన్నికైన సీత అనే పెంపుడు పిల్ల నిన్నటినుంచి కనిపించడంలేదు. సీత మీ చుట్టూనే ఎక్కడైనా వుండవుండవచ్చు. సీత మీకు కనిపిస్తే వెంటనే ఈకింది చిరునామాకు తెలియచేయవలసిందిగా కోరుతున్నారు. సీతగుర్తులు: ఎర్రని నాజూకైన శరీరం. అత్తరుస్నానానికి అలవాటుపడివుండడంచేత తీయని కమ్మని వాసన, కాళ్ళకి కాశ్మీరు మాజీ మహారాజు బహూకరించిన ఉంగరాలు. (ఫేడవుట్)

(తెరమీద డిమ్‌గా లైటు వుంటుంది. సెక్రటరీ, రామచంద్రుడూ, భూపతీ, కవీ తలా ఒక దిక్కున వుంటారు. ఫోను మోగుతుంది. సెక్రటరీ ఎత్తి తీస్తాడు.)

సెక్ర : హలో, సీతా ఎంటర్‌ప్రయిజెస్.

ఫోన్ : (ఫిల్టర్) నమస్కారమండీ - సీత ఆచూకీ యేమైనా తెలిసిందాండీ?

సెక్ర : లేదండీ ఇంకా. ప్రయత్నం చేస్తున్నాం.

ఫోన్ : "సీతాన్వేషణ సంఘం" అని విజయవాడలో ఒక సంఘం యేర్పాటు చేశామండీ, నిధులు సేకరిస్తున్నాం. సీతని వెతకడానికయ్యే ఖర్చులో ఎక్కువ భాగం మేమే భరించగలమనిపిస్తోందండీ! అడక్కుండానే ఒక్కపూటలో అయిదువేలు వచ్చాయి

సెక్ర : చాలా థ్యాంక్సండీ. నమస్కారం. (ఫోను పెట్టేశాడు. మళ్ళీ ఫోను తీశాడు.) హలో-హోమ్ మినిస్టర్ గారి పి. ఎ గారా! .... నమస్కారమండీ-ప్రత్యేక సహాయం యేమైనా కావాలేమో కనుక్కోమన్నారా మినిస్టరుగారు, వారి దయకి కృతజ్ఞతలు చెప్పండి. మా చేతనైంది మేము చేస్తున్నాం మీరూ ప్రయత్నంచేయండి సీత ఈ దేశసంపద ప్రతిష్ఠ, అది తెలుగువారి గౌరవం! (ఫోను పెట్టేశాడు రామచంద్రుడు దైన్యంగా చూశాడు. చినబాబు టేబుల్‌మీద నుంచి కాళ్ళు వేలాడేసి కుంగిపోయి కూర్చుని వున్నాడు. పోలీసుకార్ల సైరన్ మోతలు పెద్దగా, ఎక్కువగా వినిపిస్తున్నాయి సెర్చిలైట్ల వెలుగులు రంగస్థలాన్ని కాంతితో తడిపివేస్తున్నాయి. సీతా-ఓ సీతా కోంన్, నాన్ ట్యూను ఫ్లూటుమీదా, ఒకదాని తర్వాత ఒకటి దూరంగా వినిపిస్తున్నాయి. సీతా-ఓ సీతా కోంన్ డిసాల్వ్ అవుతుండగా మళ్ళీ ఫోను మోగింది. రామచంద్రుడు యాంత్రికంగా ఫోను తీశాడు)

ఫోను : (ఫిల్టర్) కుడ్ ఐ స్పీక్ టు మిస్టర్ రామచంద్రుడు ప్లీజ్-

రాము :-ఎవరు మాట్లాడుతున్నారు? - హూ ఇజ్ దట్ ప్లీజ్?

ఫోను : సిప్పీ ఫ్రమ్ బాంబే, స్పీకింగ్, డు యు హియర్ మి?....రామచంద్రుడు జీ హై (డిస్టర్‌బెన్స్) అభీతక్ వేసహీ ఆయేథే... రామచంద్రుడుజీ హై ..

రాము . లేడు, రామచంద్రుడు లేడు. వాడు నిన్నటితో వెళ్ళిపోయాడు. రామచంద్రుడి కథ సమాప్తమైపోయింది

(కవి పరిగెత్తుకుంటూ వచ్చాడు)

కవి . సీత దొరికింది. సీత దొరికింది!

రాము : ఏమంటున్నావ్ కవీ!

చి. బా. : నా సీత కనిపించిందా ?

కవి : ఔను. వనసు వుంచ బట్టలేక చినబాబు గదిలోకి వెళ్ళి మళ్ళీ వెది కాను-పరుపుకింద పడకొనివుంది.

భూ : తస్సదియ్యా, తాడు తెంపింది గదయ్యా (రామచంద్రదడు, చి. బా. ఖాళీ గాజు పెట్టె తీసుకుని లోపలికి పరిగెత్తారు. లోపలినుంచి, "సీతా, నా సీతా అని య్ద్దరూ ఆనందంతో వేసిన కేకలు వినిపిస్తాయి. అరనిముషంలో బయటికి వచ్చారు పెట్టెతో.

రామ : సెక్రెటరీ, సిప్పీగారికి ఫోన్‌చెయ్యి. పత్రికలలో, రేడియోలో ఆనౌన్స్ చేయించు-సీత కనిపించిందని (సెక్ర టరీ కదలడు. నిశ్చేష్టుడై నిలబడి వుంటాడు. రామచంద్రుడు పెట్టెని భద్రంగా టేబుల్‌మీద పెడతాడు.) సీతా, తల్లీ, నా లక్ష్మీ, నా అయిదు లక్షల లక్ష్మివమ్మా సీతా, ఓ సీతా (అయిదు లక్షలు, అయిదు లక్షలు అని పదిసార్లు వైబ్రేటింగ్ సౌండ్ విని వస్తుంది.)

చి. బా. . సీతా, నా బంగారు సీతా నేనేమై పోతాననుకున్నావే పిచ్చితల్లీ- (టేబుల్ మీంచి వేణువు తీసుకొని వాయిస్తాడు. సీత ఆడదు. మళ్ళీ ఆల పిస్తాడు. అది కదలదు)
అంకల్ సీత ఆడడంలేదేమి టంకుల్?

రామ : ఏమిటిబాబూ నువ్వనేది?

కవి : నిద్రమత్తు ఒదల్లేదేమో.

భూ : కాస్త లోకంలోకన్నా రానీ

సెక్ర : (మౌనం)

చి. బా : (మళ్ళీ వాయించాడు. ఫలితం లేక పోయింది.) ఏమైంది సీతా, నావేణువు నీకు నచ్చడంలేదా, నా పాట విని విని విసుగొచ్చిందా, నువ్వు ఎందు కాడడంలేదు సీతా?!

రామ : అదేరంగు, అదే సువాసన, కాళ్ళకి అవే బంగారు రింగులు, అదే సీత.

సెక్ర : కాదు సార్, సీత కాదు. ఇది మామూలు పీత.

రామ : అయిదు లక్షలు - ఇది నా అందు కాల సీత దాగా


చి. బా. : సీతా, సీతా (వెక్కివెక్కి ఏడుస్తు న్నాడు.)

సెక్ర : అవును సార్, పొరపాటున గాజు పెట్టెలోంచి కిందబడిన మన సీత మీరు విస్కీ తాగి తప్పటడుగులు వేస్తూ లోపలికి వెళ్ళినప్పుడు మీ బూటుకాలి కింద పడి చితికిపోయింది. ఈ సంగతి వెంటనే తెలిస్తే మీరు పిచ్చివాళ్ళయి పోతారనీ, చినబాబు మానసికంగా ఒంటరివాడయిపోతాడనీ భయపడి, నేనే మరొక పీతని మన సీతలాగా తయారుచేసి పెట్టెలో వుంచాను. ఈ రహస్యం మీకు తెలియకూడదనే సీత ఆరోగ్యం బాగాలేదని చెప్పాను అన్ని కార్యక్రమాలూ రద్దుచేశాను.

రామ : అవును, కార్యక్రమాలన్నీ రద్దయి పోయాయి చినబాబూ మన కార్య క్రమాలన్నీ రద్దయిపోయాయి కవి గారూ, మీ సినిమా పాటలూ రద్దయి పోయాయి. భూపతీ నీ బాకీకూడా తీరకుండానే రద్దయిపోతోంది నీ ఉద్యోగం, ఈ ఆఫీసూకూడా ఈ క్షణంనుంచి రద్దయిపోయింది సెక్ర టరీ....సీతా, నా సీతా....

చి బా : సీతా, నా సీతా.

(చినబాబు, రామచంద్రుడు డార్క్ లోకి వెళ్ళిపోయారు మిగిలినవారు వివిధ భంగిమలలో నిలబడిపోయి వున్నారు. "సీతా, ఓ సీతా కోరస్- నాగిన్ ట్యూన్, పోలీస్ సైరనూ, రేడియో ప్రకటనలూ - నా టిక లో



యింతకిముందు వచ్చిన సౌండ్స్ అన్నీ ఇంటర్ కట్స్‌తో వినబడుతుంటాయి కాసేపటికి రంగస్థలం అంతా చీకటై పోయి, ఫోర్ ఫ్రంట్‌లో మాత్రం మసక వెలుతురు వస్తుంది. నాగిన్ ట్యూను వినవస్తూ వుంటుంది. ఆర్. ఎఫ్ లో తొలిసారి కనిపించిన స్కూలు యూనిఫారంలోనే చిన్నబాబు మోకాళ్ళ మీద కూర్చుని సిగరెట్టు అట్టలతో చేసిన పెట్టె ముందు వేణువు వాయిస్తూ వుంటాడు రామచంద్రుడుకూడ తొలి దుస్తుల్లోనే తొలిసారివలెనే వంగి చూడ డానికి ప్రయత్నిస్తూ వుంటాడు. వాళ్ళిద్దరూ నిశ్చలనంగా వుండగా తెర పడుతుంది.

(నాగిన్ ట్యూను తెరపడిన తరువాత కూడా వినిపిస్తూనే వుంటుంది)

(తుది పలుకు : దాదాపు దశాబ్దం క్రితం కీ. శే. అనిసెట్టి సుబ్బారావు నాకొక కథ చెప్పారు. విని ఆలోచనలో పడ్డాను. మిస్. లూసిల్లె ఫ్లెచర్ అనే అమెరికన్ రచయిత్రి రాసిన చిన్నకథ అది. ఆ కథని ఆమె రెండో ప్రపంచ యుద్ధం ముమ్మరంగా సాగుతున్న రోజుల్లో రాసింది. అంటే సరిగ్గా నాలుగు దశాబ్దాల క్రితం! తరువాత దానిని రేడియోకి, ఆ తరువాత సినిమాకీ అనువుగా మలిచారు. ఆ కథలోని వ్యంగ్యవస్తువు నన్ను బాగా ఆకర్షించింది. ఆ క్లూతో ఒక నాటిక రాయాలని అనిసెట్టిగారు అనుకునేవారట! డబ్బింగ్ సినిమాల హడావుడిలో పడి ఆయన అది రాయలేకపోయినందుకు బాధపడేవారు. నేనాయనతో కలిసి పనిచేసిననాళ్ళు నన్ను పోరేవారు, రాయమని-ఆయన దగ్గర వుండగా నేనాపని చేయలేకపోయాను. ఇప్పుడైనా, రంగస్థల నటులూ, నా ప్రియమిత్రులూ వి.బి. శంకరరావు గారు నా గొంతుమీద కూచుని యిది రాయించారు సంవత్సరం క్రితం. లూసిల్లె ఫ్లెచర్‌నుంచి నేను తీసుకుంది కేవలం రేఖామాత్రమైన ఆలోచనే అయినా, ఆలోచనే రచనకి లోచనం కనుక లూసీకి నేను కృతజ్ఞుణ్ణి. -రచయిత)

మరో మొరావియా

కేప్పా

"నేనంటే నాకు చాలా అసహ్యంగా వుంది, సుశీ!"

"అదేమిటండీ! ప్రొద్దున్నేలేచి యిలా మొదలు పెట్టారు! రాత్రి బాగా నిద్రపోయారు కదా?...."

"నా పంచేంద్రియాలూ సజావుగా పని చేస్తున్నాయి సందేహం లేదు. ఇవాల్టి నుంచి నా మీద నా కున్న అసహ్యాన్ని డిక్లేర్ చేస్తున్నాను. అయితే ఒకటే సందేహం.... ఇలా ఆత్మాసహ్యం చేసుకుంటూ ఎలా బ్రతుకుతూ వుండటమా అని...."

"హాయిగా ఆదివారం వుదయం... చక్కగా తలంటు పోసుకుని—నేను చెయ్యబోయే గారెలు తినాలని లేదా మీకు? ఏమిటీ మాటలు?...."

"ఊఁహుఁ.. నువ్వు నన్ను సరిగా అర్థం చేసుకోవాల... నేను చాలా నీచుణ్ణి, నిన్ను పెళ్ళాడి నీ జీవితాన్ని వంటింటి పాలు చేసేశాను...."

"ఆడపుటక పుట్టాక—తప్పుతుందా...."

"అందునా నువ్విప్పుడు వొట్టి మనిషివి కూడా కాదు. గారెలంటే నా కుండే ఆశకీ, ఆదివారం దొరికే తీరుబాటుకూ ముడి పెట్టి—నీ చేత వంటింట్లో చాకిరీ చేయించి .. నేను హాయిగా విందారగించబోతున్నాను. ఇది దోపిడీ కాదా? నీ శ్రమశక్తిని నా స్వార్థానికి ఉపయోగించుకోవటం కాదా?...."

"రాత్రేదో పుస్తకం చదువుతున్నారు—రష్యా పుస్తకమేనా?...."

"కాదు ఇంగ్లండులో అచ్చయిన పుస్తకం. అందులో ఇటాలియన్ కథలున్నాయి రచయిత ఎవరో తెలుసా? అల్బర్టో మొరావియా! అవును, సరిగ్గా గుర్తొచ్చింది... అందులో ఒక కథ చదివాను. అప్పట్నుంచీ నన్ను నేను పరిపూర్ణంగా అసహ్యించుకోవటం ప్రారంభించాను, యస్, ఐ హేట్ మై సెల్ఫ్! నేనంటే నాకిప్పుడు చెప్పలేని రోత."

"అయ్యోరాత! నొద్దండీ రాత్రిపూట ఆ ఇంగ్లీషు పుస్తకాలు చదవకండీ అంటే వింటారా? ఇంగ్లీషు పుస్తకాలు చదివితే బుర్ర అనవసరంగా పాడవుతుందట! మా శాస్త్రి లెక్చరర్ చెప్పేవాడు. రాత్రి పడుకునేముందు రామాయణమో, భారతమో చదివారంటే ప్రొద్దున్నే ఇట్లాంటి వెర్రిమొర్రి అసహ్యాలు పుట్టుకురావు అంతగా ఇంగ్లీషువి చదవాలనుకుంటే—హోలీ—బైబిలు చదవుకోండి...."

"సుశీ! నీ అమాయకత్వంతో నా మీద నా అసహ్యాన్ని పరీక్ష అధికం చేస్తున్నావు! నాకు తెలిసి నా ఆలోచనా ధోరణి అతి సహజంగా వుంది...."


"ఏం సహజంగా వుంది? తీరి కూచుని ఆదివారం ప్రొద్దుట్నుంచి మిమ్మల్ని మీరు అసహ్యించుకోవటం ఎందుకు? సరే... ఏదైనా చెప్పండి చూద్దాం.."

"మంచితనం వాడికి ముద్దు తెస్తుంది. ఇన్నాళ్లూ లీలా మాత్రంగా నన్ను అసహ్యం ఇప్పుడు ప్రస్ఫుటంగా లేచి పడుతోంది అది ఇంకా కొంత పుట్టుకు రావటం లేదు. ఏ రకంగా చూసినా నేను హీనుణ్ణి, అల్పుణ్ణి...."

"ఎవరన్నారట"

"నేనే అంటున్నాను. చూడు—నేనేం బాగుంటాను? పీలగా వుంటాను, నల్లగా వుంటాను"

జ్యోతి కథల పోటీలో రెండవ బహుమతి పొందిన కథ!



"నలుపు నారాయణుడు మెచ్చు నన్నారు—"

"అందమా వులు మెచ్చరు గదా! చూడు. నా ముక్కు పొట్టిగా వుంటుంది నా కళ్లు లోతుగా పీక్కుపోయి వుంటాయి. నా నుదురు మరీ పెద్దగా, ఓ మైదానంలా వుంది. ఎక్కడా [illegible] ఒక్క వంకీ కూడా లేకుండా సుద్దసాఫీగా వున్నాయి.

రచయిత వివరాలు :

కేఎస్వీ

ఊరు . తిరుపతి

చదువు: ఎం.ఏ (ఇంగ్లీషు), ఎం.ఏ(తెలుగు)

ఇతర రచనలు : ఐదు నవలలు/యాభై కథలు
చాలా కవితలు.

ఫోటో : పంపించలేదు. "ఫోటో యెందుకు ? కథ చదవండి"
అంటున్నారు రచయిత.

ఈ జుత్తులో నువ్వు వేళ్ల జొనిపి నన్నెప్పుడైనా బుజ్జగించావా? నో! నిన్ను నేను తప్పు పట్టటం కాదు. నా జుట్టు అలాంటిది..."

"చాల్లే ఊరుకోండి..."

"అలా నవ్వకు. నేను సీరియస్‌గా చెబుతున్నాను. ఇక నా చెవులు! చాటల్లా వున్నాయి. చెంపలు అష్ట వంకర్లుగా ఎగుడూ దిగుడూ డల్‌గా వున్నాయి. నిజం చెప్పు - ఎప్పుడూ నేను నిన్ను ముద్దెట్టుకోవటమే గాని - నన్ను ముద్దెట్టుకోవాలని నీ కెప్పుడైనా అనిపించిందా? చెంపలేకాదు, నా పెదవులూ అలాగే వున్నాయి. చూడు - వొట్టి నీరసపు పెదవులు. సిగిరెట్లు తాగి మధ్యల్లో పొల్లి పోల్లు చీలిక ఏర్పడింది కూడా..."

"మీ వర్ణన్లు చాలు... ప్రొద్దుటే నా కవతల పుట్టమునిగే పనులున్నాయి...."

"చూశావా! నా ధోరణి నీకు విసుగు తెప్పిస్తోంది! అంటే ఏమిటి? నేను నీకు బోరు కొట్టించేస్తున్నానన్న మాట! వికారంగా వుండ టమే పరమ వికారంగా మాట్లాడతానన్న మాట!...."

"ఏంటండీ యిదీ! మీకు మీరు ఎందుకిలా

దైనా అన్నానా?...."

"వికారంగా వున్నానని అనకపోవటం వేరు.... పోనీ నీ అంతట నువ్వెప్పుడైనా నన్ను ముద్దు...."

ఛీ! ఆపండింక ... ఇందుకేనేంటి అస హ్యం!...."

"ఇంతే కాదు. ఇలా చూస్తుంటే యింకా సవాలక్ష కారణాలు తోస్తున్నాయి. అసలు నీ మీద నాకు ఆవగింజంతైనా ప్రేమలేదు. పెళ్ళి కాకముందు ప్రేమో ప్రేమో అంటూ నీ చుట్టూ తిరిగాను, గుర్తుందా? ఇప్పుడు - ఇటీవలి కాలంలో ఆ మాటైనా ఎత్తుతున్నానా?"

"పెళ్ళయితే ఎవరైనా అంతే!"

"కాదు. నేనట్టి నమ్మక ద్రోహిని.... బహుశా నీకు తెలీదనుకుంటాను. చాలాసార్లు నేను యితర స్త్రీల గురించి ఆలోచిస్తుంటాను. నీతో బాటు రోడ్లంట నడుస్తూ కూడా పరాయి చీరల మీద వోరగా దృష్టి సారిస్తుంటాను.... మళ్ళీ బైటపడను. పిరికివాణ్ణి, చెడ్డ పిరికి వాణ్ణి..."

"పోనీ! ఒకసారి ధైర్యం చెయ్యండి. ఎవ

తెన్ని పోనివ్వి ...[illegible] మీరు ఎవరితోనైనా స్వాతంత్ర్యమైన అమ్మాయిల్ని చూశాను, ప్రేమిస్తే" వికారంగా వున్నారనిపిస్తే ఎవరికైనా చెప్పండి..."

"ఊహుఁ... అలా చెయ్యాలనుంటుంది. కాని చెయ్యలేను. మానసికంగా నీ నుంచి వేరు పడిపోతున్నట్టే గదా! దాన్ని సహించలేను. అంతేగాదు, నాలో మరి చిరాకు తెప్పించే గుణం యింకొకటుంది పరాయి మగవాళ్ళెవరైనా నీ వంక చూస్తే మాత్రం సహించలేను. నీ శీలానికేదో గొప్ప ప్రమాదం జరిగిపోతున్నట్టు వొళ్ళంతా కంపరమెత్తిపోతుంది. ఎందుకలా నవ్వుతావ్?"

"ఏం లేదు లెండి... ముఖ్యంగా యిందుకేనేమో మీరు అసహ్యం పెంచుకుంటున్నారు.... పాపం..."

"నేను పరమ దుర్మార్గుణ్ణి.... నీ జాలికి అనర్హుణ్ణి.... ఐ హేట్ మై సెల్ఫ్!..."

"బాబోయ్-పాలు పొంగుతున్నాయి..."

o o o

"నిజానికి జీవితంలో నేను అనుకున్నవేవీ చెయ్యలేక పోయాను సుశీ! డాక్టరు కావాలనుకున్నాను—ఆఫీసు మేనేజరయ్యాను. నీకు రవ్వల నెక్లెస్ చేయించాలనుకున్నాను. చాతగాకుండాపోతోంది. మన హనీమూన్‌కి కాశ్మీర్ వెళ్ళాలనుకున్నామా? బెంగుళూరుతో సరిపెట్టాం. ఎప్పుడూ తెల్లబట్టలే వేసుకోవాలనీ, నీకు నెలకో కొత్త చీర కొనాలనీ, రోజూ రాత్రి పడుకోబోయే ముందు రేడియో న్యూసు వినాలనీ, సిగరెట్లు మానెయ్యాలనీ, నిన్ను వారానికో సినిమాకు తీసుకెళ్ళాలనీ.... ఇలా ఎన్నెన్ని అనుకుంటాను! చివరికేమీ చెయ్యను! వట్టి అసమర్థుణ్ణి...."

"అబ్బ! బోర్ చేశారు.... శెలవు పూట హాయిగా కాస్సేపు పడుకుని రిలాక్సవ్వండి.."

"అదీగాక, నాకు అహంభావం చాలా ఎక్కువ... నువ్వెప్పుడైనా గమనించావా? స్నేహితుల్తో గడిపేప్పుడు—నేనేదో ప్రత్యేక వ్యక్తినైనట్టు బిహేవ్ చేస్తుంటాను. నేను వాడే ప్రతిమాటకి అందరూ పగలబడి నవ్వాలని లోలోపల కోరుకుంటుంటాను.... నేను చాలా స్వార్థపరుణ్ణి, నా కిష్టమైన వాళ్ళతో స్నేహం పెంచుకుంటాను. వొద్దనుకున్న వాళ్ళతో పరిచయం తొలి దశలోనే తెంచేస్తాను. నేనెవరితోనూ ఎక్కువ కాలం స్నేహం చెయ్యలేను. బొమ్మలు, పెన్నులు మార్చినట్టు స్నేహితుల్ని మారుస్తుంటాను. స్నేహం విషయంలో మరో చెడ్డ గుణం కూడా ఒకటుంది నా దగ్గర. ఒకరి గురించి మరొకరి దగ్గర విమర్శగా మాట్లాడతాను అది ఒక్కసారి దూషించటం జరిగిపోతుంది. అసలు సంగతి ఎప్పటికో ఆ మనిషికి తెలుస్తుంది. అప్పుడిక ఆ మనిషి నన్ను శత్రువులా చూడటం ప్రారంభిస్తాడు. లోటు తెలియకుండా వుండటానికి నేను కొత్త స్నేహితుల్ని వెదుకుతాను. ఆకర్షించి స్నేహితుల్ని కూడగట్టుకుని, వాళ్ళను శత్రువులుగా చేసుకుని-వాళ్ళనూ క్షోభపెట్టి నేనూ క్షోభపడుతుంటానన్న మాట! ఎంత కఠిన హృదయుణ్ణి నేను!...."

"నయం! మామూలుగా మీది చాలా మెత్తని మనసని అందరూ అనుకుంటూ వుంటారే!.."

"కాదు. నేను చాలా నయ వంచకుణ్ణి!...."

"అబ్బ! ఆపండి బాబూ! పొద్దున్నుంచీ యిదే ధోరణి! మాట్లాడితే కాస్త తిన్నగా మాట్లాడండి! లేదా, కళ్ళు మూసుకు పడుకోండి!...."

"ఊహుఁ....నా అంతరాత్మ అసలు ఊరుకోవటం లేదు. నా దుర్మార్గానికి ప్రాయశ్చిత్తం ఏమిటో తెలియటం లేదు...సుశీ!... సరే! నీకు నిద్రవస్తున్నట్టుంది... తరువాత మాట్లాడుకుందాం..."

o o o

"సుశీ! మనకు పుట్టబోయేది బాబా? పాపా?..."

"ఏమో! బాబేననుకుంటాను..."

"ఎలా తెలుసు నీకు?"

"ఎలా తెలుస్తుంది? బాబే ననిపిస్తోంది! అంతే!...."

"నాకూ అలాగే అనిపిస్తోంది. అందుకే... ఒకవేళ బాబే అయితే వాడు నా లాగ వుంటాడా?...."

"బాబే పుట్టినా వాడు అచ్చు మీలాగే వుంటాడు. నాకెందుకో అలాగే అనిపిస్తోంది.

'అనిపిస్తోందా? నాకూ అలాగే అనిపిస్తోంది అందుకే.... నాకు భయమేస్తోంది..."

"భయమా? ఎందుకూ?...."

"అవును సుశీ! బాబు పుట్టడం అందునా నాలాగే పుట్టడం... ఆ ఊహే భరించలేక పోతున్నాను...."

"తిన్నగా మాట్లాడమని మధ్యాహ్నమే చెప్పానా మీకు? ఎవరైనా వింటే నవ్వి పోతారు....తొలిబిడ్డ మగబిడ్డే కావాలనీ వాడు తనలాగే వుండాలనీ లోకంలో ఏ తండ్రి అయినా కోరుకుంటాడే....మీరేమో...."

"ఆ ఊహను కూడా భరించలేను సుశీ! వొద్దు... నా పోలికలు మాత్రం బాబుకు రాకూడదు...."

"ఇవాళ ఏరీ ఎక్కువ సి రెట్లు కాలుస్తున్నారు... బాగా పైత్యం చేసినట్టుంది..."

"లేదు సుశీ! నా శరీరారోగ్యం బాగానే వుంది.

నా పోలికలతో పుట్టే పిల్లాడు నాకు టికి ఏ మాత్రమూ నచ్చడు. భయంతో, పిరికి తనంతో, తలకిమించిన ఆలోచనల్తో, ఏవేవో చెయ్యాలనుకునే వెర్రిమొర్రి సాహసాలతో... దిక్కు తోచకుండా గడిచిన నా బాల్యం గుర్తొస్తోంది సుశీ! పొట్టి ముక్కూ, నల్ల తోలూ, గుంతకళ్ళూ అని మన బాబును ఆట పట్టిస్తారు"

"మిమ్మల్ని చిన్నప్పుడలా ఆట పట్టించారా?..."

"సరిగా గుర్తులేదు. కాని, నా ఆకారాన్ని చూసి నా చుట్టూ ప్రపంచమంతా పరిహాసమాడుతున్నట్లు ...ఏదినా కూ తనం నుంచీ కూడా నా నమ్మకం..."

"మీ భ్రమ కావచ్చు...."

"నిక్కమైన భ్రమ సుశీ!... అదో నీడల మధ్య పెరగటం! అలా అనుమానాలమధ్య పెరిగి పెద్దవటం ఎంత కష్టమో తెలుసా? అదొక నిశ్శబ్దమైన హింస! నేను పడ్డాను - బాలు మన బాబుకి అక్కర్లేదు... నా పోలికలొద్దు—"

"పోలికలు వద్దంటే అవి పోతాయ? బాబును మనం మొదట్నుంచి జాగ్రత్తగా పెంచుకుందాం లెండి ...ఎటువంటి భయాలూ సంకోచాలూ కలక్కుండా. మనం ప్రతి చిన్న విషయంలోనూ వాడికి మానసిక స్థైర్యాన్ని కలగజేద్దాం...."

"లాభంలేదు సుశీ! పెంపకం సహజ గుణాన్ని పూర్తిగా మారుస్తుందంటే నేను నమ్మలేను... సైకాలజిస్టులు ఏవేవో కబుర్లు చెబుతారుగాని!....నా పోలికలో పుడితే బాబుకన్నీ నా బుద్ధులే వస్తాయి... వాడు నాలాగే పిరికిగా, అసమర్థుడిగా పెరుగుతాడు. పెద్దవాడైనా వాడు ఆ దుర్గుణాలను వదిలించుకోలేడు. నా లాగే స్నేహితుల్ని పోగు చేసుకుని వాళ్ళను కొద్ది రోజుల్లోనే శత్రువులుగా మార్చుకుంటాడు. ఎవర్నో ఒకర్ని ఆడపిల్లను చూస్తాడు, ప్రేమించానంటాడు. ఆ పిల్ల ఆ మాట నమ్మిందా, అంతే సంగతులు! పెళ్ళయితే చేసుకుంటాడేమోగాని. ఆ పైన ప్రేమించటం మానేస్తాడు. మొదట ప్రేయసి, తర్వాత విలాసవస్తువు, తర్వాత వంటమనిషి....వాడూ పెళ్ళాన్ని నేను నిన్ను చూస్తున్నట్టే చూసుకుంటాడు... అన్నిటికన్నా నాకు ఇష్టంలేనిది ... వాడూ నా లాగే సోమరిగా, మాట నిలకడ లేనివాడుగా, అనుమానపిశాచిగా, స్వార్థపరుడుగా, అహంకారిగా తయారవుతాడు.... అదుగో మళ్ళీ నవ్వుతావెందుకూ?...."


TRIVENI


BETEL NUT POWDER

PRIDE OF INDIA


CHOICE OF MILLIONS

TRADE MARK
REGD. NO. 169609









GOPAL NUT POWDER WORKS

Prop : DESU BABURAO

AUTHORISED MANUFACTURERS OF TRIVENI NUT POWDER

NIZAMPET — MACHILIPATNAM (A. P.)

Phone : 488

"పిచ్చిగాని... సరే.... పోనీ.... ఆడపిల్లే పుడితే... అది నాలాగే ఉంటే?..."

"ఇప్పుడంటున్నావు....కాని మొగపిల్లాడే నని నా నమ్మకం... మొదట నువ్వూ అలాగే అన్నావు....ఆడపిల్ల అయితే పరవాలేదు.... వాడయితే ఏం చెయ్యాలో పూర్తిగా తోచటం లేదు..."

"పోనీలెండి . .ఆడపిల్లేననుకుందాం..... ప్రస్తుతానికి..."

"ఊఁ....అలా సరిపెట్టుకుందామన్నా-వీలులేదు. ఆడపిల్ల అయితే-దానిమీద తండ్రి ప్రభావమే ఎక్కువగా ఉంటుంది ...ఫ్రాయిడ్ మొదలైన సైకో ఎనలిస్టులు ఎన్నెన్నో ప్రయోగాలద్వారా ఋజువు చేశారు. ఆడపిల్ల మీద నా ప్రభావం పడితే మరీ దారుణంగా వుంటుంది."

"అబ్బా! మీ ఆలోచనలతో నాకూ పిచ్చెక్కిస్తున్నారు! అసలింతకూ ఆ గొడవంతా ఎందుకూ? మీరే గుర్తు తెచ్చుకోండి... ఎందరో స్నేహితుల్ని మార్చారన్నారు కదా! ఎవరైనా మిమ్మల్ని అసహ్యించుకున్నవాళ్ళున్నారా?"

"లేరు-"

"ఉండరు. మీలాంటివాళ్ళు నూటికో కోటికో ఒకరుంటారు. నవ్వులాటలకి అనటం లేదుస్మండీ! మీకు మాత్రం తెలియదా? మిమ్మల్నందరూ ఇష్టపడతారు. మీ కంపెనీ, మీ కబుర్లు, మీ తోడూ కావాలని కోరుకుంటారు నేనలాగే కోరుకున్నాను. ఇప్పుడూ కోరుకుంటున్నాను....ఎప్పటికీ కోరుకుంటాను...ప్రపంచంలో అందరికీ మీరంటే ఇష్టం. నాకూ మీరంటేనే ఇష్టం...."

"పిటీ ఏమిటంటే-నేనంటే నాకే ఇష్టం లేదే!?-ఏం చెయ్యను?...."

"పొద్దున్నించీ ఆమాటే చెబుతున్నారు... అందుకు మీరు చెప్పిన కారణాలున్నాయే... అవసలు కారణాలే కావు....మామూలుగా ప్రతి మనిషిలోనూ ఉండే బలహీనతలే అవి... మీరు కాస్త సెన్సిటివ్ కాబట్టి మరింత ఎక్కువచేసి చూసుకున్నారు."

"నా సెన్సిటివ్‌నెస్ అన్నా నాకు పడదు. అదంతా వొట్టి బూటకమనిపిస్తుంది. ఎలా చెప్పను సుశీ! ఈ అసహ్యానికి కారణం ఖచ్చితంగా ఇదని చెప్పలేను రైల్లోనో, బస్సులోనో, రోడ్డుమీదో, థియేటర్లోనో, యథాలాపంగా ఎవర్నో చూస్తాం. అవసరంలేకున్నా సదరు ఆగంతకుడిమీద ఒక అభిప్రాయం ఏర్పడుతుంది. ఆ అభిప్రాయం ఏర్పడటంలో మన ప్రమేయం కూడా ఏమీ ఉండదు. నామీద నాకు ఏర్పడిన అసహ్యం-అలా ఏర్పడిందే!"

"ఏమిటో నాకు అర్థమవుతున్నట్టే ఉంది-కాని పూర్తిగా తెలియటం లేదు "

"నాకూ అలాగే ఉంటుంది. నా గురించి ఆలోచన రాకుండా ఆపుకోలేను. అంతా ఏదో దగాలాగా అనిపిస్తుంది నేను వేరు. నా శరీరం వేరు అనిపిస్తుంది అంతేకాదు-అసలు మొదట్నుంచి నేను వేరే ఎవర్నో అయినట్టూ, అలా ఉండక మరెవరోగా నటించేస్తూ, ఇతరుల్ని నమ్మించేస్తూ, మోసం చేస్తూ ఉన్నట్టూ అనిపిస్తుంది....ఈ లోకంగాని, నువ్వుగాని నన్నెందుకు అసహ్యించుకుని తరిమి తరిమి కొట్టట లేదా అనుకుంటాను..."

"అమ్మయ్యా! అయితే ఇప్పటికి తెలిసింది.. మీలో ఇద్దరు వ్యక్తులున్నారు... ఒకరు మోసంచేసే మనిషి. ఒకరు మోసపోయే మనిషి. ఆ మొదటి మనిషిమీద మీలోని రెండోమనిషి కోపం చేసుకుంటూ అసహ్యించుకుంటూ ఉంటాడు . కాని, లోకం ఇష్టపడేదీ నేను ఇష్టపడి ప్రేమించేదీ ఆ రెండోమనిషిని! ఏంటలా చూస్తారు?..."

"మొరావియా కథలో హీరోయిన్‌కూడా చివరికిలాగే అంది.."

"మనసున్న మగవాడు ప్రతివాడూ ఒక మొరావియా...అనుకోండి..."

"అదిగో-నాకు మనసుందన్నావా?-ఇక చూడు నా అహంభావం .."

"ఉండాలి..అదీ..అసహ్యకరమైన అందం . ఊఁహుఁ. .కాదు...అందమైన అసహ్యం. . ఏమంటారు?.."





మూర్తి, శేఖరం, భోజనాలయినాయి

మీరా శాంతమ్మగారికి అరుణకి వడ్డిస్తోంది

"నువ్వూ పెట్టుకో మీరా" అంది శాంతమ్మగారు.

ఉలిక్కి పడ్డట్టయింది మీరా. కాని మాట్లాడలేదు.

"పెట్టుకో మీరా! అమ్మాయి ఈ రోజు వెళ్ళిపోతుంది అది వచ్చినప్పటినుంచీ తనతో కలసి భోజనం చేయమని నిన్ను బతిమాలుతూనే వుంది. నువ్వు ఏదో ఒక సాకు చెప్తూనే వున్నావు"

"భోజనానికేం వుందండి!....మళ్ళీ వెంటనే వచ్చేస్తాను" నసుగుతున్నట్టుగా అంది.

"అదేం కుదరదు. నేను వెళ్ళేవరకూ నువ్వెళ్ళడానికి వీలులేదు" అంది అరుణ.

"తమలపాకులు ఇవ్వలేదేం అరుణా!" అంటూ శేఖరం అక్కడకొచ్చేడు.

"ఇదిగో! ఈనెలు తీస్తున్నా" అంది అరుణ.

వంట గదిలోకి వెళ్ళిన మీరా ఎంతసేపటికీ రాలేదు శాంతమ్మగారికి పెందరాలే చేసే అలవాటేమో-అల్లుడుండగా తను ముందు తినేయటం ఏమిటని అంత అంతవరకూ భోజనం చేయకుండా ఆగిపోయింది. దానికి సాయం అయిదారు రోజులుగా ఒంట్లో బాగుండక పోవటం-అరుణ ప్రయాణపు ఏర్పాట్లతో చాలా అలసిపోయింది. భోజనం చేసి కాస్సేపు నడుం వాల్చేగాని లాభం లేదనుకుంది.

"ఏం మీరా ఏం చేస్తున్నావు" పిల్చిందావిడ

మీరా నేతి గిన్నె తీసుకొచ్చి, "కూర్చోండి" అంది

"అదక్కడ పెట్టు. నువ్వూ కంచం తెచ్చుకో!" అంది శాంతమ్మగారు.

[illegible] లేదు [illegible] తే [illegible] మొ[illegible] [illegible] [illegible].

[illegible] శేఖరం [illegible] ఆకులు, [illegible] పోయాడు.

[illegible] అమ్మగారు ఏమీ [illegible] [illegible]!" [illegible]. "అమ్మా! ఆ [illegible] [illegible] మీదానే [illegible]

[illegible]మ్మగారు [illegible] మీ[illegible] [illegible]ది,

"[illegible]" అనుకున్నాడు శేఖరం మీ[illegible] మీ అతనికి చాలా కో[illegible] వస్తుంది

శేఖ[illegible] [illegible] చెప్ప[illegible] [illegible]ది.

"దాన్ని [illegible] చేయి [illegible]" అని. మీరా యిచ్చింది దాచి ఎక్కడో పెట్టడం [illegible]. [illegible] పెట్టాలను[illegible]ంది.

అం[illegible] మీరా [illegible] చెప్పేప్పుడు శేఖరం ఆ ఉంగరం తన దగ్గర [illegible] కొన్న ఉంగరం [illegible] అలా అన్నాడు. మళ్ళీ మీరా [illegible] ఉంగరం తీసేయటం [illegible] [illegible]మించుకున్నాడు. మళ్ళీ యిప్పుడు అరుణ [illegible] పెట్టటంతో చ[illegible] తెలేతుంది. శేఖరం తన గదిలోకి వచ్చి [illegible] కొన్న [illegible] తీసాడు మీరా [illegible] ఉంగరం మీద [illegible] చిన్నగా వుంది. [illegible] శేఖరం [illegible] మొదటే [illegible]. [illegible] పెదవుల మీద [illegible] [illegible]గారాలే! [illegible] ఇచ్చిన ఉంగరం పెట్ట[illegible] [illegible] [illegible]క వెళ్ళిపోయాడు.

[illegible] శేఖ[illegible] [illegible] [illegible] జేబులోంచి [illegible] అలా మీరా [illegible] వెనుకో[illegible] అతనికి [illegible]

[illegible] చూసి, "[illegible]. [illegible]!" అంది.

[illegible] [illegible] [illegible]లో గమనించలేదు.

"[illegible] మూర్తి"

"[illegible]! [illegible] గంటకి బయలుదేరు[illegible] [illegible]" [illegible]

శే[illegible] మూర్తి [illegible]

"[illegible]! [illegible] కూర్చో! [illegible] పిల్చేడు శేఖరం.

"[illegible]!" [illegible] అన్నాడు మూర్తి.

"[illegible], రా! [illegible]! [illegible]

[illegible] లాభం [illegible]"

"[illegible]!" [illegible], "[illegible] మూర్తీ!" అని పిలిచింది శాంతమ్మగారు.

మూర్తి [illegible]కి వచ్చేడు శేఖరం [illegible] మీద [illegible] వేసుకున్నాడు.

"[illegible]" [illegible].

"[illegible]" శేఖరం [illegible].

[illegible] శాంతమ్మగారు [illegible] చేతిలో పెట్టి [illegible] ఇచ్చేరు. రెండు [illegible] పాంట్-షర్ట్ బట్టలు ఇచ్చేరు. [illegible] కట్టుకోవని తెలిసినా [illegible] ఇవ్వకపోతే ఆవిడకి తృప్తిగా [illegible].






ఆరోగ్యంచిందే పళ్ళు, చిగుళ్ళకోసం
నమ్మకంగా వాడబడేది లవంగనూనె

కొత్త ఇదిగో

ప్రామిస్ పళ్ళ పొడి

అనాదిగా వాడబడుతున్న
లవంగనూనెతో కూర్చినది



కొత్తది. సాటిలేనిది. లవంగనూనె గలది
ప్రామిస్ పళ్ళపొడి

తర్వాత అరుణకి కూడా మీరాచేత చీరా అదీ ఇప్పించింది. ఇంట్లో ఎవరూ లేకపోతే అరుణనే తీసుకోమంటుంది, కాని తను ఇవ్వదు.

మూడు గంటలయినప్పటినుంచి తొందర చేయసాగాడు మూర్తి. సామాను కారులో పెట్టించేశాడు మీరా టీ చేసి అందరికీ ఇచ్చింది.

సామాను కారులో సర్దుతోంటే శాంతమ్మగారు దిగులుగా కూర్చుంది.

"మీరా ఉత్తరాలు రాస్తాపుగా! రాస్తానని మాటియ్యి" అని చెయ్యి చాపింది అరుణ.

మూర్తి శాంతమ్మగారితో "వస్తానండీ" అని చెప్పి శేఖరంతో అన్నాడు. "అంత వరకూ వస్తావా?..."

శేఖరం డ్రైవరు పక్కన కూర్చున్నాడు.

కారు కదిలింది. "అమ్మా! మీరా, వస్తా" అరుణ చెప్పింది

"మంచిదమ్మా! జాగ్రత్త.. ..." శాంతమ్మగారు అంది.

మర్నాడు మీరా చాలా ఆలస్యంగా వచ్చింది. ఆ దతో ఎలా చెప్పి మానేయాలో మీరాకి అర్థం కావటంలేదు ఇలా ఈ రోజూ రేపూ చాలా ఆలస్యంగా వచ్చి, తల్లికి బాగా లేదని తొందరగా వెళ్ళిపోయి-ఇంక రాలేనని మృదువుగా-మర్యాదగానే ఆవిడ దగ్గర శలవు తీసుకోవాలనకుంది. అందుకే తొమ్మిది అవుతోంటే నెమ్మదిగా వచ్చింది

"ఇదేంటండీ! ఈయేల ఇంత ఆలీసంగా వచ్చేరూ" సాగదీసుకుంటూ అడిగింది అప్పి. అది సాగదీసుకుంటూ మాట్లాడినప్పుడల్లా మీరాకి నవ్వొస్తుంది. దానికేం సమాధానం చెప్ప కుండా లోపలికెళ్ళబోయింది.

"అమ్మగారు ఈ ఏల లెగనేదండీ! రాత్రికూడా లెగనేదండి. అమ్మగారు రాత్రి బోజనం చేయనేదండి."

"ఆదేం?" వెనక్కి తిరుగుతూ అడిగింది.

"అమ్మగారికి పాణం బాగనేదండి. అమ్మగారు ఏం తాగనేదండి బేగెల్లి ఏదోటి య్యండి."

మీరా తిన్నగా ఆ వగదిలోకి వచ్చింది. ఆవిడ నీరసంగా పడుకునుంది మీరాకి అర్థ మయింది. మీరా ప్రాణం ఉసూరుమంది. ఓనేదో ఆలోచించుకుని వస్తే......

"ఏమ్మా, పడుకున్నారు" మామూలుగా అడిగింది.

ఆవిడ నీరసంగా నవ్వింది, మామూలే అన్నట్లు. అసలే అయిదారు రోజులుగా ఆవిడకి ఒంట్లో బాగుండలేదు. దానికి సాయం అరుణ ప్రయాణ సన్నాహాలకి బాగా తిరగటంతో ఈ మధ్య కాస్త ఆరోగ్యంగా తిరుగుతున్నావిడ పరిస్థితి యథాస్థితికి వచ్చింది.

"హార్లిక్స్ కలిపి తీసుకొస్తాను" అని వంటగదికేసి వచ్చింది,

గుమ్మం వరకూ వచ్చిన మీరా ఠక్కున ఆగిపోయింది.

శేఖరం హార్లిక్స్ కలుపుతున్నాడు. స్టవ్ మీద పాలు వున్నాయి.

మీరాని చూసి కూడా అతను తప్పుకోలేదు.

మీరా ఒకడుగు లోపలకేసి "నేను చేస్తాను" అంది.

శేఖరం ఓ సారి మీరా కేసి చూసి మళ్ళా హార్లిక్స్ కరగబోయటంలో నిమగ్నుడయ్యాడు.

మీరా మరో అడుగు ముందుకివేసి, "మీరు లేవండి-నేను చేస్తాను" అంది.

"ఆ కాఫీ నాకు-నాకు చేయలంటే నీకు ఇబ్బందేమో! ఇది తీసికెళ్ళి అమ్మకియ్యి-కాఫీ నేను కలుపుకుంటాను." అన్నాడు. అతనికి రెండు రోజులనించీ మీరా మీద చాలా కోపంగా వుంది.

మీరాకి అతనో మాటలు పెంచుకోవటం ఇష్టంలేదు. [illegible] చేతో కప్పు అందుకుంది. మీరా కప్పు ప్లేటు దగ్గర పెట్టుకుంటేగాని [illegible] తనూ పెట్టుకోలే[illegible] [illegible] స్నానం చేసి అతను [illegible] కెళ్ళిపోయాడు

మీరా ఇంటికెళ్ళబోతు చే శేఖ[illegible] వచ్చి[illegible]. అతను [illegible], అదివరం [illegible] కాంతమ్మగారికి [illegible] [illegible] తనకి పెట్టినం [illegible] బాగా ఇష్ట[illegible] [illegible]. "[illegible] [illegible]" అనేవా[illegible] [illegible] [illegible]" [illegible] అన్నాడు. కావాలనిసనేమిటో అడిగి నేనుడుక్కు [illegible].

మీరా మొదట మర్యాదకోసం—కాంతమ్మగారు పిలిచారా [illegible] కలిపి [illegible] వచ్చిందనికి [illegible] పెట్టడానికి వచ్చింది. ఉతనలాగా "వద్దు" అంటాడని తెలుసు [illegible] అన [illegible] వేసేటకి ఆశ్చర్యపడింది. అప్పుడే ఒకటిన్నర అయింది.

కాంతమ్మగారి దగ్గరికొచ్చి "నేను వెళుతున్నానండీ!" అంది.

"[illegible] పొద్దుపోయింది ఉండిపోమ్మ[illegible]" అందామె.

"తొందరగా వచ్చేస్తానండీ" అని వచ్చేసింది, మీరాకి [illegible] [illegible] సాగింది, ఆ రోజే మొ[illegible] [illegible] [illegible] [illegible]! ఆ [illegible] చెప్పిందే మాట పెగలుమ [illegible] తనంత [illegible] [illegible] [illegible] కోపం వచ్చింది.

మీరాకి అది వరకు ఉన్నంత ధైర్యంగా [illegible] [illegible]. ఆ రోజు [illegible] [illegible] తర్వాత [illegible] [illegible] [illegible] పాటు వున్న ధైర్యం కాస్తా పోయేట్టుంది అనిపించసాగింది

* * * *

రెండు రోజుల తర్వాత...

ఉదయం పనిమని [illegible] కావస్తోంది

అంతవరకూ పనిమనిషితో [illegible] పెట్టుకుని, "[illegible] [illegible] [illegible]! అసలు [illegible] మాట [illegible] తప్పు" అని చంద్రమ్మగారు [illegible] [illegible] [illegible] తోనే [illegible] [illegible] [illegible]... ఆ [illegible] [illegible] [illegible] [illegible] అంత [illegible] [illegible] [illegible] [illegible].

"ఏమిటి [illegible]...." అంటా చంద్రమ్మగారు ఏదో అనబోయి [illegible] [illegible] చూసి ఆపేసింది

"అక్కయ్యా! గుర్తుపట్టావా? మన సరోజి!" అని [illegible] తిరిగి "[illegible] అక్కడే ఉండిపోయావేం?" అంటూ వాకిట్లోకి [illegible] [illegible].

శాస్త్రి [illegible] [illegible] [illegible], [illegible], [illegible] [illegible] [illegible] [illegible]

"[illegible] [illegible] సరోజినిదేం [illegible]..

చంద్రమ్మగారు [illegible] [illegible] "మీ [illegible] [illegible]!" [illegible] [illegible] [illegible] [illegible] ఎంతొచ్చినా [illegible] [illegible] [illegible] [illegible] మాటని—[illegible] [illegible] చూసి [illegible] [illegible]. "[illegible]!... ఇన్నాళ్ళకి అత్తయ్య జ్ఞాపకానికొచ్చిందా!" [illegible] [illegible].

[illegible]కోపసినేం, చంద్రమ్మగారి [illegible] [illegible], [illegible] [illegible] [illegible] పరామర్శించాలి అని అనుకోలే[illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. "ఏమిటో అత్తయ్యా! ఎప్పటికప్పుడే [illegible]నుకోవటం [illegible]."

రమణమ్మ అందరినీ పలకరించి కాళ్ళకి నీళ్ళిచ్చింది.

"ఇది నీ కూతురా? ఎంతయింది! నేను చూసినప్పుడు ఇంత పిల్ల. చదువుకొంటోందా?" అని అడిగింది చంద్రమ్మగారు.

"మానేసింది." గిరిజని చూసి, "మీ అమ్మాయి కదూ!" అని అడిగింది.

"అవునమ్మా!" మళ్ళీ దీర్ఘశ్వాస విడిచింది చంద్రమ్మగారు.

వాళ్ళతో కబుర్లు చెప్తూ వంటచేసింది చంద్రమ్మగారు.

శాస్త్రిగారు బావిని ఆపూట ఇ ట్లో వుండిపొమ్మన్నారు. రమణమ్మ తెగ హడావిడి పడిపోతోంది. వాళ్ల గొప్పవాళ్ళు. వాళ్ళకేం చేస్తే నచ్చుతుందో, ఏం నచ్చదోనని.

జ్యోతి వాళ్ళని ఏంత మనుషుల్ని చూసినట్టు చూడసాగింది. జ్ఞానం వచ్చేక పల్లెటూరు రాలేదు. గిరిజ జ్యోతిని పలకరించాలంటేనే భయపడుతోంది.

○ ○ ○ ○ ○ ○

మధ్యాహ్నం మూడు గంటలయింది-

శాంతమ్మగారు ఆ పూట కాస్త తిరుగుతోంది.

శాంతమ్మగారు హాల్లోకి వచ్చి కూర్చుంది. మీరా ఆవిడకి హార్లిక్స్ కలిపి యిచ్చింది.

"మీరా! నువ్వు పుస్తకం చదివి వినిపించి చాలా రోజులయింది" అంది శాంతమ్మగారు. ఆవిడకి తను రావటానికి వుండదని, తల్లికిష్టంలేదని చెప్పాలని పొద్దుటి నుంచి ఎలా ఎలా చెప్పాలో ఆలోచించుకుంది హార్లిక్స్ యిచ్చి యిప్పుడు చెబ్దామనుకుంది.

ఆవిడ అది అందుకు టూకే పుస్తకం చదవమంది. "ఇంక ఎలాగూ మానేస్తాగా ఓ పావుగంట చదివి వినిపించి అప్పుడు చెప్పేసరి" అనుకుంది. వెళ్ళి పుస్తకం తీసుకువచ్చి కూర్చుని పేజీలు తిప్పుతోంటే శేఖరం వచ్చాడు. తల్లికి ఒంటో బాగుండక పోవటంతో మధ్యాహ్నం ఇంటికి వస్తున్నాడు. రెండు గంటలు దాటి పోవటంతో శేఖరం రాడు అనుకున్నారు మీరా, శాంతమ్మగారు.

అతను బూట్లు విప్పుకుంటూ "మం నీళ్ళు కావాలమ్మా" అన్నాడు.

శాంతమ్మగారు నీళ్ళు తెమ్మని మీరాని పిలిచింది. మీరా మంచినీళ్ళు తీసుకొచ్చి అక్కడ పెట్టింది

అతను ఖాళీగ్లాసు కింద పెట్టేస్తూ "నేను మళ్ళా ఓ గంటలో వెళ్ళిపోతాను. ఇప్పుడు భోజనం చేయలేను" అన్నాడు.

గుమ్మం వరకూ వెళ్ళిన మీరా ఆవిడేం పురమాయిస్తుందోనని ఆగి ఆవిడకేసిచూసింది. "ఏవయినా సరే. ఈ రోజు ఆవిడతో చెప్పేయాలి" దృఢంగా అనుకుంది.

"అదేంరా" అని, "ఏం చేయమంటావు" అని అడిగింది.

"ఏదో ఒకటి నాలుగు గంటలకల్లా వెళ్ళిపోతాను" కుర్చీలో వెనక్కి వాలుతూ అన్నాడు.

శాంతమ్మగారు మీరాతో పూరీలు చేయమని చెప్పింది. మీరా లోపలి కెళ్ళిపోయింది.

తల్లీ కొడుకూ మాట్లాడుకొంటూ కూర్చున్నారు.

అప్పి పరుగున వచ్చి, "అమ్మగారూ! కారులో ఎవరో వచ్చేరండీ" అని చెప్పింది.

ఎవరా అని శేఖరం లేచి వెళ్ళాడు. శాంతమ్మగారూ వెనకాలే వెళ్ళింది.

(సశేషం)

21 లక్షల క్రొత్త వ్యక్తులు గత సంవత్సరం డెట్ బిళ్లను వాడారు

దీనికి ఒక ప్రబల కారణం వుంది– డెట్ యొక్క ఉజ్వలమైన ఉతుకు

ఇప్పుడు ముందుకంటే ఎంతో ఎక్కువ మంది డెట్ బిళ్ల యొక్క ఉజ్వలమైన ఉతుకును ఇష్టపడుతున్నారు, వారంటారు; ఇది మిరమిట్లు తెలుపును, ఎంతో ఎక్కువ పొదుపును ఇస్తుంది.

ఉత్తమమైన డిటర్జెంట్ బిళ్లల వృద్ధి	
	క్రొత్త గ్రాహకులు
డెట్ బిళ్ల	21,00,000
రెండవ ఉత్తమ బిళ్ల	14,00,000
మొత్తము 49,00,000 క్రొత్త గ్రాహకులు	
మూలం రిటైల్ స్టోర్ ఆడిట్ రిపోర్ట్: జనవరి-డిసెంబర్, 1979 వాడకపు ఆధారం 1 బిళ్ల, ప్రతి నెల, ప్రతి వ్యక్తి.	

21,00,000 క్రొత్త వ్యక్తులు డెట్ బిళ్లను వాడడం మొదలెట్టారు.
మరి మీరు ?



డెట్ బిళ్ల

వాడండి
తెలుపును పొందండి

Shilpi-DM-14A/80 Tel

చంద్రం పడక గదిలోకి వచ్చి. క్రింద చాపపై పడుకున్న సరితను చూచి ముఖం చిట్లించాడు బయట యెంతో హాయిగా ఉంది వాతావరణం. వసంత ఋతువు ఆగమనం తెలుపుతూ కోయిలలు కూస్తున్నాయి ఒక పక్క, మరో వంక శరీరానికి చెప్పలేనిహాయి కల్గుతుంటే గదిలో అడుగుపెట్టాడు.

"సరూ....ఏయ్! అలకా?

జవాబుగా వెక్కిళ్ల వినిపించాయి.

అతను ఒక్క క్షణం ఆలోచించాడు. తనంటే నిజంగా సరితకు అభిమానంలేదా? ఏమో, తనిద్దరు బిడ్డల తండ్రి. కన్యగా ఆమె యెన్ని కలలు కన్నదో!

అతని మనసంతా అదో మాదిరిగా మారిపోయింది. తన ఆవేదన అర్థం చేసుకునే వారేరి? అనసూయతో తన వివాహం అయితే అయిందిగాని, ఆమెతో తాను గడిపిన రోజులు వేళ్ళమీద లెక్కపెట్టవచ్చు. వివాహం అయిన మూడు సంవత్సరాలలో ఇద్దరు బిడ్డలు కల్గారు. అనసూయ అంతిమ శ్వాస పీల్చింది. గాఢంగా నిట్టూర్చాడు.

"సరూ! ఏమయింది?" మెల్లగా ఓదార్పుగా అడిగాడు సరితను. దగ్గరగా వెళ్ళి ఆమె ప్రక్కన కూర్చున్నాడు.

"ఏం లేదు. ఏం లేదండీ." అన్నది కళ్ళు ఒత్తుకుని.

"కన్నీరు పెడుతూనే ఏం లేదు అంటే, నమ్ముతాననే...." అన్నాడు.

ఆమె ఏదో అనబోయి కిటికీ వైపు భయంగా చూచింది.

ఒక్క నిముషం అర్థంకానట్టు చూచి లేచాడు. కిటికీ వేయబోయాడు కిటికి దగ్గర నిలబడిన శాల్తీ కదిలినట్టు అయింది. యెవరయి ఉంటారు? అతనికి ఊహించటానికికూడా అవకాశం దొరకలేదు కిటికీ వేసాడు,

"ఏమండీ, క్రిందే బావుంది." అన్నది దుప్పటి పరిచి, రెండు దిండ్లు వేసి, అతనొచ్చి ఆమె ప్రక్కన ఒరిగాడు. అతని చుట్టూ పడిన చేయి ఎర్రని మట్టిగాజులతో అందంగా కన్పించింది.

"బంగారు గాజులు ఏవీ?" అన్నాడు.

"నాకు బంగారమంటే ఇష్టం లేదు. అయినా నా అలంకారాల గురించి మీకెందుకు? మీరు పైజామా వేసినా, ప్యాంటు వేసినా అడిగానా?" అన్నది చిన్నగా నవ్వుతూ.

"పిట్ట కూతకొచ్చిందే..."

"కాబట్టే మీ ప్రక్కనుంది" అన్నది.

అతను ఆవేశంగా దగ్గరకు లాక్కున్నాడు.

ఉదయం నాల్గుగంటలకే లేచి వెళ్తున్న సరితను చూచి అతను చికాకు పడ్డాడు. ఈ ఇంట్లో తనకే స్థానం ఉందో సరితకు తెలియదు అనుకున్నాడు. అత్తతో చెప్పాలి. తను చెప్పటం ఏమిటి? అత్తకు చూచాయగా ఈ విషయం తెలిస్తే తనే మందలిస్తుంది అను

ఓ తల్లి కథ

మాదిరెడ్డి సులోచన



కున్నాడు. అతను లేచి వచ్చేసరికి సరిత గిన్నెలు తొలుస్తుంది.

"అప్పుడే లేచారా?" నవ్వుతూ చేతులు కడుక్కుంది.

"ఇదిగో కాఫీ నాయనా! ఏమిటమ్మా సరితా, అన్ని పనులకన్నా అల్లుడి పని ముఖ్యం అన్నానా" మందలించి తనే కాఫీ ఇచ్చింది లక్ష్మీనర్సమ్మ. సరిత తల వంచుకుంది.

కాఫీ త్రాగుతూ కళ్లు చికిలించాడు చంద్రం. సరిత గిన్నెలు సర్ది వంటకు ఉపక్రమించింది.

"వంటావిడకు ఏదో రోగమట. నీకెందుకమ్మా సరితా వెళ్ళి అబ్బాయిపని చూడు" అన్నది పెద్దావిడ.

"అలాగే. వంట మీరేం చేస్తారు..." అంటూ అక్కడే ఉండిపోయింది.

చంద్రం గదిలోకి వచ్చి, తన పనులు చేసుకుంటూ ఏ చిన్న శబ్దం అయినా సరితే అని చూస్తున్నాడు. ఒకసారి బయటికి తొంగి చూచాడు.

సరిత పిల్లలకు స్నానాలు చేయిస్తూంది.

"సరితా నా బట్టలు..." అరిచాడు. పిచ్చి రాకపోతే పసిపిల్ల వృదిగా అనుకున్నాడు.

అయిదు నిమిషాల తర్వాత పమిటకు చేతులు తుడుచుకుంటూ వచ్చి బట్టలు తీసి పెట్టింది. మెడలో పసుపుతాడు, చెవులకు తన పుట్టింటినుండి తెచ్చుకున్న రింగులు తప్ప ఏం లేవు

"ఏమండీ...." అతని తలకు నూనె రాస్తూ పిలిచింది.

"చెప్పండి" అన్నాడు ఇటు తిరిగి, ఆమె నడుము చుట్టూ చేతులు వేసి. సరితంటే అతనికి విపరీతమైన అభిమానం, ఆరాధన.

"ఈరోజు జీతాలు కదూ! నాకు తేలికగా వుండేవి, నలభై, యాభై లోపున రెండు నూలు చీరలు తెచ్చి పెట్టండి" అన్నది.

"అదేం, బీరువానిండా ఉన్నాయిగా" అన్నాడు.

"అవన్నీ కంచి, గద్వాల, బెర్లిన్, టెరీన్ చీరలు ఖరీదు అయినవి నాకంతగా నచ్చవండి" అన్నది.

అప్పుడు భార్యను పరీక్షగా చూచాడు. మామూలు నేతచీర అతి సాధారణమయింది కట్టుకుంది. తను లక్షాధికారి. అతను తల పంకించాడు. అవన్నీ అనసూయ చీరలని అభిమాన పడుతుందేమో. అంతే అయివుంటుంది. ఏం ఆడవారు! అనుకున్నాడు.

ఆ సాయంత్రం మూడు నాల్గు చీరలు తీసుకువచ్చాడు.

రాత్రి భోజనాలు వడ్డిస్తూ లక్ష్మీనరసమ్మ నిట్టూర్చింది.

"బొత్తిగా ఈ గతిలేని పిల్లను తెచ్చి నీ గొంతుకోసానేమో బాబూ. పని తప్ప మరో ధ్యాసలేదు." అన్నది.

చంద్రం మనసు చివుక్కుమంది. చేతులు కడుక్కుని, కిటికీలోనుండి బయటికి చూచాడు. సరిత పప్పురుబ్బుతూంది! అత్తయ్యన్నట్టు ఆ పిండి రుబ్బటం ఏమిటి? రెండు మిక్సర్లున్నాయి ఇంట్లో. చంద్రం అశాంతిగా నడవసాగేడు, సరిత పని తీర్చుకుని వచ్చే వరకు తనకు నిద్ర ఆగదు. ఆ విషయం చెబితే జాలిగా చూస్తుంది. అందుకే కయ్యమయినా, వియ్యమయినా సమంగా ఉండాలంటారేమో.

రానురాను చంద్రానికి భార్యపట్ల నిరసన పెరగసాగింది. "ఏమిటో నాయనా నీకు తగిన పిల్లకాదు". అని లక్ష్మీనర్సమ్మ అనటంతో అతనికి మరింత నీరసం వస్తుంది. భార్యాభర్తల మధ్య మాటలు అరుదయిపోయాయి.

లక్ష్మీనర్సమ్మ నారాయణరావులకు అపురూపంగా పుట్టిన కూతురు అనసూయ. అనసూయా కాంప్లెక్స్ అని పెద్ద షాపింగ్ సెంటర్ నిర్మించాడు నారాయణరావు. అప్పుడే అతని బావగారు పోవటం, పెద్ద కుటుంబంతో అక్క బాధపడుతుంటే ఆఖరు కొడుకు చంద్రశేఖరాన్ని తీసుకు వచ్చి, కొడుకులా పెంచాడు, లక్ష్మీనర్సమ్మ కూడా అనసూయ కంటే అల్లుడే మిన్న అన్నట్లు చూచింది. ఆమెకు తెలుసు అల్లుడిని ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా, తన ప్రియమైన కూతురు అత్తగారింటికి వెళ్ళాలి. అందుకే చంద్రశేఖరాన్ని అభిమానంగా చూచేవారు. అత్తమామల ఆదరణ, అనసూయ అభిమానం అరడజను ఇల్లరికం అన్న ఆలోచనకే

లక్ష్మీ జనరల్ స్టోర్సు

గవర్నరుపేట విజయవాడ 2



గ్యారంటీ వెండి జరీ
కంచి
ఆరణి
ధర్మవరం
ట్విస్టెడ్ జరీ
బెంగుళూరు
బెనారస్
పట్టుచీరలకు
టెరీన్ సూటింగులు
షర్టింగులకు







తావు యివ్వనివ్వలేదు.

అనసూయతో వివాహం అయిన కొద్ది రోజులకే హార్ట్ అటాక్ తో నారాయణ మూర్తి పోయాడు.

అయిదారు వేల అద్దెలు వస్తాయి. అతను బ్యాంకులో ఉద్యోగం చేసాడు. వెయ్యి రూపాయలకు పైనే అతనికి వస్తాయి. కాని అనసూయ ఆరోగ్యం అతి సున్నితం అని గ్రహించటానికి అట్టే కాలం పట్టలేదు. బెంగుళూరు హనీమూన్ కు వెళ్లి గడిపిన వైవాహిక జీవితమే. వేపిళ్లు, బెడ్ రెస్ట్, పురుడు, బలహీనతలంటూ గడిచింది. మొదట కొడుకు పుట్టాడు. తాత పేరు కలిసి వచ్చేలా సత్యనారాయణ అని పెట్టారు. సతీష్ అని పిలుస్తారు.

సతీష్ కు మూడో నెల వచ్చాక, అనసూయ కాస హుషారుగా తిరిగింది. మూడు నాళ్ళ సుఖమే. 'నాల్గ్ కాకి' అన్నట్టు ఆమె మళ్ళీ మామూలే. అసలు దాంపత్య జీవితం అంటే తెలియకపోతే వేరే విషయం. కాని యీ మూన్నాళ్ళ ముచ్చట ఏమిటో అర్థం కాలేదు. అప్పుడే చంద్రం స్నేహితుడు పెళ్ళి చూపులకు లాక్కు వెళ్ళాడు. పెళ్ళి కూతురు ఇద్దరికి కాఫీ, బిస్కట్లు యిచ్చింది. సరదాగా, అందంగా ఉన్న ఆ అమ్మాయి చంద్రం హృదయంలో చెరగని ముద్ర వేసింది.

కొందరిని చూడగానే చూపులు హత్తుకుపోతాయి. కాస్సేపు మాట్లాడి, అభిప్రాయం చెబుతామని వచ్చారు. ఆ అమ్మాయే సరిత. స్నేహితుడకి పెళ్ళికూతురు నచ్చిందిగాని కట్నం నచ్చలేదు. నిట్టూర్చాడు చంద్రం.

మళ్ళీ కొడుకే పుట్టాడు. అనసూయ పోయింది. పిల్లలను చూసుకోవటం చాలా కష్టం అయింది. భవానిని పెట్టుకున్నారు. సంవత్సరం గడిచింది. ఒకరోజు లక్ష్మీనర్సమ్మ చంద్రశేఖరం దగ్గరకు వచ్చింది.

"చంద్రం! మనకు ప్రాప్తం లేదు కాబట్టే అనసూయ పోయింది. దాంతో పాటు పోతామా! నీ వయసు అయినా ఏం ముదిరిపోయిందని, ఈ పిల్లలను చూసుకోవటానికయినా ఓ స్త్రీ కావాలి నాయనా. నువ్వు మళ్ళీ పెళ్ళి చేసుకో" అన్నది.

"అత్తగారూ..." ఆశ్చర్యంగా చూచాడు.

"అవును బాబూ. ఈ నాటినుండి నువ్వు కొడుకువు. కోడలు వస్తుందనుకుంటాను" అన్నదామె. చంద్రశేఖరం పెద్దన్న కూడా ఏదో పనిమీద వచ్చి ఈ విషయం బలపరిచాడు.

చంద్రం అడ్డు చెప్పటానికయినా అవకాశం రాలేదు. అనసూయతో తన సంబంధం యెంత! అన్నవెంట వెళ్ళి పెళ్ళికూతుర్ని చూచాడు. యెవరో కాదు. సరిత. అతని హృదయం పులకించిన వెన్నెలలా అయింది. వారం రోజులలో సరితకు, చంద్రానికి వివాహం జరిగింది. అనసూయను తాలి ఓనట్టే లక్ష్మీనర్సమ్మ లాలింపు చూచి ఆమెకు హృదయంలో నమస్కరించాడు.

అనుకోకుండా ఈ ఉపద్రవం ఏమిటి? సరిత ఇంత ఇన్ఫీరియారిటీ కాంప్లెక్సుతో ఉందని తెలియదు. తన దగ్గర చనువు ప్రవర్తించదు. ఎలా ఆమె భయం పోగొట్టాలో తెలియదు.

తనకు భార్యలతో సుఖపడే యోగం లేదేమో...


"చంద్రం...." లక్ష్మీనర్సమ్మ పాలుతెచ్చి, బల్లమీద పెట్టింది. అతను చటుక్కున లేచి కూర్చున్నాడు.

"మీరు తెచ్చారేం?"

"ఆ అమ్మాయికి చెప్పినా అర్థం కాదు. నీ జీవిత ఇలా నిరర్థకం కావటం నా కిష్టం లేదు బాబూ. డబ్బుంటే బయట సుఖాలు తక్కువా..." అని వెళ్ళిపోయింది. చంద్రం ఉలిక్కిపడ్డాడు.

"అత్తయ్యా! నేనంటే యెంత ప్రేమ...." అనుకున్నాడు. అతను అశాంతిగా అర్ధరాత్రివరకు గడిపాడు. మెల్లగా తలుపు తీసుకుని వచ్చాడు. ఇద్దరు బిడ్డలమధ్య నేలమీద పడుకుంది. అటు సతీష్ మంచం, ఇటు అనూప్ మంచం ఉంది. పుల్లలా కనిపించిన సరిత. పొట్ట యెత్తుగా ఉంది. అతనికేదో అనుమానం వేసింది.

"సరూ!" వెళ్లి అరచేతితో ప్రామాడు.



"ఆఁ...." ఉలిక్కిపడ్డట్టు, తనను యెవరో తాకకూడని వ్యక్తి తాకినట్టు బిత్తరపోయి చూచింది.

అతనికి కోపం వచ్చింది. రెక్కపట్టి గదిలోకి లాక్కువచ్చాడు. లైటు వెలుగులో ఆమెను చూచి తెల్లబోయాడు. తైలసంస్కారం లేని జుట్టు. పీక్కుపోయిన దవడలు, చిరిగి, మైల పట్టిన బట్టలు. ఆమెను దగ్గరకు తీసుకోవాలంటే కూడా మనసు అంగీకరించలేదు. ఎంత విసురుగా లాక్కువచ్చాడో అంత విసురుగా బయటికి లాగాడు. ఆమె అరచేయి ముళ్లున్నట్టు గుచ్చుకుంది.

అదే చేయి పట్టుకుని అగ్నిగుండం చుట్టూ తిరిగాడు. మృదువుగా, మల్లెపువ్వులా ఉండేది.

"ఏమండీ..." అంటుండగానే హాల్లో లైటు వెలిగింది. లక్ష్మీనర్సమ్మ నిలబడింది. సరిత తరుముతున్నట్టు పిల్లల గదిలోకి వెళ్ళింది.

"ఇదీ నాయనా వరస..." అన్నది జాలిగా, బాధగా.

అతను ఉక్రోషంగా తలుపు తీసుకుని బయటికి వెళ్లాడు. యెంతదూరం నడిచాడో అతనికే తెలియదు. పక్షుల కిలకిలారావం విని ఉలిక్కిపడి వెనుదిరిగాడు. ఓ రిక్షా కనిపిస్తే యెక్కి యింటికి వచ్చాడు.

"అత్తయ్యా! ఆ అమ్మాయికి విడాకు లిస్తాను. వాళ్ళ నాన్నను పిలిచి పంపించెయ్యి" అన్నాడు ఇంటికి వస్తూనే, అత్త తలుపు తీయటం చూచి.

ఆమాటనకు బాబూ! నీకు బయట సుఖాలు తక్కువా? సతీష్, అనూప్‌ల కొరకు ఆవిడ ఉండాలి" అన్నది లక్ష్మీనర్సమ్మ.

"రోజూ ఇంట్లో చూస్తూ యెలా వుండేది అత్తయ్యా?"

"ఓ పనిమనిషి అనుకో నాయనా! మనము పంపించినా పట్టెడన్నం పెడతాడనుకోను ఆ తండ్రి" అన్నది.

చంద్రం మరింత ఉదాసీనంగా మారిపోయాడు.

ఓ రోజు ఏజెంటుగారింట్లో పార్టీ. రాత్రికి ఆలస్యంగా వస్తానని బయలుదేరాడు చంద్రం. వీధిచివరకు వెళ్లగానే స్కూటర్ పాడయింది. స్కూటర్ నెట్టుకుంటూ వెళ్లి, దగ్గరలో ఉన్న గరాజులో పెట్టాడు. చెమటతో బట్టలన్నీ తడిసిపోయాయి. మెల్లగా ఇంటికి వచ్చాడు. వాకిట్లోకి వినిపించే లక్ష్మీనర్సమ్మ గర్జన, సరిత దీనమైన గొంతు వినిపించాయి. అక్కడే

కుర్చీలో కూర్చుండిపోయాడు.

"ఎక్కడి అబ్బాయిముందు ఆ యవ్వారాలు పోయావంటే ఇంజక్షన్ ఇప్పిస్తాను. మొన్న రాత్రి అతని గదికి యెందుకు వెళ్లావ్?"

"నేను వెళ లేదమ్మా. ఆయన 'చెయ్యిపట్టి లాగేవరకు నాకు తెలి యదు" అన్నది దీనంగా.

"ఇన్ని రోజులుగా లేనిది నీపై కోరిక పుట్టుకు వచ్చిందా" అతన్ని ఆకర్షించటానికి ఏదో వేషం వేసావు కవునా? అన్నదికోపంగా.

"లేదమ్మా నాకే పాపం తెలియదు. ఆయన నేను పని చేస్తుండగా వచ్చినా నేను తలెత్తి చూడటం లేదు" అన్నది వెక్కుతూ.

"చూస్తే అనుభవిసావ్" అంటు వరండాలో కూర్చున్న అల్లుడిని చూడగనే చరచర బయటికి వెళ్లింది.

చంద్రానికి కొంత అర్థం అయినట్టు, కానట్టు వుంది. గదిలోకి వెళ్ళి ఆ చీకట్లో అలాగే మంచంపై వాలిపోయాడు. పార్టీ సంగతే మరచిపోయాడు. తలపై వేయిసమ్మెట పోట్లు పడ్డట్టు అయింది. వరండా వెలుగులో అతని పర్సు హృదయానికి హత్తుకున్న సరిత కనిపించింది. ఆమె మాటి మాటికి కళ్ళు తుడుచుకుంటుంది

"ఎయ్! యెందుకు ఏడుస్తున్నావ్ ఆయా?"

"ఆయా కాదు బాబూ అమ్మను...."

"ఛీపో... నువ్వు ఆయావే" అన్నాడు సతీష్.

"పిన్ని అను బాబూ" అన్నది సతీష్ సరి తను ఒక్కటి అంటించి పరుగెత్తాడు. ఆమె పిండి రుబ్బుతుండగా, పాలవాడు వచ్చాడు. పాలు పోయించుకుంది. "మీ అమ్మగారు లేరా?" అన్నాడు అమ్మగారన్న పద ఒత్తి పలుకుతూ. "యెవరింటికి వెళ్లింది" నెమ్మదిగా అన్నది.

"ఛీ ..ఛీ... ఇంత రాక్షసత్వంయెక్కడా చూడలేను. పనిమనిషిని మాన్పించింది వంట మనిషిని మాన్పించింది. రేపటి నుండి పాలకు మా ఇంటికి మిమ్మల్నే పంపుతుంది" అన్నాడు కసిగా.

"స్వేచ్ఛ తల్లి తాతా! అమ్మొచ్చిందంటే గొడవ...." అన్నది భయంగా దిక్కులు చూస్తూ.

"మీకు నోరు లేదని గొడవ చేసుంది. అయినా ఆయన కెంత బుద్ధి లేదు కట్టుకున్న దాని బాగోగులు పట్టించుకోడూ. ఏం మగ డమ్మా...."

"ఆయన్నేం అనకు తాతా. ఆయన కేం తెలియదు...." అంటుండగానే వీధి తలుపు వేసిన శబ్దంతో పాటు పిడుగులాంటి ప్రశ్న వచ్చింది.

"పాల వాడితో సరసాలు ఆడుతున్నావంటే దిక్కుమాలినదానా? నిన్న గెంటించా ం ఒక్క నిమిషం పట్టదు అసలు పిడాకులు యిస్తానంటే నేనే వద్దన్నాను" అన్నది దర్పంగా.

"అమ్మా! మీకిది న్యాయమా? నేనే మంటున్నాను?"

"అనవని ఏం నమ్మకం? మొన్న నా కన్నుగప్పి తలుపు తీయాలనుకోలేదూ?"

"ఆయన నా మీద కోపంతో బయటికి వెళ్లారు. ఏమవుతుందోనని భయంతో మేలుకున్నానే తప్ప, ఆయన యెదుట పడాలని కాదు"

"పడితే ఫలితం తెలుసుగా. నాకూ పిల్లలకు వడ్డించు. పొద్దుట సతీష్ కలిపి వదిలిన అన్నం వుంది. అది తిను" అన్నది.

"అలాగే...."

"ఏమిటా జాకెట్టు మరక పడింది. సబ్బు పెట్టావా?"

"లేదమ్మా. పొరపాటుగా చాకలి బట్టల్లో పడింది. జాకెట్లు చిరిగాయి. ఇదొక్కటే ఉంది" అన్నది మెల్లగా.

"అయితే నావి పాత రవికెలున్నాయి తీసుకో. గుర్తుందా, అబ్బాయి ఈ రోజు ఆలస్యంగా వస్తాడు. తలుపు నేనే తీయాలి?"

"అమ్మా! రోజూ మీకా అనుమానం యెందుకు? ఆయనతో చెప్పి ఆయన సంపాదించింది సగం వ్రాయించుకుని వమ్మల్ని వదిలివేయమ్మా."

జుట్టుకు సిల్కువంటి మృదుత్వము నిచ్చుటకు నైసర్గిక ఉపాయము...



శుద్ధమైన షికాయిలోని సహజ లాభకర గుణములు స్వస్తిక్ షికాకాయ్ సబ్బులో నింపబడినవి. వాడడానికి అనువైనది. లిక్విడ్ షాంపూ కంటె ఎంతో పొదుపైనది.



దీని పుష్కలమైన, మృదువైన నురగ మీ జుట్టును మెత్తగా, పూర్తిగా శుభ్రపరుస్తుంది. మీ జుట్టును ఆరోగ్యంగా, నిగనిగలాడేలా వుంచుతుంది. తాజా సువాసన నింపి పట్టువంటి మృదుత్వాన్ని ఒసగుతుంది.



స్వస్తిక్
షికాకాయ్ సబ్బు

ఇందులో షికాయి కలిసి వుంది. భారత స్త్రీల అందమైన జుట్టుకు పారంపర్యమైన రహస్యము.

shilpi dm 25/79 tel

అంతే సరిత కెవ్వుమంది. తల కాస్త ముందుకు వంచాడు చంద్రం. చెంపలు కొట్టుకుని కూర్చుంది సరిత. అపర కాళికా నిల్చుంది లక్ష్మీనర్సమ్మ. ఓ కొత్త రూపం చూచాడు. చంద్రానికే కాళ్లలో వణుకు పుట్టింది.

"నువ్వా....నువ్వా... ఒక్క దివాణం లేని మనిషివి. నా మనుమలతో సగభాగం కావాలిటే! మళ్లీ అలాంటి మాటలన్నావంటే, రేపు నీ శవం బజార్లో పడుతుంది. నా కూతురు అనుభవించలేనిది ఏదీ నువ్వు అనుభవించటానికి వీల్లేదు. నువ్వు పిల్లలకు నౌకరువు గుర్తుందా. వెయ్యి కళ్లతో నిన్ను చూస్తుంటానే" ఆమె గదిలోకి వెళ్లింది.

"మైగాడ్...." చంద్రం మతిపోయింది. యెంత ప్రమాదం జరిగేది! తను బయటికి వెళితే ఇద్దరూ బయటికి వెళ్లటం దుర్భరం అవుతుందేమో. అతనికి గది దాటి బయటికి పోవాలంటే భయంగా ఉంది. రాత్రంతా ఆలోచించి ఓ నిర్ణయానికి వచ్చాడు.

అయిదు గంటలకు సరిత లేచి వంటింట్లోకి వెళ్లగానే పిల్లిలా బయటపడి, ముందుకు వచ్చి బెల్ కొట్టాడు.

లక్ష్మీనర్సమ్మ తలుపు తీసింది.

"రాత్రంతా నీకోసమే చూచాను. కాసేపు దాకే అమ్మా అంటే మొద్దు నిదుర పోయింది...." అన్నది.

"సారీ అత్తయ్యా! అక్కడికి యెవరెవరో వచ్చారు. బొంబాయినుండి అందమయిన అమ్మాయిలను తెచ్చారు..." అని క్రీగంట ఆమెవంక చూచాడు. ఆమె కళ్లు మిలమిల లాడటం గమనించాడు.

"అత్తయ్యా! ఆమెను తయారుకమ్మను. వాళ్ళ నాన్నకు ఆరోగ్యం బావుండలేదుట" అన్నాడు.

"ఇప్పుడామెను పంపిస్తావా?"

"కూతురినే తలుచుకుంటున్నాడట. నాలుగు రోజులుండి వస్తుంది". అన్నాడు నిర్లక్ష్యంగా.

"ఏదయినా ఆస్పత్రిలో చేర్పించరాదు నాయనా! ఈవిడ వెళ్ళి చేసేది ఏముంది!" అన్నది.

"అంతగా అయితే రేపే వస్తుందిలే అత్తయ్యా. బ్యాంకులో అందరి ముందు అడిగింది ఆ తల్లి మళ్ళీ. వస్తుందేమో.." అని బాత్‌రూమ్‌లో దూరాడు. మళ్ళీ మెల్లగా తలుపు తీసుకుని వచ్చాడు.

"అబ్బాయి అనుమానిస్తాడని పంపుతున్నాను. నోరు విప్పావంటే నీ భర్తే నీకు దక్కడు. అర్థం అయిందా?" అన్నది హూంకరింపుగా.

"ఒట్టమ్మా! ఆయన అడిగినా ఏం చెప్పను"

"మీ వాళ్ళు ఏడ్చి చావటం దేనికి? రెండేసి బంగారు గాజులు, సూత్రంతాడు వేసుకుని వెళ్లు...." అంటుంది.

అతను నవ్వుకుని వెనక్కు వచ్చేసాడు.

అతను తయారయి వచ్చే సరికి, సరిత బ్యాగ్ పట్టుకుని, తను ఆమధ్య కొన్న వాయిల్ చీర కట్టుకుని తయారయింది.

"రిక్షా మాట్లాడుకుని వెళ్ళు. పనిమనిషి, వంట మనిషి లేకున్న సంగతి తెలుసుగా, రేపు ఉదయం వరకు వచ్చేయి" అన్నది లక్ష్మీనర్సమ్మ.

తలాడించి వెళ్ళిపోయింది సరిత. చంద్రం అత్తగారు వడ్డించిన భోజనం చేసి, స్కూటర్ తీసుకు వచ్చాడు. మెల్లగా అత్తగారింటి వైపు పోనిచ్చాడు. అతనికి తెలుసు వాళ్ళంతా ఆశ్చర్యపోతారని.

"అల్లుడలా యెందుకు చెప్పాడమ్మా. అయినా మీ అమ్మ బ్యాంకుకు వెళ్ళి అల్లుడితో మాట్లాడుతుందా?" అది సరిత తండ్రి గొంతు.

"ఏమయితే నేం? ఇన్నాళ్ళకు వచ్చింది. పెళ్ళి కూతురు వచ్చినట్టుండి చిక్కిపోయింది నా తల్లి..." అంటుంది తల్లి.

చంద్రాన్ని చూచి సరిత ఉలిక్కిపడింది. భయంతో బిగుసుకుపోయింది.

"క్షమించండి మావయ్యా! మా అత్తయ్య నుండి తప్పించటానికి మీకు లేని రోగం అంటగట్టాను". అన్నాడు కూర్చుని.

ఇంకా...

అత్తగారు కంగారుగా భుజాల మీదుగా పమిటీ లాక్కుంది

"కూర్చోనాయనా! ఇప్పుడే వస్తాను" సంచీ పట్టుకుని, ఆయన బయటికి వెళ్ళిపోయాడు.

"కాఫీ తెస్తాను..." అత్తగారు లోపలికి వెళ్ళింది.

"సరూ... ఇలారా...."

సరితకు ఆ పిలుపు అమృత వర్షంలా వుంది. స్వప్నంలోలా నడిచి అతని దగ్గరకు వచ్చింది. ఆమెను అలా తన వడిలోకి లాక్కున్నాడు "సరూ! నన్ను హంతకుడిగా చూడాలని! ఒక్కమాట నాతో అన్నావా?" ఆశ్చర్యంగా భర్తను చూసింది.

"రాత్రి నేను చాలా త్వరగా వచ్చి గదిలో ఉన్నాను కాబట్టి వినగలిగాను" అన్నాడు ఆమె పొట్టలో ముద్దు పెట్టుకుంటూ.

సరిత భర్త మెడకు చేతులు వేసి వెక్కి వెక్కి ఏడ్చింది.

"నన్నేం చేయమంటారు చెప్పండి. తను అన్నదానికి వ్యతిరేకంగా జరిగితే మిమ్మల్ని ఈ ప్రపంచంలో లేకుండా చేస్తానన్నది" అన్నది భయంగా

అర్థం అయింది సరూ...." అన్నాడు.

"తల్లి నవుతాననుకున్న మరుక్షణం యెంతో ఆనందంతో మీకు చెప్పాలనుకున్నాను. కాని ...కాని నేను తల్లిని కావటానికి వీల్లేదన్నది ఏడ్చాను, బతిమాలాను.." అతని భుజంపై తల వాల్చింది.

"సరూ! అత్తయ్యను నిందించను. ఆమె కూతురుకు దొరకనిది నువ్వు తన కళ్ళముందే అనుభవించటం సహించలేకపోతుంది. నిన్ను తన్ని తగిలేస్తే పిల్లలను నమ్మకంగా చూచుకునేవారు కావాలి. నిన్ను వదులుకోలేంపోతుంది" అన్నాడు ఆర్తిగా.

"మొదట అంత కసి పెంచుకోలేదండీ. నాకు...నాకు..." చెప్పలేకపోయింది

"నువ్వు గర్భవతివని తెలిసాక మరీ పిచ్చెంక్కిందింది అవునా?"

"ఊఁ..." అతనిచుట్టూ చేతులు వేసి.

"నువ్వు చాలా చద్దివానివి. ఇంత సంతోష వార్త నాకు చెప్పావా?" అన్నాడు నిష్ఠూరంగా,

"మీ మొదటి భార్య గర్భవతి అయిపోయిందని, మీకు తెలిసే ఇంట్లోనుండే తరిమేస్తానని, అబార్షన్‌కోసం ఇంజక్షన్ ఇప్పిస్తానని బెదిరిస్తుంటే యెలా చెప్పను? అన్నది బాధగా.

ఉన్నవి రెండు గదులు, వరండా. సరిత తల్లి అల్లుడికి కాఫీ తెచ్చి, అల్లుడిని, కూతుర్ని ఆస్థితిలో చూచి వెనక్కి వెళ్ళింది.

"సరూ....కాఫీ తీసుకెళ్ళమ్మా" అన్నది.

సరిత ఉలిక్కిపడింది. భర్త వడిలోనుండి లేచింది. కాఫీ తీసుకువచ్చి ఇచ్చింది.

"నేను భోజనం కూడా చేశాను. మా అత్తయ్య పుణ్యమా అని రాత్రి అన్నం పారేశావు. ఉదయం టిఫిన్ళయినా ఇచ్చిందో లేదో...." అని కాఫీ ఆమెకే ఇచ్చాడు. కాఫీ త్రాగింది.

"మీ అత్తయ్యకు నేనంటే యెందుకో ఆ కసి! నేను మాట్లాడితే కోపం, పడుకుంటే పనులు నీవాతి టుంది. కూర్చుంటే కుర్చీలు నీ పుట్టింటివారిచ్చారా అంటుంది. తలుచుకుంటే భయం వేస్తుంది ఇప్పుడెలా?" అన్నది భయంగా.


"నాకు ట్రాన్స్‌ఫర్ వస్తే వద్దన్నాను అంగీకరిస్తాను. నిశ్చింతగా వుండు. అన్నాడు లేస్తూ.

"మీరు వెళ్ళగానే ఆమె వస్తుందని భయం వేస్తుందండీ" అన్నది అతని చెయ్యి పట్టుకుని,

"ఆ ఇంట్లో వుండి భయపడితే అర్థం వుంది. మనము బయటికి వచ్చేసాం. మనిషికి ప్రథమ శత్రువు యెవరో తెలుసా? పిరికితనం. ఆరోగ్యం లేని ఓ తల్లి ఆమె. నేను సాయంత్రం వచ్చి యెప్పుడు వెళ్ళేది చెబుతాను. ఆమె అంతర్యం తెలిసినట్టు నటిస్తే ఆమెకు బాధ కలుగుతుంది" అన్నాడు ధైర్యం చెబుతూ

ఆమె తలాడించింది. ఆమెకెంతో ఆనందంగా, ఉత్సాహంగా వుంది. భర్త స్కూటర్ కనిపించినంత మేరకు చెయ్యూపింది 

శుభ్రమైన తాజా శ్వాస...
ఆరోగ్యంవిందే గట్టి పళ్ళు



కోల్గేట్
డెంటల్ క్రీమ్ ఫలితం

ప్రతిసారి భోజనం చేసిన తర్వాత కోల్గేట్‌తో మీ పళ్ళను తోముకుంటే కోల్గేట్ ప్రపంచమంతటా దంతవైద్యులు సిఫారసు చేసే తీరులో మీకు రక్షణ సమకూరుస్తుంది

మీ పళ్ళలో మిగిలిపోయే ఆహారపు అణువులలో బాక్టీరియా పెరుగుతుంది అవి ముందు నోటి దుర్వాసన ఆపైన బాధాకరమైన దంతక్షయాన్ని కలిగిస్తాయి.

అందుకే మరి ఎప్పుడూ భోజనంకాగానే కోల్గేట్‌తో తోముకోవడం సరైన మార్గం అది మీ శ్వాసను తాజాగా రూపొందించేందుకు, పళ్ళను తెల్లగా మెరిసేలా చేసేందుకు దంతక్షయాన్ని ఎదిరించేందుకు అమోఘమైనదని రుజువయింది.

కోల్గేట్ యొక్క నమ్మకమైన సూత్రీకరణ ఎలా పని చేస్తుందంటే:



మీ పళ్ళలో ఇరుక్కుపోయిన ఆహారపు అణువులలో దుర్వాసన, దంతక్షయాన్ని కలిగించే బాక్టీరియా పెరుగుతుంది




కోల్గేట్ యొక్క సాటిలేని చర్యగల నురుగు బాగా లోతుకుచేరి హానికరమైన ఆహారపు అణువులను, బాక్టీరియాను తొలగిస్తుంది



ఫలితం ఆకర్షణీయమైన తెల్లని పళ్ళు, శ్వాస తాజాగా ఉందన్న నమ్మకం, దంతక్షయంనుండి రక్షణ


కోల్గేట్‌లోని తాజా మింటు రుచివలన బ్రష్ చేసుకుంటున్నప్పుడు ఎంతో హాయి.

నోటి దుర్వాసనను ఆపండి...
కోల్గేట్ డెంటల్ క్రీమ్‌తో
దంతక్షయాన్ని ఎదుర్కోండి!



DC.G.74 TL

అంతర్జాతీయ మేధావుల ఆలోచనా మథనం :



చేతవెన్నముద్ద

— 'వాకాటి'

మనకు బాగా ఆప్తుడయిన మిత్రుడిని ఏ ఏడాది తర్వాతో కలుస్తాము, "ఏం, పోస్టు కార్డు ముక్కయినా రాయలేదేం యిన్నాళ్ళూ?" — అని అడిగితే వెర్రి నవ్వొకటి నవ్వి— "తీరిక లేకపోయిందోయ్" అనేస్తాం. నిజానికి మనకు, ఆలోచిస్తే, గతసంవత్సరంలో మనం ఎక్కిన ఎవరెస్టులు గాని, సాధించిన ఘనవిజయాలు గానీ ఏమీ లేవని మనకే తెలుసు మామూలుగా రోజూ వెళ్ళే ఆఫీసు, తిండి, నిద్ర సినిమా. ఏదో కాలక్షేపం తప్ప ప్రత్యేకంగా చేసిందేమీ వుండదు. కాని ఉత్తరం రాయడానికి తీరిక లేకపోయింది.

అందుకనే ఏమీ పనిచేయనివాడికి తీరికే వుండదు, అన్ని పనులు చేసేవాడికి అన్ని పనులకు సమయం వుంటుంది అంటారు 'కాలం' నుండి ఇలా ఉపయోగ ప్రయోజనాలు పొందే మనిషి జీవితానికి అందం వుంటుంది, అర్థం వుంటుంది, నిండుదనం వుంటుంది.

నిండిన కుండ తొణకదు-అన్నారు మన వాళ్ళు.

ఖాళీ బస్తా నిలబడలేదు-అన్నారు ఇంగ్లీషు వాళ్ళు.

కనక నిండుకుండ అని, నిండినబస్తా అని వుంటుందని ఖాళీ కుండకు, ఖాళీ బస్తాలకు బోధపడకపోవడంలో ఆశ్చర్యం ఏమీ లేదు. ఎందుకంటే, ముఖ్యంగా ఇది 'ఖాళీ బస్తాలు' వూరేగుతున్న యుగం కనుక!

ఈ భూమ్మీదే రెండు శతాబ్దాల క్రింద

ఒకానొక వ్యక్తి ఒక జీవితకాలంలో— పత్రికా రచయితగా, కవిగా, శాసన సభ్యుడిగా, రాజకీయవేత్తగా, పత్రికా సంపాదకుడిగా, ముద్రణాలయాధిపతిగా పోస్టుమాస్టర్ గా, మబ్బులలోని మెరుపుకున్న విద్యుచ్ఛక్తిని కనుగొనే సాధనాన్ని బైఫోకల్ కళ్ళజోడును, మెరుగైన స్టవ్ ను. జలతరంగిణిలాటి వాయిద్యాన్ని తయారుచేసిన సైంటిస్టుగా, యుద్ధ సమయంలో విజయవంతమైన వ్యూహరచయితగా. ఆస్పత్రి, లైబ్రరీ, సాహితీ సమితి వంటి వాటన్నిటికీ స్థాపకుడుగా, విశ్వవిద్యాలయ నిర్మాతగా — మనగలిగాడు అంటే— "కొయ్యకండి సార్! ఇకేయినా పురాణం చెప్పండి వింటాం—" అనబుద్ధి వేస్తుంది.

రవీంద్రకవీంద్రుడు అన్నట్లుగా— పుస్తకాన్ని తింటూ ఆ పురుగు అనుకుంటుందిట— "ఆహా! ఇంత రుచికరమైన పదార్థాన్ని తినలేని మానవజన్మ—ఏం జన్మ—!"

ఎలా సాధ్యమైంది, ఫ్రాంక్లిన్ ?

అని మనసిషేడ జాలి పడుతుందిట ఆ పురులాటి మనబోట్లకు బెంజమిన్ ఫ్రాంక్లిన్ జీవితం చదివితే—అతడు ఒక వ్యక్తేనా, ఇతను సాధించినవన్నీ ఒక జీవిత కాలంలోనేనా అని ఆశ్చర్యంతో గుండె ఆగినంత పని అవుతోంది

కాని అమెరికాలో బెంజమిన్ ఫ్రాంక్లిన్ అన్న వ్యక్తి 1706 నుండి 1790 దాక బ్రతికాడు. పైన చెప్పినవన్నీ సాధించాడు!

ఆ మహావ్యక్తిని గురించి రాస్తూ కార్ల్ వాన్ డోరెన్—"మేధ, సంకల్పం, కళ, బలం, సంస్కారం, చమత్కారం వడబోసి మేళవించిన ఆ వ్యక్తిత్వాన్ని చూస్తుంటే - అతడిని రూపకల్పన చేస్తున్నప్పుడు ప్రకృతియే పరమానందంతో పులకరించిపోయి, మోతాదనే దానిని మరిచిపోయి, పాళ్ళను కలిపిందా అని అబ్బురం కలుగుతోంది! అతనొక వ్యక్తి కాదు, పలు వ్యక్తుల వరుస! ఏ కాలంలోనయినా ఏ దేశంలోనయినా అతడు మహామహుడే—" అంటాడు.

ఎందరో మహానుభావులవలెనే ఫ్రాంక్లిన్ బాల్యమూ కష్టాలతో, సమస్యలతో గడిచింది పన్నెండవ ఏట బెంజమిన్ తన అన్నగారు నడిపే పత్రికతో 'అప్రెంటిస్'గా చేరాడు కంపోజింగ్, ముద్రణ పనులు అయ్యాక పత్రిక ప్రతులను తీసుకువెళ్ళి చందాదారుల కందచేయడం అతడి పని, పత్రిక కార్యాలయానికి వచ్చే అన్నగారి మిత్రుల సంభాషణలు వినివిని బెంజమిన్‌కు ఏదయినా రాయాలనిపించింది. కాని తాను రాసినట్లు తెలిస్తే అన్నయ్య అచ్చువేయడని తెలిసి, అతడు తన చేతిరాతను కూడా మార్చి మారు పేరుతో ఒక వ్యాసం రాసి, రాత్రివేళ ప్రెస్ తలుపుల క్రింద లోపలికి తోసేశాడు. మరు రోజు అన్నయ్య, మిత్రులు, అన్నిటితోబాటు ఆ వ్యాసం గురించి కూడా 'చర్చించి' మెచ్చుకుంటుంటే విన్న బెంజమిన్ సంబరపడిపోయాడు, అది అచ్చయింది ఆ విధంగా తను రాయగలనని, రాత ద్వారా ఇతరులను ఒప్పించగలనని తెలుసుకున్న ఫ్రాంక్లిన్ తర్వాతి కాలంలో తన రచనా పాటవాన్ని, వాదనాశక్తిని అనేక ప్రజాహిత కార్యక్రమాలలో వాడుకున్నాడు.

చిన్నప్పటినుండి నీళ్లన్నా, సముద్రం అన్నా ఈదడం అన్నా బెంజమిన్‌కు చాల మోజు! అలాగే పడవలు నడపడం సరదా కూడా వుండేది. వృద్ధాప్యంలో అతడు క్రొత్త ఓడల నమూనాలు ఇవ్వగలిగినా, మూడు మైళ్ళకు అవలీలగా 'ఫీట్లు' చేస్తూ ఈదగలిగినా, ఈదడంలో కొత్త విధానాలు రూపొందించినా వాటి బీజాలు ఈ బాల్యపు మోజులో దాగి వున్నాయి చిన్నప్పుడు ఊళ్ళోవున్న ఒక ఉప్పుటేరు లాటి దాని చివర బెంజమినూ, మిత్రులూ ఆడుకుంటూవుండే వారు బాగా తొక్కడం వలన అక్కడిగట్టు అంతా విరిగి పడిపోగా వాళ్ల చేపలు పట్టడానికి బురదలో నిలబడవలసి వచ్చేది. అంచేత ఆ చోట ఏదయినా రాళ్లతో గట్టు నిర్మించాలి అనుకున్న వాళ్లకు, ఆ ప్రక్కనే కట్టనున్న కొత్త ఇంటికోసం పేర్చిన రాళ్లు కన్పించాయి అంతే, సాయంకాలం ఆ కూలీలందరూ వెళ్లిపోయాక, బెంజమిన్ నాయకత్వంలో వానరసేనంతా, చప్పుడు చెయ్యకుండా ఆ రాళ్లను తెచ్చి ఏటిఒడ్డున పద్ధతిగా పేర్చి గట్టు నిర్మించారు! పొద్దునలేచి చూచి ఆశ్చర్యపోయిన కూలీలకు ఆ రాళ్లు ఏటి ఒడ్డున కన్పించాయి! వెంటనే కూపీలాగి ఆ పని చేసిన వారెవరో కనుక్కొని వారి తండ్రులకు ఫిర్యాదు చేశారు. బెంజమిన్ తన తండ్రితో—"మేము కట్టిన ఆ గట్టు అందరికీ ఉపయోగకరం కదా!" అని వాదిస్తే ఆయన "నీతికి దూరమైనదేదీ ఉపయోగకరం కాజాలదు!" అన్నాడు. ఆ వాక్యం తన జీవితానికి వెలుగుదీపం అయింది అంటాడు బెంజమిన్ ఫ్రాంక్లిన్ ఇంత స్పష్టంగా "నీతి ప్రయోజనాల ఘర్షణను విడదీసి చూపిన సంఘటనలు చాల అరుదే!

లండన్‌లో ఒక ముద్రణాలయంలో బెంజిమిన్ కొంతకాలం పనిచేశాడు. అక్కడి పని వలన తన శరీరానికి తగినంత వ్యాయామం

కష్టపడంలేదన్న కారణంగా అతడు 'పైపు' లున్న 'ఫారా'లను చేతులలో చెరొకటి మోసుకువెళ్ళడం చూచి మిగతా పనివారు ఆశ్చర్యపడేవారు—వాళ్ళంతా రోజుకు అయిదారు సార్లు బీరు తాగుతుండగా బెంజమిన్ బ్రెడ్ తిని, నీరు త్రాగేవాడు. బీరు తాగిన [illegible] బలం ఎక్కువుందని నమ్మిన ఆ పనివాళ్ళు తము రెండు చేతులతో మోసే 'ఫారా'న్ని బెంజమిన్ ఒక చేత్తో మోయడం చూచి విస్తుపోగా-బెంజమిన్ వారికి-"మీరు తాగే బీరులో కరిగివున్న బార్లీ ఎంతవుందో అంత శక్తే మీకు వస్తూంది. మరి మీరేమో దానితోనే కడుపు నింపుకొని శక్తిలేదని బాధపడుతున్నారు. ఆ డబ్బుతో కొంత బ్రెడ్ తింటే బలం వుంటుంది." అన్నాడట. అయినా అలవాటుకు బానిసయిన వాడికి వివరణలు, వివేకాలూ అంత సులభంగా తలకెక్కవు కదా! ఆ పనివాళ్ళలాగే బీరుకూ, ఇతర మద్యపానానికీ డబ్బు తగలబెట్టేవారు!!

పుస్తకాలవల్లన అమితంగా లాభం పొందిన బెంజమిన్ సాహితీ ప్రియులందరూ తరచు సమావేశం అయ్యేందుకని "జంటో" అన్న గోష్ఠిబృందాన్ని ఏర్పాటు చేశాడు. మొదట ప్రతి శుక్రవారం ఒక పానశాలలో కలుసుకునే ఈ బృందం [illegible] తీసుకుంది. కొన్నాళ్ళ తర్వాత బెంజమిన్-సభ్యులందరూ తమ దగ్గరున్న పుస్తకాలను అక్కడకు తీసుకువచ్చి వుంచితే అందరికీ అన్ని పుస్తకాలూ అందుబాటులో వుంటాయి అని సూచించగా ఆ ప్రకారంగా చేశారు. దీనినుండే బహుశ ప్రపంచంలోని మొట్టమొదటి "పబ్లిక్ సబ్‌స్క్రిప్షన్ గ్రంథాలయం" ఆవిర్భవించింది సభ్యత్వ రుసుము క్రింద నలభై షిల్లింగులు. సంవత్సరానికి చందా పది షిల్లింగుల చొప్పున నిర్ణయించిన ఈ గ్రంథాలయంలోకి మొదట యాభైమందిని

బాధారహిత ప్రకృతిసిద్ధమైన ఆరోగ్యము మీదే!
స్త్రీల బాధలు ప్రత్యేకమైనవి
లోధ్ర
75 సంవత్సరములకు పైగా
సుఖజీవనమునకు
లోధ్ర టానిక్‌ను
వాడిన స్త్రీలు ఎందరో!
ఉచిత వైద్య సలహాకు
ఈ క్రింద పేర్కొనబడిన విలాసమునకు
ఈ కూపనును పూర్తిచేసి మీ జాబుతో పంపండి.
పేరు: ____
విలాసము: ____
____ PIN ____
Lodhra
FOR LADIES HEALTH
కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్ రాయపేట, మద్రాసు-14
ఏజంట్లు: సీతారామ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్ విజయవాడ — సికింద్రాబాద్.

చేర్పించడమే కష్టం అయింది-అంటాడు బెంజమిన్. కాని అన్ని మంచి కార్యక్రమాలవలెనే చాలారాష్ట్రాలదాటి, ఇదిదేశమంతా వ్యాపించి, జ్ఞానవ్యాప్తికి దోహదం చేసింది.

ఇలాటి మహానుభావుడి గృహజీవితం ఎలా వుండేది?

మిస్ రీడ్ అన్న ఆవిడను పెళ్ళాడిన బెంజమిన్ ఇలా అంటాడు. "ఇంగ్లీషులో ఒక నానుడి వుంది— బాగుపడదలచుకున్నవాడు [illegible]" నాకు అలాంటి వివేకవతీ అనుకూలవతి భార్య అవడం నా అదృష్టం ఆవిడ నా ప్రెస్ పనులలో సాయపడేది. మా వద్ద అనవసరమైన నౌకర్లు వుండే వారు కారు. మా భోజనం చాలా సాదాగా వుండేది మా ఇన్న ఫర్నిచర్ కూడా చాల కొంచెమే." అలాంటి మితమైన వ్యయంతో కూడిన జీవితం కవకనే-సైన్యాలకు నిత్యావసరాలకు సరఫరా చేసే పనికి ఒప్పుకున్న బెంజమిన్‌కు అందులోంచి ఒక షిల్లింగయినా లాభం పొందాలి అన్న ఆశ లేకపోయింది!

ఆశ వున్నచోట అవసరం ఏర్పడుతుంది. అవసరం అన్నదానికి రాజమార్గంకన్న అడ్డదారే ఎక్కువ సన్నిహితం. అడ్డదారి ఒకరికి నలుగురు తొక్కిన నాడు సమాజం యావత్తూ దారి కోల్పోవడం సహజం. ఆవ్యక్తిలోని అనవసమైన ఆశ సమాజంలో అవినీతికి వికృత రూపం మాత్రమే—అని బెంజమిన్ జీవితం నిరూపిస్తుంది.


కొంతకాలం సైనికుడిగా, కొంతకాలం యుద్ధ వ్యూహాల రచయితగా పనిచేసిన బెంజమిన్ జనం నుండి చందాలు వసూలుచేసి పెన్సిల్వేనియాలో ఆస్పత్రి కట్టించాడు. ఆ రాష్ట్రంలో ఎవరయినా ప్రజాహిత కార్యక్రమం తలపెట్టి, ప్రజలదగ్గరికి వెళితే "ఈ విషయం బెంజమిన్ ఫ్రాంక్లిన్‌తో చర్చించారా" అతడు ఇందుకు అంగీకరించారా" అని అడిగేవారట! వీధి దీపాలకు కొత్త నమూనాల దగ్గరనుండి తపాలా శాఖ స్థాపన వరకు కృషిచేసిన బెంజమిన్ ఒకచోట— "మీరు మంచి చేయదలచుకున్నదు దానిని పరుషమైన వాక్కుతోగాక చల్లని మాటతో [illegible] మనకిచ్చినది ఒకరినొకరు తెలుసుకోవడానికి. అర్థంచేసుకోవడానికి జ్ఞానంఆర్జించడానికేగానీ వైరుధ్యాలు. వైషమ్యాలు పెంచుకోవడానికి కాదు" అంటాడు. సాహిత్యానికిగాని సభాష [illegible] ఏమి వుండగలదు?

భగవంతుడి సాక్షాత్కారం, పునర్జన్మల మీదకన్న, చర్చికి వెళ్ళడంకన్న మానవ నడత మీద ఎక్కువ నమ్మకం గల్గిన బెంజమిన్ ఫ్రాంక్లిన్ - 'మతగ్రంథాలలో ఆదేశించిన చెడ్డవన్నీ చెడ్డ కాకపోవచ్చు: మంచివన్నీ మంచివి కాకపోవచ్చు వాటి మంచిచెడ్డలు అవి ఆ గ్రంథాలలో వున్నందువల్ల కాక స్వతస్సిద్ధంగా వాటికున్న గుణాలనుబట్టి సంక్రమించినవి అయివుంటాయి. అంచేత ఆయా గుణాలు, నియమాలు - అవే ముఖ్యంకాని వాటిని ఎవరు, ఎక్కడ చెప్పారు అన్నది కాదు మనిషికి మనిషికి మధ్య-సత్యం, నీతి, నిజయితీ—వుంటున్నట్లయితే సంఘ జీవితం హాయిగా వుంటుంది ఈ సూత్రాన్ని నమ్మినందువలననే నా యవ్వనంలో, దూరదేశాలలో, సలహాలివ్వడానికి పెద్దవారెవరూ లేని అనేకానేక సందర్భాలలో నేను ఎప్పుడూ పొరపాట్లు చేయకుండా నెట్టుకు రాగలిగాను' అని వివరించాడు.

- ఆనాటి అమెరికాలో వీట్లు లేకపోలేదు. తాగుబోతులు, దగాకోరులు, అధికార రోగపూరిత బధిరాధక శవాలూ లేకపోలేదు కాని పంకంనుండి పంకజం పుట్టినట్లుగా అంత చీకటికి దాసోహం అనక వెలుగు రేఖయై నిల్చిన బెంజమిన్ ఫ్రాంక్లిన్ ఈనాటి మన చీకటిలో ప్రతి వ్యక్తి ఎలా తల ఎత్తి సలబడాలో చెప్పే దివ్యకిరణం వంటివాడు. ❋

ఆరోగ్యం, మజా, జోరూ తోడు జోడుగా!

బోర్న్‌విటా తీసుకోండి...మనస్సులో వుల్లాసం మరియు ముఖములో సంతోషపు వెలుగులు నింపుకోండి. మీ కుటుంబానికి రుచికరమైన బోర్న్‌విటా యివ్వండి. బోర్న్ విటాలో కోకో, మాల్ట్, పాలు, పంచదార లాంటి పదార్థాలు సమృద్ధిగా వున్నాయి. దీన్ని తయారు చేసింది 100 సంవత్సరాలకు పైగా ఆరోగ్య పానీయాలు తయారు చేయడంలో ప్రత్యేకత గణించిన క్యాడ్‌బరీ వారు.



క్యాడ్‌బరిస్

బోర్న్‌విటా

దీన్లోని మంచి లక్షణాలన్నీ మీకోసం

తక్కువ ధరగల రీఫిల్ ప్యాక్‌లలో కూడా దొరుకుతుంది.

OBM/5532 TL

గోడమీది రాతలు

శశికళ

సామాను ఎక్కించటం పూర్తయింది. లారీ లోంచి బీరువా, డ్రెస్సింగ్ టేబిల్, సైకిల్, వగైరాలన్నీ తలెత్తి బయటి ప్రపంచాన్ని చూస్తున్నాయి.

రహీం కాలుస్తున్న బీడీని చివరిసారి పీల్చి బయటకు విసిరేస్తూ అడిగాడు. "అంతా అయినట్లేనా సార్?"

"ఆఁ" అని సమాధానం యిచ్చాను.

లారీ కాబిన్ సీట్లు తుడిచి రహీం, ప్రయాణానికి సిద్ధం చేస్తున్నాడు. వాణి ఇంట్లో పిల్లలకు బూట్లు వేస్తోంది. పిల్లలు ఇద్దరూ కొత్త ఇంటి మీద ఉత్సాహంతో వున్నారు. లేకపోతే యింత తేలికగా ఏ పనీ చేయటం అలవాటు లేదు వాళ్ళకు. మొండితనం, అల్లరి, పెంకెతనం—వీటితో బాటు కొంత గారం, యివన్నీ అయేసరికి వాళ్ళలో కొంచెం మాట వెంటనే వినటితత్వం పెరిగింది. వాణి బి. ఎడ్. పాసయింది. బి. ఎడ్. లో చైల్డ్ సైకాలజీ కూడా ఓ పాఠ్యాంశమే! కానీ వాణికి తొత్తిగాపిల్లల్ని ఎలా పెంచాలో తెలీదు అనుకున్నా.

బూట్లు వేసుకొని సరోజ నా దగ్గరకొచ్చి అడిగింది—"నాన్నా, లారీ ఎక్కికూర్చోనా?"

"ఎక్కండి" అన్నాను.

సరోజ లారీ ఎక్కబోయింది. మళ్ళీ ఏమనుకొందో ఏమో దిగిపోతూ అంది—"నాన్నా! వన్ మినిట్ నాన్న వాగా ఫ్రెండ్స్ అందరికీ చెప్పి వస్తాం!" నవ్వుతూ "వెళ్ళం" డన్నాను.

సరోజ పరిగెడుతూంటే కూడా ప్రతిమా పరిగెట్టింది. వాణి ఇంట్లోంచి బయటికొచ్చి అడిగింది_"మళ్ళీ వీళ్ళిద్దరూ ఎక్కడికండీ దారితీశారు?"

"ఫ్రెండ్స్‌కి చెప్పి వస్తామన్నారు!"

వాణి నాలుక కొరుక్కుంది.

"నువ్వు చెప్పిరా!....పర్వాలేదు. వెళ్ళిపో లేదుగా మనం!" అన్నాడు వాణికి కొంచెం మానసికంగా బలాన్నిస్తూ.

వాణి వెళ్ళింది. రహీం ఇంజన్ బాయినెట్ తీసి ఏదో చూస్తున్నాడు.

ఇంకా కొన్ని నిమిషాల టైముంది.

ముగ్గురు ఆడవాళ్లు తలోదారిన స్నేహితుల నుంచి వీడ్కోలు తీసుకునేందుకు వెళ్లారు. అంత త్వరగా వస్తారనే నమ్మకం, ఆశా లేదు.

-ఇంట్లో ఏమీ మర్చిపోలేదుకదా, అనిపించింది. ఊరికే కూర్చోటం దేనికని ఇంట్లోకి నడిచాను.

నిన్నటినుంచీ ఇంట్లోని సామాన్లన్నీ సర్దుతున్నాం. దాదాపు ఎనిమిదేళ్ళనుంచీ ఉంటున్న ఇల్లు ఖాళీ చేయాల్సి వస్తోందంటే బాధగా వుంది. ఇంటివాళ్ళన్న పేరేగానీ సోమయాజులుగారితో ఎప్పుడూ ఏ పేచీ ఉండేదికాదు. ఒకే ఊరిలో ఉంటున్నా ఎప్పుడూ



ఆయన ఇటుకేసి వచ్చిన గుర్తూ లేదు. నెల నెలా బ్యాంక్ ఎకౌంట్‌లో అద్దె ఎంతో అంతా కట్టేస్తే సరి! అక్టోబర్ నెల మొదట్లో మాత్రం ప్రతీ ఏడాదీ వచ్చేవాడు. దగ్గరుండి ఇల్లు అంతా సున్నం కొట్టించేవాడు. "వచ్చేవన్నీ పండుగలు. దసరా, దీపావళీ, నాగులచవితి, సంక్రాంతి, ఉగాది–అందుకే ఇల్లంతా శుభ్రంగా ఉండాలి!" అనేవారు.

—సోమయాజులుగారు పోయి అప్పుడే నాలుగేళ్లు కావస్తోంది. ఆయన పోగానే ఇంటి

పెత్తనం రవీంద్రకు వచ్చింది. తండ్రికిపూర్తి విరుద్ధం ఇతను. నాలుగేళ్ళు అయిందేమో, సున్నం కొట్టించి. మొదటి ఏడాది తండ్రి పోయాక ని కొట్టించలేదు. తరవాత ఒకసారి తినపడితే అడిగాను "ఇ టికోసారి సున్నం వేయిస్తే..!" అని. రవీంద్ర నవ్వేశాడు. "వేళ్ళకు పెట్టిన డబ్బు ఇంటికి కొట్టిన సున్నం తిరిగి రావు అని సామెత! అయినా ప్రతి ఏడాదీ దేనికండీ సున్నం" అన్నాడు తేలికగా.

పండిత పుత్రః పరమ శుంఠః అన్నారు. తండ్రీ కొడుకులే! అయినా ఎంత తేడా

ఎన్నిదేళ్ళనుంచీ ఉంటున్నాం కనుక అద్దె ఏటేటా వందల్లో పెంచే అవకాశం లేదు. బహుశా అందుకే కాబోలు, ఇల్లు ఖాళీ చేయమన్నాడు. కొత్త ఇల్లు వెతికి పట్టుకొనేసరికి రెండు నెలల పైనే పట్టింది. అద్దె వంద పెరుగుతోంది—"ఆ వందా పిల్లకే పారేస్తే సరి. ఇక్కడే ఉండొచ్చు" అంది వాణి. అర్థం లేని మాటలు! "అద్దె పెంచటం కాదు. ఇల్లు ఖాళీ చేయండన్నాడు రవీంద్ర. ఇల్లు వాళ్ళది కనుక, మాటా వాళ్ళదే చెల్లుతుంది!

-చెల్లుతోంది కూడానూ"

-ముందు గదిలో పాతకోళ్ళు వగైరాలన్నీ చిందరవందరగా ఉన్నాయి. ఇంతకుపూర్వం ఇవన్నీ ఎక్కడ ఉండేవి? ఏమో-టేబిల్ ఉండేది కనుక దానికింద ఉండేవి కాబోలు!! విరిగిపోయిన సామాను గదిలో చిందరవందరగానే ఉన్నాయి ఆ చెత్తఅంతా తప్పుకొంటూ పక్కనించి కదిలాను

వెనకదే మాకు బెడ్‌రూం, లివింగ్‌రూం, డైనింగ్ రూం అన్నీనూ! గదంతా ఇప్పుడు ఖాళీగా ఉంది.

ఆ గది ఇంత పెద్దదని ఇంతక్రితం నాకు తెలీదు. ఒకపక్కన డబుల్‌కాట్సు, వరో పక్క బీరువా, బీరువాకు, కాట్సుకు మధ్యన డ్రెస్సింగ్ టేబిల్-అన్నీ కిక్కిరిసి ఉండేవి. ఇప్పుడు గదంతా ఖాళీ. డ్రెస్సింగ్ టేబిల్ పక్కనే ఓ కాలెండర్ ఉండేది. ఆ కాలెండర్ ఇప్పుడు నేలమీద ఉంది కాలండర్ అక్కడ తరచు మారుతూ ఉండేది ఇల్లో ఇంకొక చోట ఎక్కడా కనపడకపోయేసు అంతా నాకు అక్కడే కనపడేది. వారం, పదో అయితే పది రోజుల కొకసారి ఓ కాలండర్ వచ్చిపోయేది.

-కారణం ఇపుడు అర్థం అవుతోంది. ఆ కాలండర్ ఉండే స్థలంనిండా కాటుక మరకలు. అంటే డ్రెస్సింగ్ టేబుల్‌ముందు కూర్చొని అలంకరణ యజ్ఞంలో నిమగ్నమయి ఉన్నపుడు కంటికొసలకు కాటుక దిద్దాక ఏం చేయాలో తోచక ఆ వేలిని కాలండర్‌కో క్రింద గోడకో రాసేవారన్నమాట!! కాలండర్ కొంచెం పాత బడగానే, నేను కేకలేస్తానని నాకు తెలియకుండా కాలండర్ మార్చేవారన్నమాట!

నవ్వొచ్చింది నాకు

—కానీ గోడంతా నల్లని మరకలు! చూస్తోంటే ఎవరో కొత్తగా పెయింటింగ్ నేర్చుకుంటూ గీసిన గీతల్లా వున్నాయి నల్లని మరకల మధ్య బాలెన్సింగ్ కోసం కాబోలు అక్కడక్కడా ఎర్రని ఆకుపచ్చ, నీలం—రంగు రంగుల చుక్కలూ వున్నాయి. ఇవన్నీ బొట్లు రంగులు కాబోలు!!

—ఇల్లన్నాక ఎంత నీట్‌గా వుండాలి! అయినా యిలా ఎలా చెత్త చేశారు అనుకొన్నాను.

అక్కడ ఒక్క చోటేకాదు, ఇల్లంతా గీతలు, రాతలు ఎన్నో వున్నాయి. ఇంతక్రితం పరిశీలించలేదు కాబట్టి తెలీలేదు. ఇప్పుడు తెలుస్తోంది.

డ్రెస్సింగ్ టేబిల్ పక్కనే, గోడమీద వాణి వేసిన కొలతలు. మూడు అడుగుల నుంచి ఆరున్నర అడుగుల వరకు అంగుళం అంగుళానికి గీతలు. "పిల్లలు పెరుగుతున్నారో లేదో తెలుసుకోవాలంటే యిదే చిట్కా!" అంది వాణి ఆ రోజున. నాకు నవ్వొచ్చింది."ఏమీ తోచటం

లేవని ఒప్పు ఒప్పుకుంటాను. అంతే కానీ ఇలా గోడలంతా గీతలు గీస్తే కానీ పిల్లల పెరుగుదల తెలీదా ఏం!" అన్నాను.

వాణి క్షణం ఊరుకొని అంది—"పోన్లెండి అలాగే అనుకోండి! సరేకానీ యిలా రండి, పాట, మీకూ నాకూ ఎంత తేడాయో చూద్దాం!"

వెళ్ళాను. పక్కన నిలబడ్డాను. నెత్తిమీద అట్టకాగితం పెట్టి గోడ మీదకు గుర్తుపెట్టింది. తర్వాత తను నిలబడింది నేనూ అలాగే గుర్తు పెట్టాను. నాకన్నా వాణి నాలుగు అంగుళాలు చిన్నగా వుంది "నాలుగు అంగుళాలే! అంత వుందా! ఈ కొలతలు తప్పుగా గీసి వుంటున్నాను" అంది వాణి తను అంత పొట్టి అని ఒప్పుకోవటానికి యిష్టపడక.

"రా! కావాలంటే పక్కన నిలబడి చూస్కో! నువ్వు ఎలాగైనా పొట్టిదానివే" అన్నాను.

వాణి దగ్గరకు వచ్చి నిలబడింది. పెళ్ళయి ఐదేళ్ళు దాటినా వాణి పక్కన నిలబడితే యింకా గిలిగింతే "మీకన్నా నేను పొట్టే...." అంటూ వాణి యింకా ఏదో చెప్తోంది. నేను వినలేదు. ఆ రోజు ఆఫీసుకు నాగా!!

గుర్తొచ్చి నవ్వుకున్నాను.

—డ్రస్సింగ్ టేబిల్ పక్కన పిల్లలు పుస్తకాలు పెట్టుకొనే అలమారు వుంది. ఆ అలమార లోపల ఎన్నెన్నో బొమ్మలు వుండేవి. గోడ మీదంతా పుస్తకాల్లోని రంగు రంగుల బొమ్మలు అంటించి వున్నారు—

—ఆ రోజు నేను ఆఫీస్ నుంచి వచ్చే సరికి పిల్లలు ఇద్దరూ టేబిల్ మీద కూర్చొని గోడమీద కాగితాలు అంటిస్తున్నారు. గమ్ బాటిల్ ఒంపేసి వుంది ఒక పక్కన, మరో పక్కన కత్తెరతో ఇరట్లో వున్న పుస్తకాల్లోని రంగు రంగుల కాగితాలన్నీ జాగ్రత్తగా చింపి పోగులు పెడుతున్నారు. నాకు ఒళ్ళు మండి పోయింది.

—పుస్తకాలు చింపటం ఎంత చెడ్డ అలవాటు! ఇలా పుస్తకాలన్నీ చింపుకొంటే ఎలా? ఎప్పటికి వస్తుంది వీళ్ళకు బుద్ధి? పైగా చింపుతున్న వన్నె రీడర్స్ డైజస్ట్ పుస్తకాలు! అవంటే ఎంత యిష్టం నాకు!

పట్టరాని కోపం వచ్చింది నాకు- "చేస్తున్న చెత్త పని యిదా చదువూ, సంధ్యా లేకుండా!" అంటూ ఇద్దర్నీ చెరో నాలుగు వడ్డించి కూర్చోపెట్టాను.

బిక్క మొహాలు వేసుకొని సరోజా, ప్రతిమా ఓ మూల కూర్చొని ఏడుస్తున్నారు.

"ఏదీ? ఆ మహారాణి గారు?" అనడిగాను.

"అమ్మ కూరలకు వెళ్ళింది" అన్నారు వాళ్లు.

వాణికి కొంచెం గట్టిగా చెప్పాలనిపించింది, పిల్లలు ఏం చేస్తున్నారో పట్టించుకోకపోతే ఎలాగ అని!

వాణి వస్తోందని ఆ జోళ్ళ చప్పుడుతోనే తెలుస్తోంది. అడుగు నుంచి అడుగు ఎత్తి వేయక నేలకు జోళ్ళను రాస్తూవస్తుంది వాణి. రాగానే విరుచుకుపడ్డాను. "ఏమిటిదంతా?" అని. పిల్లలకు మంచి అలవాట్లు నేర్పకపోతే ఎలా? అని అడిగాను. కొత్తగా యిలా అశ్రద్ధ చేస్తే ఎలా అన్నాను. అన్నీ వింది వాణి. పిల్లలను కొట్టానన్న సంగతి గ్రహించింది ఏమీ అనలేదు వెళ్ళిపోయింది వంటింట్లోకి అన్నం తినేసి, రాత్రి పడుకొన్నాక పక్కకి చేరాక అంది "పిల్లలంటే వాళ్ళు, ఏ అల్లరీ చేయకుండా వుండాలంటే ఎలా? వాళ్ళకూ కొంచెం స్వేచ్ఛ వుండాలా, వద్దా? అది చెయ్యొద్దు ఇదిచెయ్యొద్దు అనటమే అయితే ఎలా? ఇంట్లో మిలటరీ క్యాంప్ పెట్టకూడదు. ఏదో చూసీ చూడనట్లు వుండాలి కానీ యిలా వద్దండీ, ఆలోచించండి మీరే!"

-వాణి బి.ఎడ్ చదువు నాకు ఇప్పుడు అర్థమయింది నిజమే, ఇంట్లో వాళ్ళని ఏ పనీ చేయకూడదంటే, తప్పే. గోడమీద రాయ

కూడదు. గోడలమీద కాగితాలు అంటించరాదు. గోడలకు మేకులు కొట్టకూడదు. అన్నీ కూడదే? మరి ఎలా? ఇంకేం అల్లరిచేయాలి వీళ్ళు? ఆలోచిస్తోంటే తోస్తోంది. ఇంట్లో నేనో పెద్ద సైన్యాధ్యక్షుడిలా ఉంటున్నానని. ఇంట్లోనివాళ్ళంతా సైనికుల్లాగానే ఉంటున్నారు. ఎటొచ్చీ నేను ఉంటున్నంతసేపూ. నేను ఇంట్లోంచి బయటకు కదలగానే ఇల్లు ఎలా ఉంటుందో నా ఊహకు అందుతూనే ఉంది-నవ్వొచ్చింది.

"సారీ వాణీ-తప్పు నాదే!"

"పోనీండి-ఏదో పిల్లలు-చూసీ చూడనట్లు పోవాలి- అంతేకానీ"అంది వాణి "పైగా వాళ్లు చింపిన కాగితాలు నేను ఇచ్చినవే. రీడర్స్‌డైజెస్ట్‌లో అడ్వర్టయిజ్‌మెంట్స్ వున్న పేజీలె తీసి ఇచ్చాను. అవే అంటించుకున్నారు. ఇక గమ్ అంటారా?-ఏదో ఒలికిపోయి ఉంటుంది" అంది వాణి.

పిల్లలకేసి చూశాను. ఇద్దరూ ఒకరిమీద ఒకరు చెయ్యి వేసుకొని పడుకొని ఉన్నారు. నిద్రలో ఎంతటి ప్రశాంతత! నాకు జాలి వేసింది. అనుకోకుండా కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

మర్నాడు లేవగానే అన్నాను-"ఇదుగో, మీరు పుస్తకాలు పెట్టుకునే అలమారులో మీ ఇష్టం ఏమైనా చేసుకోండి! అంతేకానీ ఇల్లంతా కాగితాలు అంటించద్దు. సరేనా?" అన్నాను-దానికి పర్యవసానం ఈ రంగురంగుల కాగితాలు గోడనిండా!

తలుపు వెనక ఏమైనా ఉండిపోయాయేమో అని తలుపు తీసి చూశాను ఏమీ లేవు. కానీ గోడమీద అన్నీ అక్షరాలే! చిన్నచిన్న అక్షరాల నుంచీ తాటికాయలంత అక్షరాలు 'ఎ' నుంచి 'జెడ్' వరకూ. కొన్ని బొమ్మలు, బొమ్మలకింద కాట్, రాట్, డాగ్ అని ఆ బొమ్మల పేర్లు. ఆ పేర్లు లేకపోతే వాటిని గుర్తు పట్టటం కష్టం!-బొమ్మలన్నీ కొంచెం మాసిపోయి ఉన్నాయి.

ఆ సంఘటన గుర్తు వచ్చింది-ఆరోజు రాత్రి నిద్రకు పోయేటప్పుడు తలుపు వేస్తూ ఉలిక్కిపడ్డాను. తెల్లటి గోడంతా ఖరాబయిపోయింది నిన్నటివరకూ లేని అక్షరాలు గోడలనిండా ఉన్నాయి.

పిల్లలకేసి చూశాను. ఇద్దరూ నిద్రపోతున్నారు. కోపం కొంచెం తగ్గిందికానీ, వాణిని మాత్రం అడిగాను. "ఏమిటి ఇదంతా?"

"ఎలిమెంటరీ స్కూల్!" అంది వాణి నవ్వుతూ.

"అంటే?"

"అంటేనా ఈరోజు పిల్లలు ఇంట్లో స్కూలు పెట్టారు ప్రతిమగాడేమో టీచరట. చేతిలో బెత్తం పట్టుకొని పిల్లలందరి మీదా ఒకటే అజమాయిషీ. అందర్నీ సరిగ్గా చదవమంటూ మన ప్రతిమే అక్షరాలు రాసింది గోడమీద!" అంది వాణి

నాకు చిర్రెత్తుకొచ్చింది. "అంటే అప్పుడు నువ్వు ఇక్కడే ఉన్నావన్నమాట!"

"ఆఁ-చూస్తోంటే ఎంత ముద్దొచ్చిందో చెప్పలేను."

"ఎడవలేకపోయావ్! పిల్లలు అల్లరి చేస్తోంటే ముచ్చట వేసిందిట చెప్పటానికి సిగ్గు లేకపోతే సరి!"

"పిల్లలు అల్లరి చేయకపోతే నేనుచేస్తానా ఏమిటి? అంది వాణి.

"చూడు గోడంతా ఎంత ఖరాబయిందో!"

"అవును. అయిందీ. తలుపు వెనకే కదా రాశారు అని ఊరుకున్నాను."

"ఛీ ఛీ-పిల్లలు ఇల్లు పాడు చేస్తోంటే ఎలా ఊరుకొన్నావ్?"

"దానివల్ల కొంపేమీ మునిగిపోలేదుకనుక!"

"కొంప మునిగిపోలేదు. మురికి అయిందికదా!-" అన్నాను తీవ్రంగా. వాణి ఏమీ అనలేదు. తను అనకపోవటంతో ఆ రోజంతా

దూరంనుంచైనా దగ్గరనుంచైనా
మీకు మీరే చూడచ్చు...

నిరాలా
ఉతుకు తెల్లగా
ప్రకాశవంతంగా

అంతేగాక, నిరాలా సున్ని
తంగా, మరిమెత్తగా
ఉతుకుతుంది. నిరాలా
యొక్క సమృద్ధమైన,
సున్నితమైన నురగ మీ
బట్టలకూ ఎంతో అనువైనది.

బట్టలు ఎక్కువ కాలం
మన్నకుండా చేసే ఇతర
రసాయనిక
ఉత్పాదనలలాగ
కాకుండా, నిరాలా
మీ బట్టలపై శ్రద్ధ
చూపిస్తుంది. ఇక మీ బట్టలు
పూర్తి కాలం అలాగే ఉంటాయి.
మీ బట్టలిక ఎక్కువ కాలం మన్ను
తాయి. నిరాలాతో ఉతకండి. అదే
మీకు సరియైన సబ్బు



సరియైన ధరలో
సరియైన సబ్బు

నిరాలా
సబ్బు

ARMS-TIL N-13-190-TL

A quality product of **Tungabhadra Industries Ltd.** Kurnool.

ఇద్దరమూ ఏమీ మాట్లాడ కోలేదు. ఆతర్వాత రోజున ఇంట్లోంచి బయటకొస్తూంటే వాణి నెమ్మదిగా అంది."పిల్లలకు ఒక బ్లాక్ బోర్డ్ కొని తెచ్చి ఇంట్లో పడేయండి. వాళ్ళు దాని మీదే రాసుకుంటారు. ఇంకా కొంతకాలం ... కూడాను ఇద్దరి చేతులూ కట్టి కూర్చో పెడుతుంటాను. ఇంక ఏ అల్లరీ చెయ్యరు వాళ్ళు!"

ఉలిక్కిపడ్డాను. వాణి చాలా బాధపడిం దన్నమాట! ఎందుకిలా? నాకు తెలీకనే నేను ఎందుకిలా అవుతున్నాను? పిల్లల అల్లరిని ఎందుకు అర్థం చేసుకోలేకపోతున్నాను? అను కున్నాను.

ఆరోజు సాయంత్రం ఇంటికి వెళ్ళేటప్పుడు గుర్తున్నా నేను బ్లాక్ బోర్డు కొని తీసుకువెళ్ళ లేదు.

ఆ సంఘటన నాకు బాధకలిగించింది. ఓ విధంగా కనువిప్పులా అయిందేమో!

బయట నుంచి రహీం హారన్ మోగిస్తు న్నాడు. అదే ఆదజాబా అంతా తిరిగి వచ్చేసిందేమో!

ఇల్లంతా ఆప్యాయంగా యింకోసారి కళ్ళతో తడిమి చూసుకొన్నాను. ఒకమూల కాఫీ ఒలికిన ఉంది. ఒకపక్క గోడమీద అంకె లేవో రాసి ఉన్నాయి. మరోపక్క 'ఈ రోజు నుంచీ నీళ్ళు వాడుక మొదలు!' అని రాసి ఉంది నిజానికి ఆరోజు నుంచే పాలవాడుక మొదలు! ఇంకో పక్కగా గోడమీద ఓ చిన్న బొమ్మకోసం కొట్టిన మేకు గుర్తు, ఆ బొమ్మను ఖజురహో వెళ్ళినప్పుడు కొన్నాం!! ప్రతి అంగుళమూ ఏదో కథ చెప్తోంది ప్రతీ గీత, రాతా ఏదో సంఘటనను గుర్తు చేస్తోంది. కొన్ని గిలిగింతల్నీ, కొన్ని పుల కింతల్నీ కలగ చేస్తోంటే, కొన్ని మనసు లోని ఏదో తప్పును గుర్తు చేస్తున్నాయి.

ఇన్ని జ్ఞాపకాలను తప్పించుకొని వెళ్ళాలి కాబోలు, అనుకొన్నాను బాధగా

రహీం మళ్ళీ హారన్ మోగించాడు.

కదిలాను. బయటకు వచ్చి తాళంవేసి తాళంచెవి పక్కింటి వాళ్ళకు ఇచ్చాను.

వెళ్లొస్తామని చెప్పి లారీలో ఎక్కాము.

రహీం స్టార్టు చేసి కొత్త ఇంటిదగ్గర ఆపాడు. ముందు దిగి జేబులోంచి తాళంచెవి తీసి ఇంట్లోకి అడుగు పెట్టాను. ఇల్లంతా ... గోడలన్నీ ...టుగా ఉన్నాయి.

నిన్న ఈ యింటికి సున్నం వేయిస్తూ ఇంతకీతం ఉన్నవాళ్లను ఎన్ని అను కొన్నానోగదా. ఇల్లంతా ఇంత ఇసిగా ఉంచారేం అనుకొంటూ గోడల ఒడా అన్నీ గీతలు, మరకలు, మేకులు కొట్టిన గురుల - ఒళ్ళు మండింది. ఇల్లు నాశనం చేశారను కొన్నాను—కానీ తప్పు!—అలా తప్పుగా అనుకొన్నందుకు బాధపడ్డాను.

మేం ఖాళీ చేసి వచ్చిన ఇంట్లోకి రేపు మాపో కొత్తవాళ్లు వచ్చి దిగుతారు. ఇల్లంతా చెత్తగా ఉందనకొని సున్నం కొట్టిస్తారు కాబోలు-మా జ్ఞాపకాలు తుడిచివేస్తూ!

నాకు బాధ కలిగింది. పిల్లలు కొంచెం పెద్దవాళ్లయ్యారు ఇప్పుడు ఇంక గోడలమీద రాస్తారో. నాన్న కొడతాడని రాయరో?

పిల్లలు గోడ మీద రాయకపోతే ఇప్పటి ఈ సున్నం గోడలా జీవితమూ వెలవెల పోతుందేయో ఏ జ్ఞాపకాన్నీ ఉంచక! వద్దు. నాకు ఆ శిక్ష వద్దనిపించింది.

వాణి ఇంట్లోకి వస్తూ అడిగింది-"ఏమిటి అలా ఆలోచిస్తున్నారు."

వాణికి నేనేమీ జవాబు ఇవ్వలేదు. నా దృష్టి అంతా ప్రతిమ చేతిలోని పెన్సిల్ మీద ఉంది. లారీలోంచి దిగాక ఎప్పుడు మొదలు పెట్టిందో, గోడమీద అప్పటికే ఇంగ్లీషులో "పి. ఆర్. ఎ" అంటూ రాస్తోంది.

నా దృష్టి గమనించి వాణి ప్రతిమని కేక వేయబోయింది.

నేను వాణిని వారించాను ఊరుకో, పిల్లలే కదా అన్నట్లు!

-జీవితంలో కొత్త ఇల్లు, కొత్త ఆలోచన లకు, కొత్త అనుభూతులకు స్వాగతం చెబు తోంది

-మేం ఇంట్లోకి నడిచాం



ప్రకృతి రహస్యం కనుగొనబడింది!



ఇది సహజంగా, మృదువుగా మీ వంటి ఛాయను పెంపొందిస్తుంది

ఫెయిర్ అండ్ లవ్లీలో గల ఒక ప్రత్యేకమైన పదార్థం చర్మం లోపల పనిచేస్తుంది. అదీ సహజంగా, మృదువుగా, సురక్షితంగా. అంతేకాదు, ఫెయిర్ అండ్ లవ్లీ మీ చర్మాన్ని బయట నుంచి కూడా సంరక్షిస్తుంది. రివిలోని సూర్య కిరణాలను వడబోసే పదార్థాల మిశ్రమం, మీ చర్మం ఎండవల్ల నల్లబడకుండా కాపాడుతుంది. అయినప్పటికి సూర్య కిరణాలలోని ఆరోగ్యమంతటినీ మీరు పూర్తిగా పొందగలుగుతారు. ఫెయిర్ అండ్ లవ్లీని రోజూ గనక వాడితే, 6 వారాలలో మీ శరీర ఛాయను ఇతరులు మెచ్చేలాగ ఎర్రబరుస్తుంది.





ఫెయిర్ అండ్ లవ్లీ — నల్లని చర్మాన్ని ఎర్ర బరపడం కోసం సున్నితమైన తీరు

హిందూస్థాన్ లివర్ వారి విశిష్ట ఉత్పత్తి

లింటాస్-FALOV. 10-1710 TL.

పన్నులు
సకాలంలో చెల్లించండి

- వడ్డీ, జరిమానా పడవు
- ఆందోళన, ఆదుర్దా ఉండవు
- అది సత్పౌరుని లక్షణం
- దేశ నిర్మాణానికి సాధనసంపత్తులు సమకూరుతాయి.

పన్ను చెల్లింపులకు ఆఖరుతేదీ వుంది

అయినా

ఆఖరు తేదీవరకు ఎదురుచూడటమెందుకు

ఆలస్యం అపరాధానికి దారితీయవచ్చు

పన్నులు సరిగా చెల్లించండి

దేశాన్ని శక్తివంతం చేయండి

జారీ చేసినవారు :

డైరెక్టర్ ఆఫ్ ఇన్స్పెక్షన్



(రిసర్చ్, స్టాటిస్టిక్స్ అండ్ పబ్లికేషన్స్)

ఇన్‌కంటాక్స్ డిపార్టుమెంట్

న్యూఢిల్లీ-110001

80/307



గోవిందరాజు సీతాదేవి

సాయంకాలం ఆరుగంటలు కావస్తోంది. భాగ్యనగరం విద్యుద్దీపాలతో వెలిగిపోతూ వుంది. సిటీబస్సులూ, ఆటోలూ, రిక్షాలూ నిర్విరామంగా తిరుగుతున్నాయి. జనం హడావుడిగా వెడుతూ వస్తూ వున్నారు. ఎర్రమంజిల్ కాలనీకి పంజగుట్ట పోలీస్ స్టేషన్‌కి మధ్యలో వున్న ఆర్థోపెడిక్ హాస్పిటల్ మెయిన్‌గేటుకి కుడిపక్కగా వున్న పుస్తకాల షాపులో అన్నిరకాల వార, మాస పత్రికలూ, సినిమా పత్రికలూ ఆర్చీలు ఆర్చీలుగా కట్టబడి వున్నాయి.

బియ్యే ఫైనలియర్ చదువుతూన్న ఇరవై యేళ్ళ అనిత ప్రతిరోజూ ఈ షాపుకి వస్తూ వుంటుంది. తను కావాలనుకున్న పత్రిక తీసుకుని వెళ్ళిపోతూవుంటుంది. ఈరోజూ అలాగే వచ్చింది. తనలానే పత్రికలకోసం వచ్చే అమ్మాయిలను చూస్తూ కాస్సేపు అక్కడ నిల్చుని కాలక్షేపం చేయటం అనితకి అలవాటు. ఈ అలవాటు పొరబాటు అయి యింకా స్సేపు నిల్చుంది. తర్వాత తనకి కావల్సిన ఫిల్మ్

పేపర్ తీసుకుని షాపు యజమానికి డబ్బిచ్చి వేసి ది వరుసలుగా పేర్చిన 'సితారా' పేజీలు గాలికి రెపరెపలాడుతూంటే ఆగి అటూ ఇటూ తిప్పి చూడసాగింది.

"[illegible]! [illegible]! బాకీ [illegible]" వెనకనుంచి పాటలా రెండు గొంతులు వినిపించినట్లుగా వినిపిస్తున్నాయి. టక్కున తలతిప్పి చూసింది. ఇద్దరు పదిహేనేళ్ళ కుర్రాళ్ళు యిద్దరు కరిభుజాల మీద ఒకరు చేతులు వేసుకుని ఉన్నగా పాడుతూ పాడుతూ అనిత వెనక్కి తిరిగి చూసేసరికి పాట ఆపేసి పత్రికలు చూడసాగారు ఒకడు లావుగా పొట్టిగావున్నాడు. ఒకడు సన్నగా పొడుగ్గా వున్నాడు చదువుకుంటూన్న కుర్రాళ్ళలాగే వున్నారు ఈ యిద్దరు కుర్రాళ్ళు అనితని యేడిపించటం ఈ రోజు కొత్తకాదు. దాదాపు వారం రోజులుగా సాగుతూనే వుంది. షాపు యజమాని వీళ్ళను గమనిస్తూ కూడా బుద్ధిమంతుల్లా నిలబడటం అతను తన పనిలో హడావుడిగా వున్నప్పుడు యికిలిస్తూ సకిలిస్తూ వికారవేషాలు వెయ్యటం పాటలు పాడటం కొంతదూరం వరకూ వెంబడించి రావటం జరుగుతూనే వుంది వీళ్ళ చేష్టలకి అనితకి బుస్సున కోపం వస్తూనే వుంది. అయినా తనని తాను నిగ్రహించుకుని వెళ్ళిపోతూవుంది అలాగే ఈ రోజూ వాళ్ళని కొరకొరా చూసి తిరిగి సితారా చూడసాగింది. ఓ నిమిషం నిశ్శబ్దం తర్వాత మళ్ళీ పాట ప్రారంభమైంది.

"చూడ సక్కని.. సిన్నదీ..."

అనితకి ఈ రోజు యెందుకో చాలా చికాకుగా వుంది శాంతం తెచ్చుకోవాలని ప్రయత్నిస్తున్నా బుస్సున కోపం వస్తోంది.

వెధవలు, గాడిదలు, మూర్ఖులు, రాస్కెల్స్... ఈ మగ వెధవలకి బొత్తిగా బుద్ధి వుండదు. వయసులో వున్న ఆడపిల్ల కనిపిస్తే చాలు.... యేదో ఒకటి అంటూ యేడిపిస్తూ వెంటపడటం అంటురోగంలా వ్యాపిస్తోంది. అనుకుని పళ్ళు కొరుక్కుంది.

నాలుగు రోజుల క్రితం కూడా యిలాగే కోపం వచ్చినా అణుచుకుని ఓ స్నేహితురాలిని సలహా అడిగింది ఆ అమ్మాయి అనితని శాంతపరుస్తూ అంది అనితా! యేనుగు దారిన వెళుతుంటే కుక్కలు మొరుగుతూ వుంటాయి. అయినా ఏనుగు నడ[illegible] లేకుండా అలా వెళ్ళిపోతూనే వుంటుంది నువ్వూ వాళ్ళ వైపు చూడకు. పాటలు పాడీ పాడీ నోరు నొప్పెట్టి వాళ్ళే పోతారు" అంది మేరీ

"ఇదే ఉత్తమమైన మార్గం" అనుకుని మేరీ సలహాని అక్షరాలా పాటించటానికి ప్రయత్నిస్తోంది కానీ ఈరోజు కోపాన్ని ఆపుకోలేకపోతోంది.

చీకటి పడుతూన్నది కూడా త్వరగా ఇంటికి వెళ్ళటం మంచిది అనుకొని పత్రిక వదిలి ఇంటిముఖం పట్టింది. మెయిన్‌రోడ్డు వెంట కొంతదూరం నడిచి ఓ చిన్న సందులోకి మళ్ళింది. అక్కడ వాళ్ళ కొత్త ఇల్లు లోపలగా వుంటుంది చుట్టూ యిళ్ళులేవు యిప్పుడిప్పుడే ఒకటీ రెండు యిళ్ళు కట్టే ప్రయత్నంలో పునాదులు తీసినవీ సగం తీస్తున్నవీ వున్నాయి.

అనిత యిక్కడివరకూ వచ్చింది. రోడ్డు లైట్లు వెలగటంలేదు. అందువల్ల చుట్టూ చీకటిగా వుంది. ఆ దారి వెంట యెవరూ నడవటం లేదు.

"అమ్మయ్య! వాళ్ళు వెళ్ళిపోయినట్లున్నారు. యింక ఫర్లేదు" అనుకుని అలవాటు అయిన దారి వెంట వేగంగా నడవసాగింది. కాస్త దూరం నడవకముందే ఆ కుర్రాళ్ళు యిద్దరూ యెటునించి వచ్చారో దారికి అడ్డంగా నిల్చుండిపోయారు. ఇహిహీ అంటూ ఇకిలించసాగారు.

అనిత ఆశ్చర్యపోయింది క్షణం.

అనితా! యెన్నాళ్ళిలా నీ చుట్టూ తిరగడం .... యెన్నాళ్ళు మాట్లాడవు ... యెన్నాళ్లు యిలా ఏడిపిస్తావు . నిన్నే మేమిద్దరం గాఢంగా ప్రేమిస్తాం....నువ్వూ



అంటూ పొట్టివాడు వరి దగ్గరికి వచ్చే ·డ.

"అనితా నీ జాకెట్ మీద గొంగళి పురుగు గాకు .... తోంది ... తీసేస్తా .... వు డు" ్క్కగా వున్నవాడు చేత్తో తీయబోతున్నట్లు టిస్తూ చెయ్యివేశాడు.

అనితకి ఆగ్రహం ముంచుకు వచ్చింది. ముఖం ఎర్రబడిపోయింది ఆవేశంతో. క్షణం గ్రహాంగా లబడిపోయింది

"రాస్కెల్ చెయ్యి వేస్తావురా!" అంటూ ్కే ఒక్క దెబ్బ కొట్టింది.

"బాబోయ్ చచ్చాను ... దేవుడాచచ్చాను" అంటూ వెనక్కి వెళ్ళబోయి ఆ క్రితరోజు కుర్సిన వాన నీళ్ళతో నిండిన పునాదిగోతిలో పడిపోయాడు యిది చూసిన రెండో వాడికి పౌరుషం ముంచుకొచ్చింది

"యేయ్ నీకెంత పొగరే ఆడదానివి యేడుస్తూ కూలబడక మకే యెదురు తిరుగుతావా! చూడు నిన్ను యేంచేసానో! నిన్నేం చేసినా నీకు దిక్కెవరో చెప్పుకో అంటూ యేదేదో వాగుతున్నాడు.

అనిత రాయిలా నిల్చుని ఓక్షణం చూసింది. వాడికి ధైర్యం వచ్చింది.

"ఇహిహీ-యేంపిల్లా గు డెజారిపోయిందా! చూడనీ యెక్కడికి జారిందో" అంటూ ముందుకు రాబోయాడు. అంతే వాడి చేతిమీద రెండే రెండు దెబ్బలు వేసింది. వాడు గూడు వూడిపోయినంతగా కెవ్వువన్నాడు.

"బాబోయ్! నీకు 'కరాటే' వచ్చా! నా చేయి విరిగిపోయిందే ఈ సంగతి తెలిస్తే నీ జోలికి వస్తే ఒచ్చేవాళ్ళం కాము. నువ్వు ఆడదానివి కావు రాక్షసివి, లంకిణి, దెయ్యానివి" అంటూ వాగుతూంటే వరో రెండు తగలనిచ్చింది. వాడు "బాబోయ్ చచ్చాను" అంటూ వెనక్కి తిరిగి చూడకుండా పారిపోయాడు. పునాదిగోతిలో పడ్డ వాడు పైకి రావటానికి ప్రయత్నిస్తూ తడిమట్టి జారి బురదనీళ్ళలో మునుగుతూ తేలుతు న్నా.

"చావు వెధవా, నీలా టివాళ్ళకి ఈ శాస్తి కూడా చాలదు. తుపుక్కున వాడి ముఖాన వుమ్మేసింది వెనకనించి వస్తూన్న ముసలి మేష్టారు వస్తూ పలకరించారు. (అనిత వాళ్ళ ఇంట్లోనే అద్దెకున్నారు ఆయన).

"అనితా! చీకట్లో యెక్కడినించమ్మా వస్తూన్నావు! యెవడో వెధవ వగరుస్తూ పారిపోతున్నాడు! అదేమిటి నీ ముఖం అలా అయిపోయిందమ్మా ఆ గాడిద నన్నేమన్నా అనలేదుగదా!" ఆతురతగా అడిగారు మాష్టారు.

జరిగిన విషయం అంతా మూడు ముక్కల్లో చెప్పేసింది అనిత అంతా విన్నారు.

"ఆ"....ఆశ్చర్యంగా చూడసాగారు.

"మాష్టారూ మీరు ఓసారి నాతో న్న మాటలు నా చెవుల్లో యిప్పుడు ప్రతిధ్వనిస్తూన్నాయి. అవేవంటే"-అనితా తోడేళ్లు, గుంట నక్కలూ, నరరూపరాక్షసులలాంటి మగాళ్లు నిండివున్న నేటి సమాజంలో స్త్రీకి రక్షణ లేదమ్మా. ఈ రక్షణ 'లేదు' 'లేదు' 'కావాలి' 'కావాలి' అంటూ పూరేగింపులూ మీటింగులూ అర్థింపులూ చేస్తే వచ్చే రక్షణ యెందరిని రక్షించగలుగుతుంది! ఈ సృష్టిలో ప్రతి ప్రాణీ తనని తను రక్షించుకోవల్సిన అవసరమే వస్తే ప్రాణాలు ఒడ్డి పోరాడుతుంది. కానీ స్త్రీ యేం చేస్తోంది? తను అబల. ఓ మగాడొచ్చి రక్షించాలని వాపోతుందే తప్ప మరేం చెయ్యటం దు. ఇది పిచ్చితనం అనితా! ఈకాలంలోని స్త్రీకి పిరికితనం లేదు. అవసరం ఏ తనని తను రక్షించుకునే ప్రయత్నంలో కొంత శిక్షణ పొందవల్సిన అవసరం యెంతో వుందమ్మా ఇందుకు చాలా మార్గాలువుంటాయి. కరాటే, వగైరా వగైరా. అది నువ్వు నేర్చుకో" అంటూ ప్రోత్సహించారానాడు. అదెంతో వుపకరించిందీనాడు. మాష్టారూ మీకు కృతజ్ఞతలు యెలా చెప్పాలో అర్థం కావటం లేదు".

"పిచ్చితల్లీ నాకు కృతజ్ఞతలెందుకమ్మా. నువ్వు పిరికి మొఖం వెయ్యకుండా ధైర్యంగా నిలబడ్డందుకు గర్వంగా వుంది. అయితే




ఆ దుర్మార్గుల్ని తరిమి కొట్టానుకదా అని నువ్వే వైరాగ్యంగా వుండకూడదు "

"యేం చెయ్యమంటారు చెప్పండి"

"అనితా మన చుట్టూ వున్న సమాజాన్ని చూస్తే ఓ సత్యం అర్థమవుతుంది. చూడూ తప్పు చేసిన యెందర్నో పట్టి బంధించి న్యాయస్థానానికి అప్పగిస్తున్నారు. పోలీసులు న్యాయస్థానం వారి వారి కేసులని విచారించి చట్టం ప్రకారం శిక్ష విధిస్తోంది. అయితే ఈ శిక్షలు అనుభవించిన ప్రతి ముద్దాయీ తను చేసిన తప్పుకి పరివర్తన చెందుతున్నాడా? లేదు. నూటికి యెనభైమంది తెల్సుకోవటం లేదు. పైగా శిక్షవిధించిన న్యాయాధికారిమీద పగబడుతున్నాడు! వీలు చిక్కితే హత మారుస్తున్నాడు. ఇలా యెందుకు జరుగుతూన్నది? ఇలాంటి మనుషులే సమాజానికో 'బెడద'గా తయారైనారు. వీళ్ళని యెవరు మార్చగలరు? మార్చుకోవాలంటే మనిషి మనిషికీ చదువూ సంస్కారం కావాలి. యివి వున్న మనిషి తప్పు చెయ్యడు, తెలియక చేసినా పశ్చాత్తాపపడతాడు. మరోసారి తప్పు చెయ్యడు. పురుషులలో యిలాంటి పరివర్తన కలిగినాడుగానీ స్త్రీకి రక్షణలేదు. ఆ కాలం వచ్చే వరకూ స్త్రీ తనని తను రక్షించుకునే ప్రయత్నంలో వుండితీరాలమ్మా"

ముసలాయన ఆయాసపడుతూ పడుతూ చెప్పిముగించాడు

"మేష్టారూ మీరు చెప్పింది నిజం" అని ఓ త్రిపల్కింది అనిత

"ఈ కాలం ఆడపిల్లలు ధైర్యవంతులూ సూక్ష్మగ్రాహులూ అని నా నమ్మకం సరే పొద్దుపోయింది- పదపోదాం"

అనిత భుజం ఆసరాగా చేసుకుని నడవ సాగారు మాష్టారు. అనిత చీకటిలోంచి వెలుగులోకి నడవసాగింది.



కామధేను సిల్క్స్ (ప్రై)

బీసెంట్ రోడ్
విజయవాడ-2
ఫోన్: 62420



సరసమైన ధరలలో_కంచి, ఆరణి, ధర్మవరం
పట్టుచీరలకు ప్రసిద్ధి!

భారత దళిత జనజీవన సరసిలో

వికసించిన అగ్ని పుష్పం

డా॥ అంబేద్కర్ !

దళితజాతుల వైతాళికుడు అంబేద్కర్

రచన : శ్రీ మండవ శ్రీరామమూర్తి, శ్రీ పోలు సత్యనారాయణ


వెల : పది రూపాయలు

కాపీలకు : జయంతి పబ్లికేషన్స్, ఏలూరు రోడ్డు, విజయవాడ-2.

నువ్వు దళితజాతి వాడివిగా పుట్టావు ఆదీ కడ సంతానంగా, 14వ వాడివిగా. తండ్రి చిన్న మిలిటరీ ఉద్యోగి. తొమ్మిదో ఏట మొదటి క్లాసులో చేరతావు మిగతా పిల్లలు బెంచీలమీద, నువ్వు నేలమీద. నిన్ను టీచర్లు ఏమీ ప్రశ్నలడగరు. నీకు సంస్కృతం నేర్పరాదు. ఒకసారి క్లాసులో ఏ కుర్రాడూ చెప్పలేని లెక్క తప్పనిసరై నిన్ను అడిగే సరికి పొంగిపోయావు. కాని ఆ లెక్క చేసి చూపించటానికి జాతి పిల్లలు నిన్ను బ్లాకు బోర్డు దాక వెళ్లనివ్వరు కకిగోలచేసి నిన్ను మధ్యలో ఆపేశారు-బోర్డు మైలపడుతుందని, దాని వెనకాలే తగిలించిన తమ భోజనాలు మైలపడిపోతాయని!

ఇంత మాత్రపు నీ చదువు కొనసాగించటానికి, నీ అన్న ఆనందరావు చదువు మానాలి. మంగలి నీకు క్షురకర్మ చెయ్యడు నడవలేక నువ్వూ, అన్నా ఒక ఎడ్లబండి ఎక్కితే, మధ్యలో బండివాడు నీ కులం తెలుసుకుని నిన్ను బండిమీదనుంచి దింపేసాడు దారిమధ్యలో దాహానికి నువ్వు మంచినీళ్ళు అడిగితే-సంపన్నులు నీకు మురికిగుంట చూపించారు బరోడా మహారాజు నిన్ను చేరదీసి రక్షణశాఖ కార్యదర్శి పదవిస్తే, నీ ప్యూన్లు నీకు ఫైళ్ళు అందించరు నీ బల్ల మీదకి విసురుతారు!

ఇట్లాంటి నువ్వు అమెరికా కొలంబియా నించి ఎమ్మే పిహెచ్ డి., లండను నించి డిఎస్సీ, బారెట్లా పట్టా లెట్లా సంపాదించావయ్యా, అంబేద్కర్ మహాశయా! ఒకవేపున



భూమి గుండ్రంగా వుంది !

అనివార్యమైన కారణాల వలన ఈ సంచికలో వీనాదేవిగారి సీరియల్ నవల 'భూమి గుండ్రంగా వుంది' ప్రచురించలేకపోయాము. మా పాఠకులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నాము. — ఎడిటర్

భృతికోసం, అధ్యాపక న్యాయవాద వృత్తులు చేసుకుంటూ, రూపాయి కథ-కులాల పుట్టు పూర్వోత్తరాలు - బౌద్ధమత తత్వం - అస్పృశ్యులు-హిందూ స్త్రీ వృద్ధి క్షయాలు-యిట్లా ఎన్నో విషయాలమీద పరిశోధనాత్మకమైన రిఫరెన్సు గ్రంధాలెట్లా రాశావు? అనేక భాషా జాతులకు చెందిన కోట్లాదిమంది నీ నిమ్న జాతి సోదరుల్నతా ఒక్కతాటిమీద కెట్లా తేగలిగావు? వాళ్ళకోసం కనీసం మూడు పత్రికలైనా స్థాపించావు, ఒక్క బొంబాయి నగరంలోనే వసతిగృహాలతో సహా నాలుగు స్కూళ్ళను తెరిపించావు. బతుకుతెరువు తర్వాత, ఆత్మగౌరవం ముఖ్యం అని ఎట్లా వాళ్ళకి నచ్చచెప్పావు? ఈనాటికీ మా గ్రామాలైతే ప్రత్యేకంగా హరిజనవాడలు వాటిల్లో గుడ్లూ మాత్రం కడుతున్నాయి.

1891-1956 వరకు 65 ఏళ్ళ జీవిత పరిధి నీది. బౌద్ధశకం అంతరించాక 18 శతాబ్దాల దీర్ఘకాలం జీవచ్ఛవాల్లా పడివున్న నీవాళ్ళని మేలుకొలిపి, వాళ్ళ గడిసెల్లో గుండెల్లో ఆశా జ్యోతులు వెలిగించావు జాతీయ నాయకత్వ స్థాయినుంచి నిన్ను దిగజార్చాలని సవర్ణులు నిన్ను నిమ్నజాతి నాయకుడన్నారు. ఔనని సగర్వంగా ప్రకటించావు! వాళ్ళకోసం జీవించావు నీవాళ్ళూ సవర్ణులతోపాటు మంచినీళ్ళు తాగటానికి అర్హులని నిరూపించటానికి, సవర్ణులు చావచితగగొడతారని తెలిసికూడ—అయిదువేల మంది ఆడా మగా పిల్లల్ని బొంబాయి శివార్ల లోని 'మహత్' చెరువు దగ్గరికి నడిపించావు. నీ దళితుల్ని మనుషులుగా చూడ నిరాకరించిన మనుస్మృతిని బొంబాయి నగరం మధ్యలోనే దహనం చేయించావు లండనులో జరిగిన మూడు రౌండు టేబుల్ సమావేశాల్లో పాల్గొని అంతకంటే భీకరమైన పోరాటాలు జరిపావు. ఇంతెందుకు? ఆ జాతీయోద్యమ మహాసంగ్రామ కాలంలో దినకరుడిలా వెలిగిపోతున్న మహాత్ముడినే ఎదురొడ్డి నిలబడ్డావు ఒంటరిగా నిలిచి నువ్వు సాధించిన నిమ్నజాతి ప్రత్యేక నియోజకవర్గాలకి వ్యతిరేకంగా ఆ మహాత్ముడే ఆమరణ నిరాహారదీక్ష వహించినా - భారత భూమి కంపించినా, నీ సదాశయ ఋభినివేశమూ మనోస్థయిర్యమూ సడలేదు. తత్ఫలితంగా కుదుర్చుకున్న పూనా ఒడంబడికలో నిజానికి నువ్వే గెలిచావు!....

నవభారత రాజ్యాంగ శిల్పిగా డా. అంబేడ్కర్ చిరంజీవి అవుతాడని మన గురువులు చెప్తారు. ఇది సూర్యుడికి దివిటీ చూపటం. రాజ్యాంగ సభాధ్యక్షత, నెహ్రూ ప్రభుత్వంలో న్యాయశాఖ మంత్రిత్వం-ఆయన అపారశాస్త్ర పాండిత్యానికి, మేధాశక్తికి నిదర్శనాలు. కాని ఆయన జీవితధ్యేయం వేరు ఎన్నో దండయాత్రలూ, కుట్రలూ చేసి ముసల్మానులు, ఇంగ్లీషువారు చెయ్యలేని పని ఆయన చేశాడు, హిందూమతాన్ని, సమాజాన్ని ఒక ఊపు ఊపాడు. పుచ్చిన, ఎండిన కొమ్మలెన్నో రాల్చాడు. కోట్లాది వంచితులకి మానవ హక్కులు సాధించిపెట్టాడు ఆయన ఆశించిన కులనిర్మూలన జరగలేదు. నిజమే. కాని కులాలమధ్య గీతలు చెరిగిపోతున్నాయి. తన జీవిత పోరాట పరాకాష్ఠగా ఆయన తలపెట్టిన బౌద్ధమత పునఃప్రతిష్ఠ జరగలేదు, నిజమే. కాని ఆయన తర్వాత హిందూ సమాజం, మునుపటి హిందూ సమాజం ఎన్నటికీ కానేరదు

○ ○ ○

విషాదం ఏమిటంటే, ఆయన తర్వాత నిమ్నజాతులకిగాని, హిందూ సమాజానికిగాని

కొత్తగా ఎవరూ ఏమీ సాధించింది లేదు. ఈ పావు శతాబ్దంలో ఎక్కడి గొంగళి అక్కడే వున్నది. ప్రత్యేక నియోజకవర్గాలు, రిజర్వేషన్లు అక్కరలేని స్థితి సాధించలేక పోయాం. హిందూ వారసత్వం, వివాహం, విడాకులు ఆయన వేసిన పునాదిమీదే సంస్కరించాంగాని, అదింకా అవరణ వాస్తవాలు కావు. దళితులు అనాదిగా పూరివెలుపల ఎందుకుంటున్నారు, వాళ్లు ఎప్పుడు ఎందుకు అస్పృశ్యులయ్యారు అని ఆయన చెప్పాడు గాని—వాళ్లనింతవరకూ ఊళ్లోకి తేలేకపోయాం. కులాల రేఖలు పలచబడుతున్నాయిగాని, అవేమిటో తెలియని పదార్థాలు గట్టిపడు తున్నాయి.

ముందుతరపు ఈ అతిరథుడి పేర ఒక విశ్వవిద్యాలయం, కనీసం ఒక పరిశోధనా కేంద్రం నెలకొల్పుకోలేకపోయాం. పైగా మరాట్వాడాలో ఒక విశ్వవిద్యాలయానికి ఆయన పేరు పెడతామనేసరికి, అలనాటి అంబేద్కరు చదివిన ప్రాథమిక పాఠశాలలోని పిల్లల్లాగ ప్రవర్తించి దాన్ని నిలుపుచేశాం.

ం ం ం

కాని ఈ రచయితల కృషి పూరికే పోదని ఈ సమీక్షకుడికి నమ్మకం కుదిరింది. నూరు పేజీల చిన్ని పొత్తంలో ఒక మహామహుడి విరాట్ స్వరూపాన్ని దర్శింపచేశారు. ఆయన రాసిన పుస్తకాలకి, ఆయనమీద వచ్చిన సాహిత్యానికి పట్టికలు యిచ్చారు. ఒక గొప్ప విషయాన్ని తగుమాత్రం ఉద్వేగంతో చెప్పవలసి వుండగా, ఆ పనిని కొంచెం ఎక్కువ నిగ్రహంతో నిర్వహించారనిపిస్తుంది. అసలు యిద్దరు సవర్ణులు డా. అంబేద్కరు జీవిత చరిత్ర లిఖించారంటేనే, అది వాళ్ళ వివేచనకి, విశాల హృదయానికీ—పరోక్షంగా డా. అంబేద్కరు విజయాలకీ నివాళి.

-సి. ధర్మారావు

కథావేదిక

నవంబరు '80 లో మాకు నచ్చిన కథలు

1. ఓ రాజ్యం కథ-పి. సత్యవతి
   ఆంధ్రజ్యోతి దీపావళి సంచిక
2. జాగరణ-నందుల సుశీలాదేవి
   ఆంధ్రజ్యోతి దీపావళి సంచిక
3. కడుపు నిండింది-ఆంధ్ర పత్రిక
   14-11-80
4. అమ్మ-దత్తా దుర్గాప్రసాదరావు-స్వాతి
5. గాజుమేడ-వాకాటి పాండురంగారావు
   జ్యోతి దీపావళి సంచిక
6. కొలవరాని దూరం-పాలగుమ్మి పద్మరాజు
   యువ దీపావళి సంచిక
7. లెటరేచర్-ముళ్లపూడి వెంకటరమణ
   జ్యోతి

ఇందులో ఎంచిన కథలు

1. జాగరణ 2 లెటరేచర్

డిసెంబరు 80లో మాకు నచ్చిన కథలు

1. తిరోగమి-వాగంటి తులసి
   ఆంధ్రజ్యోతి 26 12-80
2. ఒక్కరూపాయి చాలు-ప్రకాష్
   ఆంధ్రపత్రిక 19- 2-80

ఇందులో ఎంచిన కథ

1. తిరోగామి

❊ కథావేదిక
5/37 సిరిపురం
ఆంధ్రా యూనివర్సిటీ
విశాఖ-530 0 3

ఉత్తరాలు

కొడవంటి కాశీపతిరావు

.యతో చెడ్డ చిక్కొచ్చి ఉంది రామ్మూర్తికి. లోకంలో తను ఒక్కర్తె మాత్రమే మ్మూర్తికి ఉత్తరాలు రాయాలంటుంది. ఠకుల వెల్లువలాంటి అభిమానాన్ని సం‌కు ంగా వీక్షించి ఆనకట్ట కట్టెయ్యమంటుంది. ు విజయకు చెప్పలేడు. అటు పాఠకులకు ాబు ఇవ్వలేడు. అలాంటి సంకటస్థితిలో పోయేడు రామ్మూర్తి

అసలు సంగతేమిటంటే రామ్మూర్తి ఒక యిత. కథలతో, సీరియల్సుతో పత్రికా ఠకులని ఉర్రూతలూగిస్తున్న ప్రవర్ధమాన యిత అప్పటికి పత్రికా పాఠకుల్లో అధిక ంఖ్యాకులయిన కాలేజి అమ్మాయిలు, అబ్బా ల అభిమానాన్ని పొందేడు.

మరలాంటప్పుడు రామ్మూర్తికి అభిమానుల రనుండి వచ్చే ఉత్తరాలు రోజుకి పదికి కుండా ఉండేవంటే నమ్మాలి మీరు. యితే అవన్నీ ఒక ఎత్తు. విజయ అనే మ్మాయి రాసిన ఉత్తరం ఒకఎత్తు. ఉత్తరం రాంశం ఏమీలేదు. కాని కొసమెరుపులా ట్లు మీ విజయ' అన్నది కళ్ళు పెళ్లు మ్మించింది రామ్మూర్తిని

దాంతో విజయా రామ్మూర్తుల ఉత్తరాయ సాగింది. సాగిసాగి పోస్టుబేగునుండి పోస్టు క్సుకు సాగి, పోస్టుబాక్సునుండి వాళ్ళవాళ్ళ న పక్కనే పోస్టాఫీసులు పెట్టాల్సినంత కూ సాగింది. కథలగూర్చి మొదట ఉత్త లు సాగేవి తర్వాత నవలలు, సీరియల్సు రించి సాగేవి ఆ తర్వాత ఉత్తరాలే సీరి ల్సుగా సాగేయి. ఇంక ఏవీ లేక ఒక క్కనుండి అతీషులాంటి ప్రేమగుర్తులూ రోపక్కనుండి షెదవుల బొమ్మలాంటి ముద్దు ర్తులూ సాగి చివరకు పాఠకులకూ, పత్రి కాధిపతులకూ, చెప్పకేపీ, పోస్టలు డిపార్టు మెంటుకూ కృతజ్ఞతలతో పెళ్ళి జరిగింది.

అక్కడితో ఆగిపోయినా బాగుణ్ణు. కాని అక్కడే మొదలయ్యింది రామ్మూర్తి బాధ. రెండుమూడేళ్ళు ఆయన కథలూ, నవలలూ ఫెయిర్ చేసి పెట్టేది. సంపాదకులకు ఉత్త రాలు రాసిపెట్టేది అయిడియాలిచ్చేది, సూచన లిచ్చేది, అంతవరకూ బాగానే వుంది

పాఠకులు, పాఠకురాండ్రనుండి వచ్చే ఉత్తరాలదగ్గరకు వచ్చేసరికి వచ్చింది పేచీ.

"ఎంతమంది ఉత్తరాలు రాస్తే అందరికీ జవాబివ్వాలా?" అంటుంది విజయ.

"మరి వాళ్ళ అభిమానానికి కృతజ్ఞత అయినా చూపుకోవద్దా?" అంటాడు రామ్మూర్తి.

"ఆ కృతజ్ఞతకి పోస్టేజి ఎంత అవుతుందో ఏప్పైనా ఆలోచించేరా? మీ నవలల పారి తోషికమంతా దీనికే పోస్తే రేపొద్దున్న పిల్లలు పుడతారు. . వాళ్ళకి చదువులూ... పెళ్ళిళ్ళూ...పురుళ్ళూ..." అంటూ మొదలెడు తుంది విజయ.

"అబ్బబ్బా ..విజయా ..ఆపు ..నన్నభిమా నించే పాఠకులను నేనెలా వదులుకునేది? దూరం చేసుకునేది?"

"వదలుకోవాలి."

"వదలుకోలేను."

"కోకపోతే ..వచ్చిన ఉత్తరాలన్నీ పొయ్యిలో పెట్టి కాఫీ కాస్తాను." ఆ కాఫీ మీచేతనే తాపిస్తాను తాగకపోతే నామీ దొట్టే .."

ఒట్లు సెంటిమెంటుకు ఎంతటి రచయితైనా తల వంచాల్సిందేకదా!

ఇకపోతే...

మీ మదిలో దాగిన సెక్స్ సమస్యల చీకట్లను పారద్రోలే

డా॥జి.సమరం రూపొందించిన

సెక్స్-సైన్స్

పూర్తిగా సంస్కరించి సవరించిన
పునర్ముద్రణ ప్రతులు వెలువడ్డాయి.

* సెక్స్ సైన్స్ పుస్తకాలు మీ ఇంట్లో ఉంటే
* వయసు వస్తున్న పిల్లలు, వారి సెక్స్ సమస్యలూ
* కొత్త జంటలకు కొన్ని మెలకువలు, జాగ్రత్తలు
* గర్భిణి సమయంలో స్త్రీకి సూచనలు
* కుటుంబ సంక్షేమం, ఫామిలీప్లానింగ్ పద్ధతులు రకాలు, * చర్మవ్యాధుల భయాలనుంచి విముక్తికి శాస్త్రీయమైన హితవు. * పెద్దవారవుతున్నకొద్దీ స్త్రీ పురుషులు ఎదుర్కొనే, మానసిక, శారీరకంగా వచ్చే సెక్స్ గొడవలు.

ఐదు భాగములు — ఒక్కొక్కటి ఐదు రూపాయలు

మా డాక్టర్ సమరం మరో రచన
మూఢ ఆచారాల అజ్ఞానపు చీకట్లను పారద్రోలే విజ్ఞానజ్యోతి

సైన్స్-సెక్స్ రూ. 15-00

అన్ని బుక్‌స్టాల్స్‌లోనూ లభిస్తాయి

నవభారత్ బుక్ హౌస్
ఏలూరురోడ్, విజయవాడ-520002

(అడ్వాన్స్ పంపినవారికి మాత్రమే VPP లో పంపబడును)

బహిష్టు సమయం
రతిలో సుఖప్రాప్తి
స్వప్నస్ఖలనాలు
గర్భస్రావపద్ధతులు
అంగస్తంభన వైఫల్యం
పురుషాంగ పరిమాణం
సెక్స్ - స్త్రీ పురుష మనస్తత్వాలు
మొదటిరాత్రి విశేషాలు
గనేరియా
రజస్వల - బహిష్టు
హస్త ప్రయోగం
జననేంద్రియాల అపరిశుభ్రత
నపుంసకత్వం
గుండెజబ్బు, క్షయ, కామెర్లు, జ్వరం వచ్చినప్పుడు రతిలో పాల్గొనవచ్చునా?
అనాకారి భర్తకు అందమైన భార్య కావాలా?
లైంగిక ఆచారాలు
యోని వదులైతే ఏమి చేయాలి?
జననేంద్రియాల పరిశుభ్రత
హస్త ప్రయోగంవల్ల అంగం చిన్నదైపోతుందా?
యుక్తవయస్సు - మొటిమలు
నూతన గర్భనిరోధక పద్ధతులు
భర్తలో లైంగికవాంఛ తగ్గితే భార్య ఎలా ప్రవర్తించాలి?
గర్భస్రావాలు
వంధ్యత్వం
వాసెక్టమీ
ట్యూబెక్టమీ
లూప్
కుటుంబ నియంత్రణ
సుఖవ్యాధులు
కామగ్రంధులు
సెక్స్ విజ్ఞానం అవసరమా?
రతిలో పరాకాష్ఠ సుఖప్రాప్తి

రెమ్మల కథ

నలుగురిలో వున్నప్పుడు ఒంటరిగా
కనిపిస్తావ్
ఒంటరిగా నినుచూస్తే నలుగురివీ
అనిపిస్తావ్
కవిరాజా
ఎటో ఎటో చూస్తున్నావ్
ఏవిఁటేవిటది రాస్తున్నావ్ ?
అధికారం విస్తరిలో
అన్యాయం భోంచేసే
బాబుల కథ, జేబుల కథ-
కాపుంచిన కంచెలచే
మానాలు మేసేయబడ్డ
కొమ్మల కథ, రెమ్మల కథ,
నుదుటిమీది కన్నువిప్పి చూస్తున్నా
గుండెల్లో గోరుముంచి రాస్తున్నా !

— రాజు

"నువ్వు నా భార్యవయ్యేవ టే ఉత్తరాల ద్వారానే కదా.. ఆ ఉత్తరాలను ఎందుకంత ద్వేషిస్తున్నావ్..." అని అడిగితే

"రైటే ఆ ఉత్తరాలే మనల్ని కలిపేయి. మళ్ళీ ఉత్తరాలద్వారా మరో పాఠకురాలు ఆశీస్సు గుర్తులు పంపి మీ ప్రేమను పంచుకో జూస్తే నే భరించలేనండీ..." అని భోరున ఏడుస్తుంది విజయ

డైలాగులు రాసే రచయిత తనమీదనే ఓ యమడైలాగు విసరబడితే చిత్తు కాక పోతాడా?

ఈ పేచీలు పడలేక పడలేక ఇద్దరూ రాజీకి వచ్చేరు. రామ్మూర్తి పాఠకులనుండి వచ్చే ఉత్తరాలు వదులుకోలేడు. విజయ రామ్మూర్తిని వదులుకోలేదు. అందుచేత పాఠకుల ఉత్తరాలన్నీ విజయే చదువుతూ తన సంతకం అంతా తనే ఒక ఉత్తరరూపంలో వ్రాసి రామ్మూర్తి టేబిలుమీద పెడుతుంది. దానికి జవాబు [illegible] రాసినా [illegible] ఇష్టం లేకపోతే రాయనూ లేకపోవచ్చు రాసిన ఉత్తరానికి కాపీలు తీసి జవాబులు పంపుతుంది విజయ.

మొదటిరోజే టేబిలమీద ఉత్తరం ఉంది.

"మీ కథలన్నీ సేకరించి ఒకటికి పదిసార్లు చదివేను. అన్నిసార్లు చదవడంలో ఓ విషయం గోచరించింది. అన్నీ ఒకే మూసలో పోసి నట్టున్నాయి. ఓ అమ్మాయి ఓ అబ్బాయి లేక రెండూ ఒకట, లేదా ఒంటి రెండూ.... ప్రేమా . రెండు మూడిట్లో తప్పించి ఆపైన త్యాగాలూ, మోడు వారిన జీవితాలతో హృదయ విదారకమైన ముగింపుతో చెప్పొద్దూ అద్భుతంగా ఉన్నాయి. మీరూ రచయిత్రులకేమీ తీసిపోరని పిటీమూలంగా గ్రహించేను.

ఇటువంటి కథలవల్ల మీరేం సాధించదలుచుకున్నారు ? ఎందుకు ఇటువంటివి పుంఖానుపుంఖాలుగా రాసేస్తున్నారు? ఎవరి కోసం రాస్తున్నారు? మీరు రాసేది పత్రికల వాళ్ళిచ్చే పారితోషిక కోసం. పాఠకులలో పాపులారిటీకోసం. అవార్డులకోసం అమ్మాయిలకోసం వాళ్ళు రాసే ఉత్తరాల కోసం. కాదనండి చూద్దాం.

ఒక్క విషయం ప్రేమలూ, త్యాగాలూ, సెంటిమెంట్లూ బతుక్కి అన్నం పెట్టవని కొన్నాళ్ళు పోయేసరికి నాలాగా అమ్మాయి లందరూ తెలుసుకుంటారు, మీరు తెలుసుకోక పోయినా. జనంమీద మత్తుమందు చల్లి అజ్ఞానంలో వుంచి పేరూ, డబ్బూ గడిస్తూ, స్టేజీల మీద నిజాయితీ ఉపన్యాసాలు వల్లించే మీలాంటి రచయితలని అసహ్యించుకుంటారు.

........"

మరి చదవలేకపోయాడు రామ్మూర్తి. తర్వాత మరెప్పుడూ ఏ ఉత్తరాలు కూడా చదవలేదు జవాబులు రాయలేదు. 



సంఖ్యాబలం !

కొత్త కేలండర్లొచ్చాయి. 1980 తెరవెనక్కి తప్పుకుంది 1981 తెర మీదికొచ్చి అభినయం ఆరంభించింది

కొత్త సినిమాలు వస్తూనే వుంటాయి తెలుగు సినిమాకి సంబంధించినంత వరకు, దశాబ్దాలు మారినా, సంవత్స రాలు మారినా పెద్ద తేడా యేమీ లేనట్టే వుంటుంది వందేమాతరాలూ, మాల పిల్లలూ, మల్లీశ్వరులూ, సాక్షులూ, శంకరాభరణాలూ, మాభూములూ, వంశవృక్షాలూ, ప్రత్యూషలూ, హారి జన్ లూ—యిలా తన సృజనాత్మ కతనీ, వాస్తవిక దృక్పథాన్నీ నిరు పించే చిత్రాలు కొన్నింటిని అప్పు డప్పుడూ సమర్పించినా, తెలుగ సినిమారంగం-హిందీసినిమాలోకంలా మౌలికంగా ఫార్ములా చిత్రాల ఉత్పత్తి కేంద్రంగానే మిగులుతోంది.

కళ్లు మిరుమిట్లు గొలిపే భా

"రాణీకాసుల రంగమ్మ" లో శ్రీదేవి



సెట్టింగ్స్‌తో, భారీ తారలతో, భారీ సాంకేతిక నిపుణులతో, భారీ ఖర్చుతో నిర్మించబడిన చిత్రాలే, చిత్రాలుగా పరిగణించబడుతున్నాయి 1980 లో ఈ ధోరణి మారుతుందేమోనన్న చిన్న ఆశ ఒకటి కనిపించింది 'శంకరాభరణం' 'మా భూమి' చలనచిత్ర'వాది వాపోయాడు.

యాభై యేళ్ళ తెలుగు సినీమా గుణగణాలు ఒక్క సంవత్సర కాలంలోనే యెలా మారతాయి. ఇది ప్రారంభం అనుకోవాలి.

తెలుగు సినీమా సంఖ్యాబలంలో 1980, 1979ని అధిగమించింది



అటెన్‌బరో నిర్మిస్తోన్న "గాంధీ"లో గాంధీ—పాత్రధారి బెన్‌కింగ్స్లీ

చిత్రాలు వస్తు పరంగా విభిన్నమైనవే అయినా, ప్రేక్షకులు వాటిని ఆదరించిన తీరు, కళాత్మక చిత్రాల మీదికీ, వాస్తవికతావాద చిత్రాల మీదికీ తెలుగువారికి గాలి మళ్ళిందేమోననే భ్రమ కల్పించింది అది నిజంగా భ్రమే సినీమా ప్రక్రియకి సంపూర్ణంగా న్యాయం చేకూర్చిన చిత్రాలు ఆ తరువాత 'వంశవృక్షం' విడుదలయ్యే వరకూ మళ్లీ ఒక్కటీ కనిపించలేదని ఒక 'శుద్ధ

1979 లో విడుదలైన చిత్రాల సంఖ్య 118 1980లో ఈ సంఖ్య 133కి పెరిగింది 1980కి సంబంధించి దక్షిణాది చిత్రాల సంఖ్యలో తెలుగు చిత్రాలదే ప్రథమ స్థానం. 125 చిత్రాలతో తమిళ రంగం రెండో స్థానం, 89 చిత్రాలతో మళయాళ చిత్రపరిశ్రమ మూడో స్థానంలో వున్నాయి తెలుగులో గత సంవత్సరం 20 డబ్బింగ్ చిత్రాలు నిర్మించబడ్డాయి.

విజయలలిత సమర్పించు

రాజేశ్వరీ ఎంటర్ ప్రైజెస్

దేవుడు మావయ్య

ఈస్ట్మన్ కలర్

దర్శకత్వం కె.వాసు నిర్మాతలు దేవినేని వెంకట్రామయ్య త్రినాథ్

నిర్మాణ సారథ్యం జి.రాజేంద్రప్రసాద్ సంగీతం చక్రవర్తి అన్నపూర్ణ



1980లో, 'నెలకి సగటున 11 చిత్రాల చొప్పున విడుదలయ్యాయి''

రాణీకాసుల రంగమ్మ

ప్రముఖ దర్శక నిర్మాత తాతినేని ప్రకాశరావు అనిల్ ప్రొడక్షన్స్ పతాకంతో నిర్మిస్తున్న 'రాణీకాసుల రంగమ్మ' షూటింగు కార్యక్రమాలు డిసెంబర్లు 17 నుంచి 30 వరకు (మద్రాసు పరిసర ప్రాంతాలలో) జరిగిన వివరి షెడ్యూలుతో ముగిశాయి టి ఎల్ వి ప్రసాద్ (ప్రకాశరావు గారి అబ్బాయి) ఈ చిత్రానికి దర్శకుడు చిరంజీవి, శ్రీదేవి జంటగా నటిస్తున్న తొలి చిత్రం యిదే జగ్గయ్య, నూతన్‌ప్రసాద్, అల్లురామలింగయ్య, సారధి, రాళ్ళపల్లి, కృష్ణవేణి మొదలైన వారు యితం ముఖ్యపాత్రలు ధరిస్తున్నారు. మాటలు దాసం గోపాలకృష్ణ, పాటలు వేటూరి, దాసం సంగీతం చక్రవర్తి

హేమాంబరధరరావు తాజా చిత్రం!

ప్రముఖ దర్శకుడు కె హేమాంబరధరరావు దర్శకత్వంలో నూతన సంస శ్రీశ్రీసురాజా ఫిలిమ్స్ నిర్మిస్తున్న వర్ణ చిత్రం నిర్మాణం, డిసెంబర్ 24న జెమినీలో జరిగిన రికార్డింగ్‌తో ప్రారంభమైంది చంద్రమోహన్, శ్రీలక్ష్మి ప్రధాన పాత్రధారులు సంగీత దర్శకుడు సత్యం సత్యానంద్ రచయిత జనవరి 21 నుంచి షూటింగు కార్యక్రమాలు ప్రారంభమవుతాయి



"ఎంతఘాటుప్రేమయో" లో మధు, నరసింహరాజు.



అనిల్ ప్రొడక్షన్స్ "ఆశాజ్యోతి"లో సుజాత

అపోహ!

భారీ తారాగణంతో భారీ ఖర్చుతో, భారీ ప్రచారంతో నిర్మించబడిన చిత్రాలు తప్పనిసరిగా భారీ లాభాలు సంపాదించి పెడతాయనేది అపోహ మాత్రమేనని 1980 మరొకసారి నిరూపించింది గాండీవీలో బర్నింగ్ ట్రెయిన్, షాన్ వంటి మహా భారీ చిత్రాలు నిర్మాతలు ఆశించినంతటి భారీ కలెక్షన్లు రాబట్టడంలో విఫలమయ్యాయి తెలుగులో కూడా యిటువంటి 'షాక్' తిన్న పెద్ద నిర్మాతలు కొందరున్నారు 1980 లో విడుదలైన 133 తెలుగు చిత్రాలలో "శంకరాభరణం, 'మాభూమి' అనబడే రెండు తక్కువ బడ్జెట్ (శంకరాభరణం నిర్మాణ వ్యయం యితర భారీ వర్ణ చిత్రాల వ్యయంతో పోల్చినప్పుడు తక్కువే', చిత్రాలు మాత్రమే సూపర్ హిట్ చిత్రాలని ఒక ప్రముఖ సినీమా వారపత్రిక తన సాంవత్సరిక సమీక్షలో పేర్కొంది.

దీనినిబట్టి మిగిలిన 131 చిత్రాలలో ఆర్థికంగా విజయవంతమైన చిత్రాలు యెన్నో, మనం తేలికగానే ఊహించుకోవచ్చు

—దేవీదాసు



ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ



ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య

ఉజ్జ్వల భవిష్యత్తు వైపుగా ఆంధ్రప్రదేశ్

మన ప్రధాని 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని, కీ శే సంజయ్‌గాంధీ అయిదు అంశాల కార్యక్రమాన్ని పట్టుదలతో అమలుచేస్తూ ఆంధ్రప్రదేశ్ రజతోత్సవాలు జరుపుకుంటోంది

సమర్థవంతమైన శ్రీ టి అంజయ్య నాయకత్వంలో సామాన్యుల ప్రయోజనం కోసం, రైతులు, పారిశ్రామిక కార్మికులు, బలహీన వర్గాల వారి పట్ల ప్రత్యేక శ్రద్ధతో అనేక చర్యలు తీసుకున్నారు

❋ ధాన్యం, జొన్న, వేరుశెనగ పంటలకు భీమా పథకం ఏర్పాటు.

❋ 65 సంవత్సరాలు దాటిన వ్యవసాయ కూలీలు, అనాధలకు పింఛను పథకం.

❋ బలహీన వర్గాలకు ఇళ్లు నిర్మించే పథకాలు.

❋ ఒక ఏడాదికి మించి ప్రభుత్వ భూములలో గుడిసెలు నిర్మించుకొని వుంటున్న వారిని తొలగించబోమని నిర్ణయం.

❋ అవినీతిని నిర్మూలించడానికి కృషిచేయడం ద్వారా మంచి పరిపాలనను ప్రజలకందివ్వడం, 'లోక్ ఆయుక్త' ఏర్పాటు చేసేందుకు శాసనం ప్రతిపాదన, అవినీతిని అరికట్టేందుకు సంచార బృందాలు ఏర్పాటు.


ఈ రజతోత్సవాల సందర్భంగా వివిధ రంగాలలో అభివృద్ధి కార్యక్రమాలు ముమ్మరంగా అమలు జరిపేందుకు ఒక్కొక్క నెలను కేటాయించారు.

జనవరి — వ్యవసాయ భూములు
ఫిబ్రవరి — **రుణాలు**
మార్చి — గ్రామీణ విద్యుదీకరణ
ఏప్రిల్ — కుటుంబ సంక్షేమం
మే — కార్మికులు, చేతిపని వారు
జూన్ — రైతుల సంక్షేమం
జూలై — వనమహోత్సవం
ఆగస్టు — చేనేత కార్మికులు
సెప్టెంబరు — స్త్రీ, శిశు సంక్షేమం
అక్టోబరు — యువజన సంక్షేమం

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ సమాచార, పౌర సంబంధ
శాఖచే ప్రకటితం.

బహుమతి రు. 100

శ్రీశ్రీ నిర్వహిస్తున్న పదబంధ ప్రహేళిక



ఆధారాలు

ఫిబ్రవరి 1981

అడ్డం :

1 నాధుడు కొందరి దేవుడు

3 దండుగ మాట

5. కొందరికి 26

6. అమ్మాయి పేరు పువ్వు

8. భూపతి ప్రభువు

9. దండి వీరుడు

11. లావు

13. పనస చెట్టుకు కాయ
15. విజ్ఞాపన
16. —గురించి తెల్లటోపీల వాళ్ళకి తెలుసు
17. దీని పుట్టుక 1970 లో
19. ద్యూతం నిపుణులతో వెనుకనుండి పవిత్రం
22. జలచరం
23. తాగడానికి, తినడానికి
25. తినడానికీ, తినిపి చడానికీ
26 కొందరికి—5 అడ్డం
28. జంతు విశేషం
30. వల
31 తం కలిస్తే ముడిపడుతుంది

నిలువు :

1. ఒక రాజకీయ నాయకుడు
2. జీవించదు (కలగలుపు)
3 నృపాలుడు శాపము క్రమ్మరించడానికి
4. ఈ కాలపు తిరుగుబాటు
5. వాళ్ళదో వృత్తి
7. కథకుడు, సినీ డైరెక్టరు
8. వలె (తల క్రిందులు)
10. పులి పంజాలో కొంతమ్మి
12. ఉదాహరణకి అనసూయ
14 నారదుని పుట్టిల్లు
17. మినహాయింపు
18. అంగం
20. సమూహం
21. ఇదో పూరు
23. ఆ శతాబ్దపు వాగనుశాసనుడు
24 మూఢులు కారు మూడులు!
27. బలం (తల క్రిందులు)
29 పాట పసి పాపలకు

డిసెంబర్ 1980 ప్రహేళిక సమాధానాలు

అడ్డం : 1 వేప, 3. చలం, 5. వసంత, 6 కోకటం, 8. పూర్ణ, 9. కంసారి, 11. కాన, 13. పనస, 15. ఆరంభం, 16 మేఘగర్జన, 17. భారతం, 19. తిగిచి, 22. మావి, 23. పరదా, 25. లాతి, 26. కవలు, 28. నవాబు, 30 డిగు, 3 . విరి.

నిలువు : 1. వేసం, 2. పతకం, 3. చకోరి 4. లంక, 5 వర్ణన, 7. టంకారం, 8. పూప, 10. సారంగధర, 12. నభం, 14. సమేతం, 15 ఆరతి, 17 భామా, 18. రవిక, 20 గిలాబు, 21. చితి, 23. పలుగు, 24. దానవి, 27. వడి, 29 వారి.

డిసెంబర్ '80 విజేతలు :

1. కె. వెంకటేశ్వర రావు, విశాఖపట్నం, 2 ఆర్. కృష్ణమూర్తి, టెక్కలి, 3 పి. లక్ష్మి హైదరాబాద్, 4. కె. జి. జయరామిరెడ్డి, కర్నూలు.

జనవరి 1981 సమాధానాలు :

అడ్డం : 1. గంప, 3. ఆవి, 5. స్వ తం, 6. మనుజ, 8. జాకి, 9. జనని, 11. లత, 13. గాయత్రి, 15. డింగరి, 16. దయచేయండి, 17. వారాశి, 19. మజిలీ, 22. నస, 23. సుఖాలు, 25. గాయం, 26. భంగిమ, 28. సవాలు, 30. రతి, 31. ప్రాణి.

నిలువు : 1. గంగ, 2. పతంజ, 3. ఆమని, 4. విను, 5 స్వకీయ, 7. జలగ, 8. జాగా, 10. నవ్వించే వాడు, 12. తరి, 14 త్రిదశి, 15. డింఢిమ, 17. వాన, 18. రాసభం 20. జిగాలు, 21. లీయం, 23. సుమతి, 24. ప్రాసలు (తల క్రిందులు), 27. గిర, 29. వాణి.

జనవరి '81 విజేతలు

జనవరి ప్రహేళికని పరిష్కరించడంలో సఫలీకృతులైన పాఠకుల సంఖ్య చాలా ఎక వగా వుంది. (డిసెంబర్ '80 ప్రహేళికని పరిష్కరించగలిగిన పాఠకులు నలుగురే. నన మీరు గమనించే వుంటారు!) అంచేత లాటరీ పద్ధతిలో పది మ ది విజేతల్ని ఎంపిక చేశా: వారు : 1 పి. వి. రామారావు ఖమ్మం, 2. అలప ర్తి వెంకటసుబ్బారావు, నందివెలు 3. బి ఎల్. నరసింహా రావు, హైదరాబాద్, 4. ఎం. వి. రమణకుమారి, హైదరాబాద్, 5. మొ విశాలాక్షి, కడప, 6 ఎన్. రామశాస్త్రి, వరంగల్, 7. యం వి. కృష్ణమాచార్యులు, సిం చలం, 8. ఎస్ వి. విజయలక్ష్మి, విశాఖపట్నం, 9. పీసపాటి అన్నపూర్ణారావు, విజయనగ 10. ఏ. వి. సుబ్రహ్మణ్యం, శ్రీకాకుళం.

సాధారణ విజేతలు :

కృష్ణమహతీశ్వర్, మిర్యాలగూడ, కె. సీతారామశర్మ, విజయవాడ, ఎం. హెచ్. సుబ్బారావు, గుంటూరు, తోట చంద్రశేఖరరెడ్డి, ప్రొద్దటూరు, మా. వేణుగోపాలశర ఖమ్మం, జె వి. సుబ్బలక్ష్మి, హైదరాబాద్, ఎం. ఎల్. ఎన్. ఆచార్యులు, సింహాచలం, ఎ శివరామమూర్తి, విశాఖపట్నం, కె. ఉమాదేవి, విశాఖపట్నం, కె సుందరమ్మ, విశాఖపట్న కె. రాజేశ్వరి, విశాఖపట్నం, ఎస్ సి హెచ్. జగన్నాధాచార్యులు, కొత్తగూడెం, డి. ఎ సుధాకర్ బాబు, బెంగుళూరు, ఎం. ఆర్. నాగేంద్రాచారి, చీమకుర్తి, ఆర్. కమల, వరంగల కె. కోటేశ్వరరావు, శ్రీకాకుళం, ఎం. వైదేహి, ఒంగోలు, బి. నీలకంఠరావు, ఖమ్మం, అలప లక్ష్మీతులసి, నందివెలుగు, కె. వి కోటిలింగం, కావలి, పి. లక్ష్మి, హైదరాబాద్, బి. బి. ఆర్ కృష్ణమూర్తి, తెక్కలి, బి రాధాకృష్ణమూర్తి, మదనపల్లె, పి. వి. కృష్ణయ్య, విశాఖపట్న కె. వెంకట్రావు, విశాఖపట్నం, ఎం. భాస్కర్ రావు, హైదరాబాద్, పి. విద్యాసాగర్ రా చిట్యాల.

నిబంధనలు గమనించండి !

ప్రహేళిక కొట్టివేతలు, దిద్దుబాట్లు లేకుండా పూర్తి చేసి జనవ 25వ తేదీ లోపు మాకు చేరేట్టు పంపండి. తెల్లకాగితం మీద గళ్లు గీసి పూర్తిచే పంపిన ఎంట్రీలు చెల్లవు. ఎంట్రీలు పంపే వారు వారి పూర్తి చిరునామా ఎం పైనే రాసి పంపాలి ఆల్ కరెక్ట్ ఎంట్రీకి రు. 100/- బహుమతి. ఒకటి మి ఆల్ కరెక్ట్ ఎంట్రీలు వచ్చినపుడు బహుమతి సొమ్ము విజేతలకు సమానం పంచబడుతుంది. ఆల్ కరెక్ట్ ఎంట్రీ ఒక్కటీ రాకపోతే బహుమతి సొము పైనె బహుమతి సొమ్ముకు కలిపి అందజేయ బడుతుంది : ఒక ఎంట్రీ మీద ఇరువు పేర్లు వుండకూడదు.

Edited & Published by V. Leelavathy Raghavaiah, at 1-8-4/1/1, Chikkadpalli, Hyderabad-20 & Printed by P. Ramakrishna at Raghava Printers, 1-8-4/1/1 Chikkadpalli, Hyderabad-500 02